www.ninadam.in


తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 21- 11 - 2025 | సంపుటి : 22 | సంచిక : 60 | పేజీలు : 12 + 12వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam





అంగారకుడి ఉపరితలంపై

## మిస్టీరియస్ శిల

అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా గుర్తింపు
రోవర్ పంపిన చిత్రాలపై మరిన్ని పరిశోధనలు

**న్యూయార్క్, (నినాదం):** అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ రాయిని గుర్తించింది. ఈ రాయి మార్స్ సహజ, భౌగోళిక నిర్మాణంతో పూర్తిగా భిన్నంగా కనిపిస్తున్నది. శాస్త్రవేత్తలు 80 సెంటీమీటర్ల పొడవున్న ఈ రాయికి 'ఫిప్సాక్సలా' అని నామకరణం చేశారు. ప్రస్తుతానికి ఈ రాయిని ఎలియన్ రాక్‌గా పేర్కొంటున్నారు. ఈ రాయిని సెప్టెంబర్ 19న గుర్తించారు. నాసా పెర్సెవరెన్స్ రోవర్ పంపిన ఈ రాయిని చూసి నాసా శాస్త్రవేత్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రోవర్ జెజెరో క్రేటర్ సమీపంలోని వెర్నోడెన్ ప్రాంతంలోని రాళ్లపై అధ్యయనం జరుపుతున్నది. రోవర్ మాస్ట్‌క్యామ్-జెడ్ కెమెరా ఈ రాయిని గుర్తించి ఫొటో తీసింది. ఈ ఫొటోను నాసా బ్లాగ్ పోస్ట్‌లో షేర్ చేసింది. ఫిప్సాక్సలా మరో సౌర వ్యవస్థకు చెందింది కావొచ్చునని తెలిపింది. ఈ రాయి చిన్న డెస్క్‌ను పోలి ఉంటుందని పరిశోధకులు

అమెరికాతో 93 మిలియన్ డాలర్ల

## ఆయుధ ఒప్పందం

**అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ సరఫరాకు అంగీకారం**

**వాషింగ్టన్,నవంబర్20(నినాదం):** భారత్-అమెరికాల మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది. దీంతో అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ మన దేశానికి అందనుంది. రష్యాతో పోరులో ఉక్రెయిన్‌కు వరంలా వచ్చిన ఈ ఆయుధానికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ ఉంది. భుజం మీద నుంచి గురిపెట్టి ప్రయోగించే ఈ మిసైల్.. కొన్ని వందల సంఖ్యలో రష్యన్ ట్యాంకులను పేల్చేసింది. ఈ క్రమంలో అమెరికాతో 93 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను భారత్‌కు విక్రయించేందుకు అగ్రరాజ్యం ఆమోదించింది. జావెలిన్ ట్యాంక్ విధ్వంసకర క్షిపణిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు.



2

లొంగిపోతే ప్రభుత్వ

## పక్షాన సాయం

నక్సల్స్ జనజీవన స్రవంతిలోకి రావాలి: డిజిపి

**రంపచోడవరం,(నినాదం):** లొంగిపోయిన నక్సల్స్‌కు అన్ని విధాలా ప్రభుత్వ సహకారం ఉంటుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. చాలామంది ఇప్పటికే లొంగిపోయారని, మిగతావారు సైతం లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని అన్నారు.

సోషల్ మీడియా చర్చలో

## ఎగ్‌ఫ్రీజింగ్

ముందే దాచుకున్న
అండాలతో ఎప్పుడైన గర్భం
ఉపాసనా కామినేని పోస్ట్‌తో
ఇప్పుడు సర్వత్రా ఆసక్తి

2

**హైదరాబాద్, (నినాదం):** టాలీవుడ్ నటుడు రామ్ చరణ్ భార్య ఉపాసన కామినేని కొణిదల. ఇటీవల ఐఐటీ హైదరాబాద్ ఈవెంట్‌లో ఎగ్ ఫ్రీజింగ్‌పై చేసిన వ్యాఖ్యలు వివాదం సృష్టించాయి. అలాగే ఇప్పుడు ఎగ్ ఫ్రీజ్‌పై చర్చలు మొదలయ్యాయి. దీనిపై సర్వత్రా ఆసక్తి కూడా కనిపిస్తోంది. ఇదో రకంగా మంచిదే. కొత్త అంశాలను



జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో

## కీలక పరిణామం

ఫైల్స్ విడుదల బిల్లుపై
అధ్యక్షుడు ట్రంప్ సంతకం

వాషింగ్టన్: గతంలో అగ్రరాజ్యం అమెరికాను కుదిపేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన కీలక ఫైల్స్ విడుదలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను విడుదల చేసే బిల్లుపై ట్రంప్ సంతకం చేశారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ ద్వారా వెల్లడించిన ట్రంప్.. ఈ సందర్భంగా డెమొక్రాట్లపై పలు ఆరోపణలు చేశారు.

02

తుపాను హెచ్చరికల నేపథ్యం

దాన్యం కొనుగోళ్లు

## వేగవంతం చేయాలి

తాడేపల్లి మండలంలో ధాన్యం సేకరణపై ఆరా
క్షేత్రస్థాయిలో పర్యటించిన రైతులతో చర్చించిన నాదెండ్ల

సిబిఐ కోర్టుకు

# హాజరైన జగన్

వ్యక్తిగత హాజరుతో పూర్తయిన లాంఛనం
జగన్ రాకతో అభిమానుల హల్‌చల్




హైదరాబాద్, (నినాదం): : అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ కోర్టుకు హాజరుకానున్న నేపథ్యంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద వైకాపా కార్యకర్తలు హల్‌చల్ చేశారు. కొందరు రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు. ఎయిర్ పోర్టు లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారితో వాగ్వాదానికి దిగారు. మరోవైపు సీబీఐ కోర్టు వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు.



ఢిల్లీ ఎర్రకోట

## పేలుళ్ల ఘటన

శ్రీనగర్‌లో మరో
నలుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఎ



02

న్యూఢిల్లీ(నినాదం): : ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లతో సంబంధం ఉన్న మరో నలుగురు నిందితులను ఎన్ఐఎ పట్టుకుంది. గురువారం శ్రీనగర్‌లో వీరిని అరెస్ట్ చేసింది. దీంతో ఈ దాడితో సంబంధం ఉన్న మొత్తం అరెస్టులు 6కి పెరిగాయి. నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తోన్న సంగతి తెలిసిందే. జిల్లా సెషన్స్ జడ్జి, పాటియాలా హౌస్ కోర్టు జారీ చేసిన ఆర్డర్ల మేరకు నలుగురు నిందితులను జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు.




## బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

27మంది మంత్రులు కూడా ప్రమాణం

ప్రమాణం చేయించిన గవర్నర్.. హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు

పాట్నా: బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు **27** మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సీఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు.

***కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది.***

బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణ స్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.



దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిలు

## మావద్ద లేరు

హైకోర్టుకు తెలిపిన పోలీసులు

అమరావతి:
మావోయిస్టు నాయకులు దేవజీ, మల్లా రాజిరెడ్డి కోర్టులో హాజరు పర్చాల్సిందిగా కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో పిటిషనర్లు చేసిన అభ్యర్థనపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విచారణలో భాగంగా, దేవజీ, మల్లా రాజిరెడ్డి తమ అదుపులో లేరని పోలీసులు హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నాయి. అలాగే, అరెస్ట్ చేసిన మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ఎదుట నియమిత విధానంలోనే హాజరుపర్చినట్లు కూడా పోలీసులు వివరణ ఇచ్చారు. అయితే, మావోయిస్టు నేతలు తమ అదుపులో ఉన్నారని పోలీసులు ముందుగా ప్రెస్ స్టేట్మెంట్ రిలీజ్ చేశారని పిటిషనర్ వాదించారు. దీనిపై స్పందించిన పిటిషనర్ తరఫు న్యాయవాది, ఆ ప్రెస్ స్టేట్మెంట్‌ను కోర్టు ముందు సమర్పిస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, మావోయిస్టులు పోలీసుల ఆధీనంలోనే ఉన్నారని నిరూపించే ఆధారాలను సమర్పించాలని పిటిషనర్లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణను శుక్రవారం నాటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

02



దేశవ్యాప్తంగా

## సన్నబియ్యం పంపిణీ

కేంద్రమంత్రికి సిఎం రేవంత్ సూచన
పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి



**హైదరాబాద్:** దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలించాలని కేంద్రమంత్రి కోరారు. అవసరమైతే అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని వినతి చేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణిపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు బిగ్ షాక్

ఫార్ములా -కారు రేసు కేసు విచారణకు గవర్నర్ అనుమతి

హైదరాబాద్:
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించేం దుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్ అనుమతితో ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం.




ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో త్వరలోనే ఏసీబీ ఛార్జిషీట్ దాఖలు చేయనుంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ-1 గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ-2గా ఏసీబీ పేర్కొంది. ఇప్పటికే కేటీఆర్ ఈ కేసు విషయంలో ఏసీబీ విచారణకు నాలుగు సార్లు హాజరయ్యారు. ఈ కేసులో ఏ-2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఇప్పటికే కేంద్రంలోని డీఓపీటీకు లేఖ రాశారు. గవర్నర్ అనుమతి నేపథ్యంలో, చార్జ్‌షీట్ దాఖలుకు ముందు ఏసీబీ అధికారులు మరోసారి కేటీఆర్‌ను

02

### అంగారకుడి ఉపరితలంపై
# మిస్టీరియస్ శిల

పేర్కొంటున్నారు. మరో సిద్ధాంతం ఏంటంటో ఇది ఉల్కాపాతం ఫలితంగా కూడా వచ్చి ఉండవచ్చని పేర్కొంటున్నారు. క్యూరియాసిటీ రోవర్ 2014లో రెండు మీటర్ల వెడల్పు లెబనాన్ ఉల్కను, 2023లో కాకో ఉల్కను గుర్తించింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు జెజెరో క్రేటర్‌లో ఇలాంటి లోహాలను గుర్తించాలని ఆశించారు. ఈ రాక్‌ను నాసా పరిశోధకుల బృందం గతవారంలో నిశితంగా పరిశీలించింది. రాయి ఆకారం, పరిమాణం, చుట్టుపక్కల ప్రాంతాల్లోని రాళ్లతో పోలిస్తే భిన్నంగా ఉందని పేర్కొంది. పెర్సెవరెన్స్ రోవర్ సూపర్‌క్యామ్ లేజర్, స్పెక్ట్రోమీటర్లతో చేసిన విశ్లేషణలో ఈ రాయిలో ఐరన్, నికెల్ మూలకాలు ఎక్కువ సాంద్రతతో ఉన్నట్లుగా గుర్తించారు. అంగారకుడి ఉపరితలంపై ఇలాంటి మూలకాలు చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహశకలాల కేంద్ర భాగాల్లో ఏర్పడే ఐరన్-నికెల్ ఉల్కలలో అధికంగా ఉంటాయి. ఈ క్రమంలో మరో సౌర వ్యవస్థ నుంచి మార్స్‌పైకి వచ్చి ఉండవచ్చని నాసా అంచనా వేస్తున్నది.

### అమెరికాతో 93 మిలియన్
# డాలర్ల ఆయుధ ఒప్పందం

జావెలిన్ ట్యాంక్ విధ్వంసకర క్షిపణిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు. దీనిలో 3.7 అడుగుల క్షిపణి, డిస్పోజబుల్ లాంఛ్ ట్యూబ్, కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. వాస్తవానికి ట్యాంక్ విధ్వంసకర ఆయుధాన్ని ప్రయోగించిన ప్రదేశం నుంచి పొగ, వేడి వెలువడతాయి. ప్రత్యర్థులు హీట్ సెన్సర్లతో వాటిని గుర్తిస్తారు. కానీ, జావెలిన్‌లో తొలుత ట్యూబ్ నుంచి ఓ మోటర్ క్షిపణిని బయటకు కొంతదూరం విసురుతుంది. ఆ తర్వాత క్షిపణి మోటార్ పనిచేయడం మొదలుపెట్టి లక్ష్యం వైపు దూసుకెళుతుంది. దీనిని కంప్యూటర్‌తో నియంత్రిస్తారు. దీంతో కచ్చితంగా జావెలిన్‌ను ఎక్కడినుంచి ప్రయోగించారో శత్రువుకు అర్థం కాదు. ఈ లోపు ప్రయోగించిన వారు సురక్షిత ప్రదేశంలో దాక్కోవచ్చు. రియాక్టివ్ ఆర్మర్ రక్షణ కవచాలను ఛేదించి.. ట్యాంకును ధ్వంసం చేసేలా దీనిలో రెండు దశల్లో పేలుడు పదార్థాలను అమర్చారు. తొలిదశలో కవచాన్ని ఛేదించి.. ఆ తర్వాత దశలో వార్‌హెడ్ ట్యాంక్‌ను ధ్వంసం చేస్తుంది. వీటిని అమెరికాకు చెందిన రక్షణరంగ దిగ్గజాలు రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు అభివృద్ధి చేశాయి. వీటి ఉత్పత్తి చాలా క్లిష్టమైన, ఖరీదైన వ్యవహారం. వీటి ధర 2 లక్షల డాలర్ల వరకూ ఉంటుందని అంచనా.రష్యాతో పోరులో ఉక్రెయిన్ ఈ క్షిపణులను విపరీతంగా వినియోగించింది. మాస్కోకు చెందిన పలు యుద్ధ ట్యాంకులను పేల్చేసింది. వీటి నుంచి తప్పించుకోవడం కోసం రష్యా తమ ట్యాంకులపై లోహపు బోన్లను అమర్చిందంటే.. వీటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. మొత్తం 93 మిలియన్ డాలర్ల ఆయుధాలను విక్రయించేందుకు భారత్-అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో 45.7 మిలియన్ డాలర్ల విలువైన జావెలిన్ మిసైల్ వ్యవస్థలు, సంబంధిత హార్డ్‌వేర్‌ను అగ్రరాజ్యం అందించనుంది. దీంతోపాటు 47.1 మిలియన్ డాలర్ల విలువైన ఎక్స్‌కాలిబర్ ప్రొజె÷-టైల్స్, ఇతర సైనిక పరికరాలను విక్రయించనుంది. తొలివిడతలో భాగంగా జావెలిన్ ఎఫ్‌జీఎం-148 మిసైల్స్, 25 జావెలిన్ లైట్‌వెయిట్ కమాండ్ లాంఛ్ యూనిట్స్ వంటి వాటిని భారత్‌కు అందించనుంది.

# జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో కీలక పరిణామాం
## ఫైల్స్ విడుదల బిల్లుపై అధ్యక్షుడు ట్రంప్ సంతకం

వాషింగ్టన్,నవంబర్20: గతంలో అగ్రరాజ్యం అమెరికాను కుదిపేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన కీలక ఫైల్స్ విడుదలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను విడుదల చేసే బిల్లుపై ట్రంప్ సంతకం చేశారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ ద్వారా వెల్లడించిన ట్రంప్.. డెమొక్రాట్లపై పలు ఆరోపణలు చేశారు. 'లైంగిక నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో డెమొక్రాట్లకు ఉన్న అనుబంధాల గురించి త్వరలోనే బయటపడవచ్చు. ఎందుకంటే నేను ఆ కేసుకు సంబంధించిన బిల్లుపై సంతకం చేశానని ట్రంప్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి బాలికలు, యువతలకు జెఫ్రీ ఎప్‌స్టీన్ డబ్బు ఆశ చూపించి ఇళ్లకు రప్పించి పలు అఘాయిత్యాలకు పాల్పడేవాడని అతడిపై ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు నిజమని తేలడంతో ఎప్‌స్టీన్‌ను అరెస్ట్ చేశారు. జైల్లో ఉన్న సమయంలోనే 2019లో అనుమానాస్పద స్థితిలో ఎప్‌స్టీన్ మరణించాడు. ఈ సెక్స్ కుంభకోణంలో ఎప్‌స్టీన్‌తో పాటు అమెరికాకు చెందిన పలువురు ప్రముఖులు కూడా ఉన్నట్టు వార్తలు వచ్చాయి.తన పరపతి పెంచుకోవడం కోసం జెఫ్రీ ఏళ్ల తరబడి టీనేజ్ అమ్మాయిలను ఎరగా వేశాడు. 2002-2005 మధ్య కాలంలో మైనర్ బాలికలను, యువతులకు డబ్బు ఆశ చూపించి తన మాన్‌హట్టన్ భవనం, పామ్ బీచ్ ఎస్టేట్, ఫ్లోరిడా, న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడనీ ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలతో 2019 జులైలో ఎప్‌స్టీన్‌ను అరెస్ట్ చేశారు. ఇక అదే ఏడాది ఆగస్టు 10న మాన్‌హట్టన్ జైలు గదిలో అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన సన్నిహితుల జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా, మాజీ అధ్య క్షులు, రాజకీయ, వ్యాపార వేత్తలు కూడా ఉన్నట్లు ఇటీవలే వార్తలు వచ్చాయి. దీంతో ఎప్‌స్టీ న్‌కు సబంధించిన అన్ని అంశాలు బహిర్గతం చేయాలని ఇటీవల అమెరికా న్యాయశాఖ ఆదేశాలు ఇవ్వడంతో ఈ వివాదం తెరపైకి వచ్చింది. ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల బిల్లును మంగళవారం ప్రతినిధుల సభ ముందుకు తీసుకురాగా.. 427-1 ఓట్లతో ఆమోదం లభించింది. తర్వాత సెనెట్‌లో దీనికి ఏకగ్రీవ ఆమోదం లభించడంతో.. తాజాగా ట్రంప్ దానిపై సంతకం చేశారు. ఇక ఈ జాబితాలో పలువురి రాజకీయ నేతలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, బిజినెస్ అండ్ టెక్ టైకూన్స్, సినిమా వాళ్ల పేర్లు తెరపైకి వచ్చాయి.

# కేటీఆర్‌కు బిగ్ షాక్

లేదా ఇతర కీలక వ్యక్తులను విచారించే అవకాశం ఉంది. ఈ కేసుపై గవర్నర్ అనుమతి లభించడంతో, రాజకీయ వర్గాలలో, పరిపాలనా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ త్వరలో దాఖలు చేయబోయే చార్జ్‌షీట్‌తో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరగనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఇక, 2024లో ఫార్ములా ఈ-కారు కేసులో ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. కార్ రేస్ వ్యవహారంలో 2024 డిసెంబర్ నెలలో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఇప్పటికే కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను 3 సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. తాజాగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా- ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా తెలంగాణ పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం తెలంగాణ పురపాలక శాఖ తరుపున హెచ్‌ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ భరించింది.

# తుపాను హెచ్చరికల నేపథ్యం
## దాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
## తాడేపల్లి మండలంలో ధాన్యం సేకరణపై ఆరా
## క్షేత్రస్థాయిలో పర్యటించిన రైతులతో చర్చించిన నాదెండ్ల

**గుంటూరు,(నినాదం):** తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. ధాన్యం అమ్మిన కేవలం 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, పాతూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. 17శాతం లోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని... దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతుల వద్ద నుండి ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తామని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.రైతులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రాతూరు గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిర్రావూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల పడ్ద ఇబ్బందులను తెలుసుకొని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల రైతు సహాయ కేంద్రాలు ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాక, రైతుల ఖాతాల్లో మూడు గంటల్లోనే నగదు జమ చేస్తున్నామన్నారు. 4 వేల కోట్లు ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉందన్నారు. 17 శాతం నుండి 24 శాతం వరకు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వినతి చేస్తామన్నారు. రైతుకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వ సూచనల మేరకు ముందుకు వెళ్తామని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షం ఉంటుందని ఆయన తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, బస్తా 1792 రూపాయలకు కొనుగోలు చేయనున్నామన్నారు. 20369, 20389 రకం దాన్యం రైతుల నుండి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, సివిల్ సప్లై ఎండి తులసి, తాడేపల్లి తహసిల్దార్ డి సీతారామయ్య, జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ
## పోచారం, అరికెపూడిలతో ముగింపు
## దానం, కడియంలకు మరోమారు నోటీసులు

హైదరాబాద్,(నినాదం): సుప్రీం మరో నాలుగు వారాల గడువు ఇవ్వడంతో పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేశారు. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీలను విచారించారు. పదిమందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయని పరిస్థితి. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్ నోటీసులకు స్పందించని విషయం తెలిసిందే. దీంతో వారిరువురికి స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇక.. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల విచారణ గురువారంతో ముగిసింది. కేసు విచారణ ఆలస్యంపై సుప్రీం సీరియస్ అవడంతో పాటు నాలుగు వారాలు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో వేగం పెంచాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండో విడత విచారణలో భాగంగా నలుగురు ఎమ్మెల్యేలను విచారణకు పిలిచారు. ఉదయం ఎమ్మెల్యేల విచారణ మొదలైంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ జగదీశ్ రెడ్డి కేసును స్పీకర్ విచారించారు. ఇరు వర్గాల వాదనలను స్పీకర్ విన్నారు. అలాగే మధ్యాహ్నం అరికెపూడి గాంధీ వర్సెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారించారు. వీరి విచారణతో మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తి అవుతుంది. మరోవైపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ ముగియనున్నప్పటికీ ఇప్పటి వరకు దానం అఫిడవిట్లు దాఖలు చేయలేదు. విచారణకు హాజరైతే వేటు పడుతుందని దానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. వేటు పడితే ఆరు సంవత్సరాల పాటు పోటీ చేయడానికి నో ఛాన్స్. ఈ క్రమంలో రాజీనామా చేసేందుకు దానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. రాజీనామా చేస్తే తన పరిస్థితి ఏంటని పార్టీ పెద్దలతో దానం సంప్రదింపులు జరుపనున్నట్లు తెలుస్తోంది.

# కోర్టుకు వెళ్లేందుకు ఇంత హంగామానా?
## జగన్ తీరుపై మండిపడ్డ టిడిపి నేత బుద్దా వెంకన్న



అమరావతి,నవంబర్ 20(ఆర్ఎన్ఎ):కోర్టుకు వెళ్తూ పెళ్లి పీటలు ఎక్కే వాడిలా బిల్డప్ ఇస్తూ జగన్ కోర్టు బోనులోకి వెళ్లారంటూ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు సిగ్గు శరం ఉందో లేదో అర్థం కావడం లేదని మండిపడ్డారు. 12 ఏళ్లుగా బెయిల్ మీద ఉండి రాష్ట్రాన్ని రాక్షస పాలనతో విధ్వంసం చేశారని విమర్శించారు. ఈమేరకు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మరోసారి ధ్వజమెత్తారు. బిహార్ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పేదలకు సేవ చేసే నాయకులు వెళ్లారని... జగన్ తప్పులు చేశారు కాబట్టి కోర్టులో ఉన్నారని.. ఇదే దేవుడి స్క్రిప్ట్ అని అన్నారు. 2020లో సీఎంగా నాంపల్లి కోర్టులో హాజరు అయ్యారని.. ఈరోజు పులివెందుల ఎమ్మెల్యేగా హాజరు కావడం నిజమైన స్క్రిప్ట్ అంటూ దుయ్యబట్టారు. ఇప్పటివరకు న్యాయస్థానాలకు రాకుండా కుంటి సాకులతో వాయిదాలు వేయించారని మండిపడ్డారు. ప్రజల కోసం వచ్చినట్లు రూట్ మ్యాప్‌లు ఇచ్చి కోర్టుకు వెళ్లడం హాస్యాస్పదమన్నారు. కోర్టుకు వచ్చే టైమ్ కూడా జగనే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. న్యాయవ్యవస్థనూ జగన్ అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. జగన్‌లా చంద్రబాబు ఎప్పుడూ అవినీతి కేసులుపై జైలుకు వెళ్లలేదన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే 110 దేశాల్లో ఆయన కోసం ఆందోళనలు చేశారని... అదీ బాబు ట్రాక్ అంటూ చెప్పుకొచ్చారు. జగన్ సీఎంగా ఉన్నా, ప్రతిపక్షంగా ఉన్నా, ఎమ్మెల్యేగా ఉన్నా ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ లాంటి వ్యక్తులు బెయిల్ మీద ఉండటం ప్రమాదకరమని.. తన మాటను సుమోటోగా తీసుకుని జగన్‌కు బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేవుడిపై నమ్మకం ఉంటే జగన్ చేసిన తప్పులు ఒప్పుకుని జైలుకు వెళ్లాలన్నారు. కోర్టుల వద్ద కేరింతల సంస్కృతి ఎక్కడా చూడలేదని తెలిపారు. న్యాయ వ్యవస్థనూ భయభ్రాంతులకు గురిచేసే కుట్ర ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్ కులమతాల మధ్య చిచ్చు పెట్టి విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు మత ఘర్షణలు చేయించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిది... ఇప్పుడు అదే మాదిరిగా జగన్ వ్యవహరిస్తున్నారంటూ బుద్దా వెంకన్న విరుచుకుపడ్డారు.

# ఆపరేషన్ సంభవ్ సక్సెస్
## ఇది ఇకముందూ కొనసాగుతుంది
### రంపచోడవరంలో ఎన్‌కౌంటర్ ప్రాంతంలో పర్యటన
## స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన డిజిపి

రంపచోడవరం,): ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఏకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు. ఉాగా.. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల అనంతరం ఆయా జిల్లాల కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం

అమరావతి,(నినాదం): నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రాబోయే 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశాలు ఉండడంతో ఆంధ్రప్రదేశ్‌కు తుపాను ప్రమాదం పొంచి ఉందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడి పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ వాయుగుండంగా బలపడే అవకాశముందని పేర్కొన్నారు.కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా రాబోయే 24 గంటల్లో ప్రకాశం, బాపట్ల,కృష్ణా, తిరుపతి, చిత్తూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడవచ్చని తెలిపారు. శని, ఆదివారాల్లో ఓ మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించారు. అల్లూరి జిల్లా జి.మాడుగులలో4.6 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. ముంచంగిపట్టులో 5.8, చింతపల్లిలో 6.8, దుంబ్రిగూడలో 7.8 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## నకిలీ సంస్థలకు విరాళాలు ఇవ్వొద్దు: టిటిడి ఛైర్మన్

తిరుమల,(నినాదం): భక్తులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ విరాళం ఇవ్వవద్దని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు విజ్ఞప్తి చేశారు. గ్లోబల్ హిందు హెరిటేజ్ ఫౌండేషన్,షేవ్ టెంపుల్స్ డాట్ ఆర్గనైజేషన్ పేర్లతో వ్యవహరిస్తున్న కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ మోసపూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.నవంబర్ 29న తిరుమల, తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇవ్వకుండా, వారి వలలో పడకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## కల్తీ నెయ్యి కేసులో వైవి విచారణ

హైదరాబాద్,(నినాదం): : టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైఎస్సార్ సిపి పార్టీ నేత వైవి సుబ్బారెడ్డిని సిట్ బృందం గురువారం విచారించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఆయన నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని టీటీడీ కల్తీ నెయ్యి కేసులో ఆయన ఇంట్లోనే విచారిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్నతో పాటు టీటీడీ మాజీ ఈవోతో పాటు పలువురు అధికారులను సిట్ విచారించింది. వారు చెప్పిన సమాచారం మేరకు సిట్ వైవీ సుబ్బారెడ్డిని విచారిస్తోంది. సిట్ అధికారులు పలువురి స్టేట్మెంట్స్ తో పాటు పలు డాక్యుమెంట్స్ తీసుకొచ్చారు. వాటిని ముందుంచి వైవీ సుబ్బారెడ్డిని విచారించారు.

# లొంగిపోతే ప్రభుత్వ పక్షాన సాయం
## నక్సల్స్ జనజీవన స్రవంతిలోకి రావాలి: డిజిపి

**రంపచోడవరం,(నినాదం):** లొంగిపోయిన నక్సల్స్‌కు అన్ని విధాలా ప్రభుత్వ సహకారం ఉంటుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. చాలామంది ఇప్పటికే లొంగిపోయారని, మిగతావారు సైతం లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టులు లేని రాష్ట్రంగా చేయడమే పోలీసుల లక్ష్యమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన స్థలాన్ని ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా మావోయిస్టుల ఏరివేత కొనసాగుతుందని, ఆరు నెలలుగా రాష్ట్రంలో మావోయిస్టుల కోసం సంభవ్ ఆపరేషన్ పేరిట గాలింపు చర్యలు ముమ్మరం చేశామని, అందులో భాగంగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, టెక్ శంకర్‌తో పాటు దళాలకు చెందిన 13 మంది హతమయ్యారని, 50 మందిని అరెస్టు చేశామని వివరించారు. ఇప్పటికైన మావోయిస్టుల్లో మిగిలిన వారు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలువాలని సూచించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతూనే ఉంటుందని వెల్లడించారు. మావోయిస్టు రహిత రాష్ట్రంగా చేయాలనే లక్ష్యంతో, శాంతి భద్రతలు కాపాడేందుకు ఏపీ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

# ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ఘటన

వారిని జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనై, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్ ఇంకా, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్‌కు చెందిన ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేగా గుర్తించారు. వీరందరూ ఢిల్లీ బ్లాస్ట్ లో ముఖ్యమైన పాత్ర పోషించారని దర్యాప్తు ఏజెన్సీ చెబుతోంది. టీవల ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను ఎన్ఐఏ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పేలుడుకు ఉపయోగించిన కారు ఎవరి పేరున రిజిస్టర్ అయిందో అతనైన(అమీర్ రషీద్ అలీ)ని, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదికి సాంకేతిక సహాయం అందించిన డానిష్ అలియాస్ జాసిర్ బిలాల్ వాని లను ఔఎం అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో పూర్తి కుట్రను వెలికితీసే ప్రయత్నాలలో భాగంగా వీరిద్దరినీ ఇంటరాగేట్ చేస్తోంది.కాగా, ఈ పేలుడు ఘటన జరిగిన వెంటనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీనిపై దర్యాప్తును ఎన్ఐఏ కి అప్పగించింది. దాడికి కారణమైన గ్రూపులోని ప్రతి సభ్యుడిని గుర్తించి అరెస్టు చేయడానికి ఏజెన్సీ వివిధ రాష్ట్ర పోలీసు దళాలతో కలిసి పనిచేస్తోంది. నవంబర్ 10న ఢిల్లీలోని నేతాజీ సుభాష్ మార్గ్‌లో ముష్కరమూకలు జరిపిన పేలుడులో 15 మంది మరణించారు.

### సోషల్ మీడియా చర్చలో ఎగ్‌ఫ్రీజింగ్

నవదంపతులు తెలుసుకునే అవకాశం రావడంతో సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఇక వివరాల్లోకి వెళితే...ఈ వివాదం నేపథ్యంలో ఉపాసన మళ్లీ స్పందించారు. ఎక్స్ అకౌంట్‌లో తన వ్యాఖ్యలను సమర్థిస్తూ ఓ పోస్టు చేశారు.

# కుప్పం ప్రజలకు అండగా ఉంటా
## స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ
## రెండ్రోజుల పర్యటనలో నారా భువనేశ్వరి

కుప్పం: కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నారా భువనేశ్వరిని కలిశారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను పంపిణీ చేశారు.అనంతరం డీకే పల్లి వద్ద కృష్ణా జలాలకు ఆమె జలహారతి ఇచ్చారు. అంతకు ముందు గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు చీర సారె అందించడం తన పూర్వజన్మ సుకృతమని ఆమె పేర్కొన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు. కుప్పంలో నారా భువనేశ్వరి నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. అందుకోసం బుధవారం ఆమె కుప్పం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కుప్పం, శాంతిపురం, గుడిపల్లి, రామకుప్పం మండలాల్లో నారా భువనేశ్వరి పర్యటించనున్నారు.

# గవర్నర్లు, రాష్ట్రపతికి గడవు విధించలేం
## గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు



న్యూఢిల్లీ: గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. రాష్టర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజెఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజెఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు. శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశించింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

# కెటిఆర్‌పై రాజకీయ కక్షసాధింపు
## స్థానిక ఎన్నికల ముందు ప్రభుత్వం కుట్ర
## మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు వేముల, వినోద్

హైదరాబాద్,నవంబర్20(ఆర్ఎన్ఎ): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్టీని కట్టడి చేయడానికి బీజేపీ, కాంగ్రెస్ కలిసి కేటీఆర్‌పై కుట్రలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఎలాంటి అవినీతి జరగని ఫార్ములా ఈ కార్ రేస్‌లో విచారణకు ఏసీబీ అనుమతి ఇస్తూ గవర్నర్ అనుమతి తెలపడంతో కాంగ్రెస్, బీజేపీలు కలిసి కేటీఆర్‌పై కుట్రలు చేస్తున్నాయనేది తేటతెల్లామైంది. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చినపుడు, ఎన్నికలు వచ్చినపుడు ఇలాంటి కేసుల అంశాన్ని తెరపైకి తెచ్చి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్‌పై విచారణ పేరుతో కొండను తవ్వి ఎలుకను పట్టలేకపోయారు. ఇప్పుడు మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు కక్షపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపింది. అందులో భాగంగానే విచారణ పేరిట కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు. ఫార్ములా ఈ కార్ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిండు కేటీఆర్. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకులను కట్టడి చేయగలం అనుకోవడం పొరపాటే. మీరెన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూనే ఉంటాం. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. న్యాయస్థానాలపై మాకు పూర్తి నమ్మకం ఉంది.. మీరు చేసే కుట్రలను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం అని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరికాదు అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. సమాజంలో ప్రజల అంశాలపై ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధం అని మండిపడ్డారు

## PUBLIC NOTICE

The General public hereby informed that **Sri. GIRKABAI NAGESH S/o. Sri. GIRKABAI LINGAM,** aged about 36 years, Occu: Pvt. Employee, R/o. H.No. 1-1-130, Gandhi Nagar, Kapra, ECIL Post, Medchal-Malkajgiri District., Telangana State., has approached the Kushaiguda Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person's having any objections, right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. GIRKABAI NAGESH** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part of Residential House Bearing No. 1-1-130 (PTIN No. 1010101691), of Gramakantam, admeasuring 115.88 Sq. yds., or equivalent to 96.87 Sq. mts., (Out of 440.51 Sq. yds or equivalent to 368.26 Sq. mts.,), with plinth area of 100 Sft., Situated at Gandhi Nagar, Kapra, Under GHMC, Kapra Circle and Mandal Medchal - Malkajgiri District., (Covered under Ward No. 01 & Block No. 01), Telangana State and bounded by: **NORTH :** H. No. 1-1-113 belongs to G. Mallesh, **SOUTH :** Temple & H.No. 1-1-130 belongs to Venkatesham, **EAST**: 6' Wide Passage & H. No. 1-1-190/10 belongs to K. Damodar Chary, **WEST**: H.No. 1-1-129 belongs to K. Narendar.

**P. SRINIVASA RAO,**
Advocate
Flat No. A-14, Ground Floor,
Srinivasa Heights Apts,
Adarsh Nagar, Uppal.,
Hyderabad - 39.
Cell: 9346666438.

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola — Enter a better life

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, C54 & 55, సూపర్ B-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి చెన్నై-600 032. T.N.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా **కాలమ్-(ఎ)**లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన **కాలమ్-(సి)**లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు) సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**, హౌసింగ్ యొక్క **అధీకృత అధికారిచే కాలమ్-(డి)**లో వివరించిన విధముగా **నిర్మాణాత్మక స్వాధీనములోకి** తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే"** ప్రాతిపదికపై విక్రయించబడతాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద **కాలమ్-(ఎ)**లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)/ న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు)**, ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుదు(లు) మరియు అస్సైన్(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| | [A] | [B] | [C] | [D] | [E & F] | [G] |
|---|---|---|---|---|---|---|
| క్ర. సం. | రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | స్వాధీనతా రకము | రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | వేలం తేది & సమయం |
| 1. | రుణ ఖాతా నం.(లు): HL05IDD000043278 1. శ్రీ/ శ్రీమతి స్వాతి మెతుకుసిద్ది 2) శ్రీ/ శ్రీమతి మెతుకు సాగర్ చిరునామా : ఇం.నెం. 3-22 జల్‌పల్లి, మధూర్ మండలం, జల్‌పల్లి, వరంగల్ మెయిన్‌రోడ్, మద్దూర్, తెలంగాణ-506367 **మరియు** : సర్వే నెం. 24/ఎ1-2/2, సమీప ఇం.నెం.3-75/10 జల్‌పల్లి గ్రామం ధూల్మిట్ట మండలం సిద్ధిపేట పోచమ్మ దేవాలయం దగ్గర మద్దూర్ 506367. | తేది: 16.04.2025 నాటికి రూ. 20,13,723/- (రూపాయలు ఇరవై లక్షల పదమూడు వేల ఏడు వందల ఇరవై మూడు మాత్రమే) | తెలంగాణ, సిద్దిపేట జిల్లా, మండలం దూల్ మిట్ట జల్‌పల్లి గ్రామంలోగల సర్వే నం. 24/ఎ1-2/2, లో 484 చ.గ.ల.విస్తీర్ణం, ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: **తూర్పు:** రోడ్డు, **పడమర:** మెతుకు సిద్ది వజ్రవ్వ ఖాళీ స్థలం, **ఉత్తరం:** గ్రామం పంచాయతి రోడ్డు, **దక్షిణం:** మెతుకు సిద్ది రాంరెడ్డి ఖాళీ స్థలం. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 22,89,265/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ఎనభై తొమ్మిది వేల రెండు వందల అరవై ఐదు మాత్రమే) / రూ.2,28,926/- (రూపాయలు రెండు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై ఆరు మాత్రమే) | 10.12.2025న మ. 02.00 గంIIల నుండి సా.04.00 గంIIల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 నిIIలకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |
| 2. | రుణ ఖాతా నెం.(లు): HL22KRM000122146 1. శ్రీ/ శ్రీమతి ముజీబ్ ఖాన్, 2. శ్రీ/ శ్రీమతి నజీయా బేగం, చిరునామా : ఇం.నెం.2-1-334/2, అంబేద్కర్ కాలనీ, పెద్దపల్లి, అంబేద్కర్‌నగర్ కాలనీ, కరీంనగర్, తెలంగాణ- 505172, **మరియు** ఇం.నెం.2-1-334/ఎఫ్/బి, సర్వే నెం.309, బందారికుంట, ప్రగతి నగర్, పెద్దపల్లి టౌన్ & జిల్లా, బందారికుంట, ప్రగతి నగర్, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ-505172. | తేది: 11.03.2025 నాటికి రూ. 26,08,368/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఎనిమిది వేల మూడు వందల అరవై ఎనిమిది మాత్రమే) | రిజిస్ట్రేషన్ జిల్లా, కరీంనగర్ సబ్ జిల్లా పెద్దపల్లిలోపల పెద్దపల్లి జిల్లా, జిల్లా పరిషత్ పెద్దపల్లి, మండల పరిషత్ పెద్దపల్లి, పెద్దపల్లి మున్సిపాలిటీ, పెద్దపల్లి పట్టణంలోని బందారికుంట ప్రాంతం వద్ద గల సర్వే నెం.309లో 202.34 చ.మీ.ల విస్తీర్ణమునకు సమానమైన 242.00 చ.గ.ల విస్తీర్ణములో ఇం.నెం.2-1-334/1/ఎఫ్ ప్రక్కన గల ఖాళీ ప్లాట్ యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : 12'-0" వెడల్పు రోడ్, దక్షిణం : మహబూబ్ అలీ, మజీద్ ఖాళీ స్థలం, తూర్పు : తాటిపల్లి చంద్రయ్య ఇల్లు, ఇం.నెం. 2-1-334/1/ఎఫ్, పడమర : అబీద్ ఇల్లు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ.27,00,000/- (రూపాయలు ఇరవై ఏడు లక్షలు మాత్రమే) / రూ.2,70,000/- (రూపాయలు రెండు లక్షల డెబ్బై వేలు మాత్రమే) | 10.12.2025న మ. 02.00 గంIIల నుండి సా.04.00 గంIIల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 నిIIలకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |

**తనిఖీ తేది & సమయం : 08.12.2025న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన** | **కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-**

**పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది : 09.12.2025న సా.05.00 గంIIల వరకు**

* చెల్లింపు తేది మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొIIగుII వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారులు **శ్రీ మారం శ్రీనివాస్, సంప్రదించు నెం.9618237560** మరియు ఇ-మెయిల్ : **maramsrinivas@chola.murugappa.com**/ **శ్రీమతి కోమల్ శర్మ, మొబైల్ నెం.8870464652** వారిని సంప్రదించవలెను. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

**తేది: 20.11.2025**
**ప్రదేశం: సిద్దిపేట్/ కరీంనగర్, తెలంగాణ**

సం/-
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola — Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు.

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద**

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు)లలోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటార్) **అధీకృత అధికారి** అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా ఈ నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(లు)ల సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/లు ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & చెల్లించవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం.(లు).: HL10HBD000030452 1. శ్రీ/శ్రీమతి తొంట ప్రవీణ్ 2. శ్రీ/శ్రీమతి టీ సత్తయ్య చిరునామా: ఇంటి నెం. 3-94, హైతాబాద్, షాబాద్, కెవి రంగారెడ్డి, హైతాబాద్, ఫరూఖ్‌నగర్, తెలంగాణ - 509217 **ఇంకా ఇక్కడ కూడా:** సర్వే నెం. 2/1/1/1/2, హైతాబాద్, షాబాద్, మండక్, కెవి రంగారెడ్డి, బస్ స్టాప్ దగ్గర, ఫరూఖ్‌నగర్ - 509217. | రూ. 20,00,000/- | 12.11.2025 & తేది: 12.11.2025 నాటికి రూ. 21,18,653/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల యాభై మూడు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చేవెళ్ళ, రంగారెడ్డి జిల్లా, షాబాద్ మంII, హైతాబాద్ గ్రాII మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 2/1/1/1/2 లో 202 చIIగIIల విస్తీర్ణముతో గృహము యావదాస్తి. **భూమి సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** టేకుల అండాలు యొక్క ప్లాటు, **తూర్పు:** టేకుల లక్ష్మి యొక్క ప్లాటు, **పడమర:** హైతాబాద్ నుండి నక్కలపల్లి గ్రామ రోడ్డు. |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి వారి స్థిరాస్తి/ఆస్తులపై పొందిన సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టం క్రింద మరియు అందులోని నిబంధనల క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు లేదా సీలు చేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు తమకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది మరియు చట్టంలోని తదుపరి సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన ఆస్తులను వారి యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహరించుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పనివేళలో పొందవచ్చును.

**ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ**
**తేది: 12.11.2025**

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా, దరఖాస్తు నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ మహేష్ వరాల, డోర్ నెం. 18-191/2/3, హుజూరాబాద్, కరీంనగర్, తెలంగాణ-505468 ...రుణగ్రహీత, 2. శ్రీమతి మౌనిక వరాల, డోర్ నెం. 18-191/2/3, హుజూరాబాద్, కరీంనగర్, తెలంగాణ-505468 .....సహ-రుణగ్రహీత, రుణ నెం. AP/HDB/SCDB/A000000040. | 30/08/2024 & రూ. 20,61,623/- (రూపాయలు ఇరవై లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల ఇరవై మూడు మాత్రమే) | 20-11-2025 రూ. 21,17,199/- | 15-11-2025 |
| | **ఆస్తి వివరణ:** తెలంగాణ-505468, కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ మంII వద్ద సర్వే నెం. 199/సిలో ఏరియా విస్తీర్ణము 201.37 చIIగIIలు, 168.35 చIIమీIIలతో డోర్ నెం. 18-191/2/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 20' ప్రతిపాదిత రోడ్డు, పడమర: రాంబాయి కొమురయ్య యొక్క భూమి, ఉత్తరం: ప్రతాప్ సమ్మయ్య యొక్క భూమి, దక్షిణం: దాత యొక్క భూమి. | | | |

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

**ప్రదేశం: కరీంనగర్, తేది: 21-11-2025** — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# మక్కలు కొనాలని రోడ్డెక్కిన రైతులు



**మల్లాపూర్, నవంబర్ 20 (నినాదం) :** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించు కునేందుకు తిప్పలు తప్పడం లేదంటూ మొక్కజొన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు మల్లాపూర్ మండల కేంద్రంలోని మక్కల కొనుగోలు కేంద్రం వద్ద రోడ్డుపై ధర్నా చేపట్టారు. రైతులు మాట్లాడుతూ 20 రోజులుగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన మక్కలను తూకం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట తీసుకు వచ్చి 20 రోజులు తేమ శాతం వచ్చే సమయానికి జిల్లా అధికారి కేంద్రాన్ని సందర్శించి తుక్కు ఉందని తుక్కు లేకుండా తూకం వెయ్యాలి అనడంతో తూకం నిలిపివేశారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఒకటే మక్కల కొనుగో లు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు వాపోయారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని రైతులకు కొనుగోలు జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.


## VEHICLE FOR SALE

Commercial Vehicle for Sale ASHOK LEYLAND UE 2820 Model: 2022
Vehicle Registration No: TS 05 UE9613.Engine no: NJHZ410993
Chasis no: MB1H3LHD4NRJW9226
Contact no:9550119022. INDUSIND BANK -IInd floor, plot no:58,59
Reddy colony Miryalaguda - 508207



## VISHNU INSTITUTE OF PHARMACEUTICAL EDUCATION & RESEARCH

UGC Autonomous, NBA, NAAC - Accredited opp: BVRIT, Vishnupur, Narsapur, Medak Dist – 502313.
www.viper.ac.in Mail: principal@viper.ac.in Ph: 9701683444, 9440279246

**TGPGECET– 2025 SPOT ADMISSIONS FOR 1st YEAR M.PHARMACY**

| HT No. | RANK | NAME | CAT | Allotted Cat. | Dept |
|---|---|---|---|---|---|
| 9503180448 | 2275 | SHAIK BILKHIZ BANU | BC-E | REG_BCE_OU_GEN | Pharmaceutical Analysis |
| 9506180174 | 828 | JUNNA SRIYA | BC-D | REG_BCD_OU_FEMALE | Pharmaceutics |

The above students admission will be treated cancelled if they failed to report at the college on or before 24.11.2025.

**Vacancy: Pharmaceutical Analysis – 01 & Ceutics -01**

Spot admissions will be conducted at 10.00 am on 25 th November, 2025 for the consequential seat as per the Convener, TSPGECET-2025 guidelines. Interested candidates should present in the college with all original certificates and prescribed fee of Rs. 1,20,000/- Tuition Fee + Rs. 5,500/- Misc. Fee.
Note: Fee reimbursement not applicable for SPOT admissions. PRINCIPAL


## వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్

Muthoot Finance

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: Muthoot Finance Limited, NH Bypass, Palarivattom, Kochi-682 028, Kerala, India. CIN: L65910KL1997PLC011300, Ph:+91 484 4804000, 2396884, 2394712. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.

**మొదటి వేలం తేదీ : 03.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.7-64,1వ అంతస్థు, భద్ర చలం రోడ్డు, అశ్వరావుపేట (అశ్వా పేట తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D.No 6-4-88, 1వ అంతస్థు, వెంకటేశ్వర సదన్, గణేష్ బస్తీ, కొత్తగూడెం-507101 (కొత్తగూడెం జిల్లా).** అశ్వరావుపేట(AP)(3279)- MAL- 9155, 9161, SRS- 92,

**మొదటి వేలం తేదీ : 03.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #Ub రోడ్ ఎదురుగా: ఉదయ భాస్కర్ థియేటర్ భద్రాచలం (భద్రాచలం తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D.No 6-4-88, 1వ అంతస్థు, వెంకటేశ్వర సదన్, గణేష్ బస్తీ, కొత్తగూడెం-507101 (కొత్తగూడెం జిల్లా).** భద్రచలం(4223)- MAL- 11459, SRS- 118, 310, మణుగూరు(TE)(4602)- MAL- 4787, 4805, 4902, SRS- 172, MHL- 581, 683,

**మొదటి వేలం తేదీ : 04.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 317/A-మెయిన్ రోడ్డు, బస్టాండ్ దగ్గర, భూపాలపల్లి (భూపాలపల్లి తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 317/A-మెయిన్ రోడ్డు, బస్ స్టాండ్ దగ్గర, భూపాలపల్లి-506169 (భూపాలపల్లి జిల్లా).** భూపాల్ పల్లి(AP)(4201)- MAL- 24527, 24567, 24806, SRS- 67, 68, 79, MDD- 190, 305, MDL- 626, MHL- 608, ZIP- 23,

**మొదటి వేలం తేదీ : 11.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 14-121, మొదటి అంతస్థు, మెయిన్ రోడ్డు దగ్గర, చెన్నూర్ (చెన్నూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.11, 1వ అంతస్థు, ఎస్.ఆర్. తనిఖీ బంగ్లా, ఎస్.హెచ్ రోడ్డు నెం.7, మంచిర్యాల-504208 (మంచిర్యాల జిల్లా).** చిన్నూర్(AP)(3700)- MAL- 18544, 18625, 18626, 18660, 18749, 18849, 18896, 19093, 19123, MDL- 504, MHL- 781,

**మొదటి వేలం తేదీ : 06.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-290, మెయిన్ రోడ్డు, చొప్పదండి, కరీంనగర్ (చొప్పదండి తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం: 3-1-879 నుండి 884, ఫస్ట్ ఫ్లోర్, సి.వి.ఆర్.ఎస్ రోడ్డు, కరీం నగర్-505001 (కరీం నగర్ జిల్లా).** చొప్పదండి(AP)(4440)- SRS- 123, MHL- 313, ZIP- 12, గంగాధర X రోడ్డు(AP)(4025)- SRS- 69, 108, 114, 125, 283, 292, 322, MHL- 685,

**మొదటి వేలం తేదీ : 09.12.2025,12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం: 2-3-171/1, 2వ మెయిన్ రోడ్డు (డోర్నకల్ తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 6-3-53/4 నెహ్రూ సెంటర్, మెహబూబాబాద్, 506101 (మహబూబాబాద్ జిల్లా).** డోర్నకల్(TE)(5094)- MAL- 1080, 1149, SRS- 27,

**మొదటి వేలం తేదీ : 12.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 5-6-54 - 56 కృష్ణనగర్, రామగుండం (రామగుండం తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-1-94, మస్జిద్ చరస్తా, పెద్దపల్లి, 505172 (పెద్దపల్లి జిల్లా).** గోదావరిఖని(AP)(3085)- SRS- 267, 279, 286, MHL- 597, 941, 942, 947, ZIP- 77, రామగుండం(AP)(3864)- MAL- 7919, 7927, 8032, SRS- 257, 142, 171, 177, 281, MHL- 446,

**మొదటి వేలం తేదీ : 15.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-7-152 నుండి 158, మొదటి అంతస్థు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్డు. (వరంగల్ తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 8-7-152 నుండి 158, మొదటి అంతస్థు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్డు-506002 (వరంగల్ జిల్లా).** హనంకొండ-ఏనుగులగడ్డ(2469)- SRS- 208, 257, 290, 389, MHL- 815, 1163, హనంకొండ-నైమ్ నగర్(2257)- MAL- 9547, 9588, ZIP- 61, హనంకొండ-సుబేదారి(3794)- MAL- 9092, MSL- 20177, SRS- 123, 143, 144, 326, MHL- 507, 637, 643, 684, 707, కాశీబుగ్గ(AP)(4435)- MAL- 11107, 11359, MHL- 243, మడికొండ(TE)(5061)- MAL- 1245, SRS- 24, వరంగల్-హనంకొండ-NGOs కాలనీ(2780)- SRS- 97, 135, 275, MDL- 513, MHL- 637, 452, 561, 611, 680, వరంగల్-స్టేషన్ రోడ్(2241)- MAL- 10506, 10629, 10786, MSL- 19291, SRS- 173, 236, వరంగల్-SVN రోడ్(2240)- MSL- 11898, SRS- 102, వరంగల్-అండర్ బ్రిడ్జ్ రోడ్(2253)- MAL- 13369, 14038, 14157, MSL- 29390, SRS- 207, 94, 347, MDL- 286, 411, MHL- 207,

**మొదటి వేలం తేదీ : 12.12.2025,05:00PM, వేలం చిరునామా : H.No.11-62/1/4 మల్లికార్జున ఫ్లాజకానపేట రోడ్డు, హుస్నాబాద్ జిల్లా:-సిద్దిపేట, 505467 (హుస్నాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #9-3-139, 1వ అంతస్థు, మెదక్ రోడ్డు, రైతుబజార్ దగ్గర, సిద్దిపేట, పిన్:502103 (సిద్దిపేట జిల్లా).** హుస్నాబాద్(AP)(2266)- MAL- 18416, 18545, 18574, 18615, 18681, SRS- 42, 86, 222, 225, MHL- 769,

**మొదటి వేలం తేదీ : 06.12.2025,12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.12-299/1, 1వ అంతస్థు, వరంగల్ మెయిన్ రోడ్డు, హుజూరాబాద్ (హుజూరాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం: 3-1-879 నుండి 884, ఫస్ట్ ఫ్లోర్, సి.వి.ఆర్.ఎస్ రోడ్డు, కరీం నగర్-505001 (కరీం నగర్ జిల్లా).** హుజూరాబాద్(AP)(2936)- MAL- 14513, SRS- 37, 75, ZIP- 73, జమ్మికుంట(AP)(4044)- MAL- 14027, 14151, 14313, 14363, 14368, 14490, SRS- 251, 254, 325, 375, MDD- 104, MBL- 4362,

**మొదటి వేలం తేదీ : 13.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Hno 1-114/A/1, సాయిబాబా తేత్రే రోడ్డు (హుజూర్ నగర్ – (Te) తాలూకా). | 2వ వేలం తేదీ : 19.12.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-4-249/154,/D, D1, E మరియు F, శివాసాయి కాంప్లెక్స్, కుడకుడా రోడ్డు, సూర్యాపేట, 508213 (సూర్యాపేట జిల్లా).** హుజూర్ నగర్(TE)(4788)- SRS- 35, MHL- 270, నేరేడుచర్ల(TE)(4479)- MAL- 6621, SRS- 29, 160, 179,

**మొదటి వేలం తేదీ : 05.12.2025,09:30AM, వేలం చిరునామా : హెచ్.నెం.2-9-43/1, బస్ స్టాండ్ రోడ్డు, ఎదురుగా:ఐసిఐసిఐ బ్యాంక్, జిల్లా:-జనగాం, 506167 (జంగాన్ తాలూకా). | 2వ వేలం తేదీ : 19.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-102, ఫస్ట్ ఫ్లోర్, హైద్రాబాదు మెయిన్ రోడ్డు, స్టేషన్ ఘనపూర్ - జాంగాన్, తెలంగాణ -506143 (జాంగాన్ జిల్లా).** జనగాం(AP)(3302)- MAL- 8393, MHL- 429,

**మొదటి వేలం తేదీ : : 06.12.2025,05:00PM, వేలం చిరునామా : హెచ్.నెం.3-1-879 నుంచి 884 ఫస్ట్ ఫ్లోర్, సివిఆర్ఎస్ రోడ్డు, జిల్లా:-కరీంనగర్, 505001 (కరీం నగర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం: 3-1-879 నుండి 884, ఫస్ట్ ఫ్లోర్, సి.వి.ఆర్.ఎస్ రోడ్డు, కరీం నగర్-505001 (కరీం నగర్ జిల్లా).** కరీంనగర్-గడియార స్తంభం(2611)- SRS- 53, 58, 232, ZIP- 23, 31, కరీం నగర్-CVRN రోడ్(2260)- MAL- 8945, 8984, 9034, MDL- 287, MHL- 463, కరీంనగర్-మంకమ్మ తోట(2335)- MAL- 10461, MHL- 571, ZIP- 42, కోతిరాంపూర్(TE)(4709)- MAL- 3195, MHL- 392, MBL- 467,

**మొదటి వేలం తేదీ : 09.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం: 4-214,4-213/6, 1వ అంతస్థు (కేసముద్రం తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 6-3-53/4 నెహ్రూ సెంటర్, మెహబూబాబాద్, 506101 (మహబూబాబాద్ జిల్లా).** కేసముద్రం(TE)(5015)- MSL- 1530, MDD- 80,

**మొదటి వేలం తేదీ : 08.12.2025,09:30AM, వేలం చిరునామా : హెచ్.నెం.8-2-162, ఓల్డ్ లిక్ పక్కన, వైరా రోడ్డు, జిల్లా:-ఖమ్మం, 507001 (ఖమ్మం తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-2-162 ఫస్ట్ ఫ్లోర్, నార్త్ కార్పరేషన్ బ్యాంక్, వైరా రోడ్డు, ఖమ్మం, 507001 (ఖమ్మం జిల్లా).** ఖమ్మం - డిపో రోడ్డు(5036)- MAL- 1150, ఖమ్మం-ముస్తఫా నగర్(3638)- MAL- 7754, 7802, ఖమ్మం(1015)- MAL- 9739, 9874, వైరా రోడ్ - ఖమ్మం(4265)- MAL- 9054, 9157, MSL- 13817, SRS- 214, 83, 84, 85, 150, 168, 213,

**మొదటి వేలం తేదీ : 03.12.2025,12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెంబరు 6-4-88, 1వ అంతస్థు, వెంకటేశ్వర సదన్, గణేష్ బస్తీ (బద్రాద్రి కొత్తగూడెం తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D.No 6-4-88, 1వ అంతస్థు, వెంకటేశ్వర సదన్, గణేష్ బస్తీ, కొత్తగూడెం-507101 (కొత్తగూడెం జిల్లా).** కొత్తగూడెం-బర్లిపేట్(4357)- MHL- 614, 728, కొత్తగూడెం(AP)(1627)- MSL- 12616, SRS- 66, పాల్వంచ(AP)(2492)- MAL- 16411, ఎల్లందు(AP)(3435)- MAL- 20905, SRS- 67,

**మొదటి వేలం తేదీ : 11.12.2025,12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #6-60, బీట్ బజార్, ఉట్నూర్ (లక్సెట్టిపేట్ తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.11, 1వ అంతస్థు, ఎస్.ఆర్. తనిఖీ బంగ్లా, ఎస్.హెచ్ రోడ్డు నెం.7, మంచిర్యాల-504208 (మంచిర్యాల జిల్లా).** లక్సెట్టిపేట్(AP)(4334)- SRS- 205, MDD- 104,

**మొదటి వేలం తేదీ : 08.12.2025,12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 1-7, ఆర్.వి - కాంప్లెక్స్, వైరా రోడ్డు, మధిరా 08749-273055 (మధిరా తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-2-162 ఫస్ట్ ఫ్లోర్, నార్త్ కార్పరేషన్ బ్యాంక్, వైరా రోడ్డు, ఖమ్మం, 507001 (ఖమ్మం జిల్లా).** మధిర(AP)(2311)- SRS- 20, 40, 44, 47, 57, 120, MDD- 20,

**మొదటి వేలం తేదీ : 10.12.2025,09:30AM, వేలం చిరునామా : H.No.6-3-53/4 నెహ్రూ సెంటర్, జిల్లా:-మహబూబాబాద్, 506101 (మహబూబాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 6-3-53/4 నెహ్రూ సెంటర్, మెహబూబాబాద్, 506101 (మహబూబాబాద్ జిల్లా).** మహబూబాబాద్-నెహ్రూ సెంటర్(3176)- MAL- 27343, 27429, 27678, 28138, SRS- 283, 178, 181, 184, 223, 331, 411, MHL- 526, ZIP- 82, మహబూబాబాద్ - బస్ స్టాండ్ రోడ్(4885)- MAL- 4889, 4915, 4959, 5270, 5596, 5599, SRS- 68, 50, 59, 60, 201, 215, MDD- 123,

**మొదటి వేలం తేదీ : 11.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.11, 1వ అంతస్థు, ఎస్.ఆర్. తనిఖీ బంగ్లా, ఎస్.హెచ్ రోడ్డు నెం.7, మంచిర్యాల్ (మంచిర్యాల తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.11, 1వ అంతస్థు, ఎస్.ఆర్. తనిఖీ బంగ్లా, ఎస్.హెచ్ రోడ్డు నెం.7, మంచిర్యాల-504208 (మంచిర్యాల జిల్లా).** మంచిర్యాల్-ఇన్స్పెక్షన్ బంగ్లా(3594)- SRS- 188, 247, 248, MHL- 616, 739, ZIP- 62, మంచిర్యాల్(AP)(2488)- SRS- 102, 385, 434,

**మొదటి వేలం తేదీ : 11.12.2025,12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్ ఎస్ ఓ: 2-90/9, రాగవుల నగర్, బుస్టాండ్ దగ్గర (మంథని తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-1-94, మస్జిద్ చరస్తా, పెద్దపల్లి, 505172 (పెద్దపల్లి జిల్లా).** మంథని(TE)(4837)- MHL- 313,

**మొదటి వేలం తేదీ : 10.12.2025,12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Hno:5-5-1, ఎదురుగా R&B గెస్ట్ హౌస్-తనిఖీ బంగ్లా (మరిపెడ బంగ్లా తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 6-3-53/4 నెహ్రూ సెంటర్, మెహబూబాబాద్, 506101 (మహబూబాబాద్ జిల్లా).** మరిపెడ బంగ్లో(TE)(4713)- MAL- 12705, 13202, 13229, 13631, 14083, SRS- 89, 90,

**మొదటి వేలం తేదీ : 16.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, సర్వే నెం.611 బ్లాక్ నెంబరు 5 (గ్రౌండ్ ఫ్లోర్), (మోత్కుకూరు తాలూకా). | 2వ వేలం తేదీ : 19.12.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-8-301/1, బస్టాండ్ దగ్గర, భోంగిర్ 508 116, వరంగల్, తెలంగాణ, 508116 (యాదాద్రి భువనగిరి జిల్లా).** మోత్కూర్(AP)(4301)- MAL- 9523, 9681, 9778, 9795, SRS- 80, 226, MHL- 401, ZIP- 29,

**మొదటి వేలం తేదీ : 11.12.2025,09:30AM, వేలం చిరునామా : హెచ్.నో.2-64, ములుగు, పో: జయశంకర్, భూపాలపల్లి, డిస్ట్:-ములుగు, 506343 (ములుగు - (తే) తాలుక్). | 2వ వేలం తేదీ : 18.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # H No:2-99(పాతది) 2-64(కొత్తది), ములుగు, Po: జయశంకర్, భూపాలపల్లి-506343 (ములుగు జిల్లా).** ములుగు(TE)(4758)- MAL- 3961, 4079, 4247, 4296, 4368, SRS- 61, 58, MHL- 494,

**మొదటి వేలం తేదీ : 15.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.1-107/6B, ఫస్ట్ ఫ్లోర్, మెయిన్ రోడ్డు, ఎదురుగా: స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్, నర్సంపేట (నర్సంపేట తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 8-7-152 నుండి 158, మొదటి అంతస్థు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్డు-506002 (వరంగల్ జిల్లా).** నర్సంపేట్(AP)(3997)- MAL- 11608, 11804, 11862, 12157, SRS- 67, 71, 74, 116, 137, 214, MDD- 54, MHL- 624,

**మొదటి వేలం తేదీ : 08.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Hno 3-33/1, మెయిన్ రోడ్డు (నెలకొండపల్లి తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-2-162 ఫస్ట్ ఫ్లోర్, నార్త్ కార్పరేషన్ బ్యాంక్, వైరా రోడ్డు, ఖమ్మం, 507001 (ఖమ్మం జిల్లా).** నెలకొండపల్లి(TE)(4755)- MAL- 1533, MSL- 1973, SRS- 16,

**మొదటి వేలం తేదీ : 05.12.2025,12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.11-6 ఫస్ట్ ఫ్లోర్, పోలీస్ స్టేషన్ ఎదురుగా, రాజీవ్ చౌరస్థ (పాలకుర్తి తాలూకా). | 2వ వేలం తేదీ : 12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-102, ఫస్ట్ ఫ్లోర్, హైద్రాబాదు మెయిన్ రోడ్డు, స్టేషన్ ఘనపూర్ - జాంగాన్, తెలంగాణ -506143 (జాంగాన్ జిల్లా).** పాలకుర్తి(TE)(5037)- MDL- 131,

**మొదటి వేలం తేదీ : 15.12.2025,12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H-No:2-132 నుండి 2-137, ఎదురుగా: నగర పంచాయితీ, మెయిన్ రోడ్డు పార్కల్ (పార్కల్ తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 8-7-152 నుండి 158, మొదటి అంతస్థు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్డు-506002 (వరంగల్ జిల్లా).** పర్కల్(AP)(3371)- MAL- 18089, 18132, 18309, 18580, 18609, MSL- 21257, SRS- 99, 100, MHL- 428,

**మొదటి వేలం తేదీ : 11.12.2025,05:00PM, వేలం చిరునామా : హెచ్.నో.3-1-94, మస్జిద్ చార్ రాస్తా, డిస్ట్:-పెద్దపల్లి,505172 (పెద్దపల్లి తాలుక్). | 2వ వేలం తేదీ : 17.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-1-94, మస్జిద్ చరస్తా, పెద్దపల్లి, 505172 (పెద్దపల్లి జిల్లా).** పెద్దపల్లి(AP)(4005)- MAL- 8376, 8522, 8564, 8673, SRS- 118, 161, MBL- 2267,

**మొదటి వేలం తేదీ : 09.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 15/155/2, మెడమీట, వెమ్సూర్ రోడ్డు, బస్టాండ్ ఎదురుగా, (సతుపల్లి తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-2-162 ఫస్ట్ ఫ్లోర్, నార్త్ కార్పరేషన్ బ్యాంక్, వైరా రోడ్డు, ఖమ్మం, 507001 (ఖమ్మం జిల్లా).** సతుపల్లి(AP)(3138)- MAL- 8878, 9081, MHL- 489, 630,

**మొదటి వేలం తేదీ : 02.12.2025,05:00PM, వేలం చిరునామా : H.No.1-1-1 నుండి 1-1-3, మొదటి అంతస్థు, రాజీవ్ గాంధీ చౌక్, జిల్లా:-కొమురం భీమ్ ఆసిఫాబాద్, 504296 (సిర్పూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-1-1 నుండి 1-1-3, ఫస్ట్ ఫ్లోర్, రాజీవ్ గాంధీ చౌక్, ఆదిలాబాద్-504296 (ఆసిఫాబాద్ జిల్లా).** సిర్పూర్-కాగజ్ నగర్(2700)- MAL- 11975, MSL- 24782, SRS- 231, 320, 373, MHL- 271, 285, 297, ZIP- 36,

**మొదటి వేలం తేదీ : 05.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-102, ఫస్ట్ ఫ్లోర్, హైద్రాబాదు మెయిన్ రోడ్డు, స్టేషన్ ఘనపూర్ (స్టేషన్ ఘనాపూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 19.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-102, ఫస్ట్ ఫ్లోర్, హైద్రాబాదు మెయిన్ రోడ్డు, స్టేషన్ ఘనపూర్ - జాంగాన్, తెలంగాణ -506143 (జాంగాన్ జిల్లా).** స్టేషన్ ఘనపూర్-(AP)(2860)- MDD- 277, MHL- 639,

**మొదటి వేలం తేదీ : 13.12.2025,12:30PM, వేలం చిరునామా : H.No.1-4-249/154/D,D1,E&F, శివ సాయి కాంప్లెక్స్, కుడకుడా రోడ్, జిల్లా:-సూర్యాపేట,508213 (సూర్యాపేట తాలూకా). | 2వ వేలం తేదీ : 19.12.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-4-249/154,/D, D1, E మరియు F, శివాసాయి కాంప్లెక్స్, కుడకుడా రోడ్డు, సూర్యాపేట, 508213 (సూర్యాపేట జిల్లా).** సూర్యాపేట(AP)(3483)- MAL- 22010, 22594, SRS- 102, MHL- 1076, సూర్యాపేట - చర్చ్ రోడ్(5001)- MSL- 2118, MHL- 411, 364, ZIP- 13, సూర్యాపేట - నల్లాల బావి రోడ్డు(3517)- MAL- 18512, 18559, 18622, 18701, 18803, 19014, 19063, 19122, 19179, SRS- 159, 163, 255, MDD- 201, 220,

**మొదటి వేలం తేదీ : 10.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 12-222/2, S.No.513/A,279, వెంకటేశ్వర్ థియేటర్ ఎదురుగా, ఆంధ్రా బ్యాంక్ పైన, కమ్మం రోడ్డు, తొరూర్ (తొరూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 20.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 6-3-53/4 నెహ్రూ సెంటర్, మెహబూబాబాద్, 506101 (మహబూబాబాద్ జిల్లా).** తొర్రూర్(AP)(3758)- MAL- 12240, 12354, 12535, 12611, 12685, SRS- 290, 160, 109, 162, MHL- 589,

గమనిక:- వేలం వేసే తేదీ (02.12.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : వరంగల్
Date : 21.11.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2, Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

## ప్రజానాట్య మండలి నగర ఏరియా కమిటీ ఎన్నిక



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 20 (నినాదం):** నగరంలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ లో ప్రజానాట్య మండలి నగర ఏరియా కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సిర్పలింగం మాట్లాడుతూ ప్రజానాట్యమండలి 1943 లో ఏర్పడి ఈనాటికి 80 సంవత్సరాలు దాటిందన్నారు. ఈ నాట్యమండలి నుండి అనేక కళారూపాలు సామాజిక రుగ్మతలపై నాటికలు వీధి నాటికలు ప్రదర్శించారని తెలిపారు. అక్షరాస్యత, సారా ఉద్యమం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఇలాంటి కార్యక్రమాల్ని తీసుకొని ప్రజల మధ్యకు కళారూపాన్ని తీసుకువెళ్లిందని తెలిపారు. 23న జరిగే జిల్లా మహాసభను ప్రజలు కళాకారులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర ఏరియా కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు సుదర్శన్, అధ్యక్షులు విజయ మాల, ఉపాధ్యక్షులు గంగన్న, ప్రధాన కార్యదర్శి ఎం నర్సారెడ్డి, సహాయ కార్యదర్శి తుమ్మ శ్రీనివాస్, కోశాధికారి ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయులు పాల్గొన్నారు.

## రామన్నపై కక్ష సాధింపు చర్యలు సరికాదు

### బీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ



**కొత్తగూడెం, నవంబర్20(నినాదం):** ఫార్ములా ఈ-రేసు కేసు ఒక టీవీ సీరియల్ ల గత రెండు సంవత్సరాలు నుండి నడుస్తున్న చెల్లని చిల్లర ఎపిసోడ్ అని, ఇప్పటివరకు ఈ రేస్ కేసులో కెటిఆర్ కి ఇ.డి నాలుగు సార్లు విచారించి కొండని తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేదని అటువంటి దీనమైన స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, రామన్నపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. 6 గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేసే పరిస్థితి లేని ఈ ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రజల ముందు చీల్చి చెండాడుతున్న కేటీఆర్ మీద అనవసరమైన కేసు పెట్టి డైవర్షన్ పొలిటికల్ లో రేవంత్ రెడ్డి తెరలేపారని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఇటువంటి నీటి మీద బుడగ లాంటి కొన్ని వందల కేసులను ఎదుర్కొన్నామని, కేసీఆర్ నుంచి విలువిద్య నేర్చుకున్న సైనికులమని, ఎవరు అధైర్యపడొద్దన్నారు. ఫార్ములా ఈ- కారు రేస్ పూర్తి పారదర్శకంగా జరిగినా, ఇందులో ఎటువంటి అవినీతి,అక్రమాలు చోటు చేసుకోకున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడం శోచనీయం అన్నారు. హైదరాబాద్ నగరం బ్రాండ్ ఇమేజీని విశ్వవ్యాపితం చేసేందుకు అహర్నిశలు పాటుపడిన కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమంగా కేసులు బనాయించడమే కాక రాజకీయంగా కక్ష సాధింపు చర్యలకు దిగడం బాధాకారమని, కాంగ్రెస్ సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ఎండగడుతున్న కేటీఆర్ పై కేసులు పెట్టి గౌరవ ప్రతిష్టలను దెబ్బతీయడమే రేవంత్ ఒక పనిగా పెట్టుకున్నట్లుగా కనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులు, బెదిరింపులు, కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టడం వల్ల బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మస్థైర్యాన్ని కాంగ్రెస్ నాయకులు దెబ్బతీయలేరని, న్యాయవ్యవస్థ పట్ల తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులను న్యాయస్థానంలో తేల్చుకుంటామని లావుడ్య పూర్ణ ధీమా వ్యక్తం చేశారు.

# తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

**అధికారులు ప్రతీరోజు కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలి**

**ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుకు రషీదు ఇవ్వాలి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి జూపల్లి**





**నాగర్ కర్నూల్ ప్రతినిధి నవంబర్ 20 (నినాదం):** ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. కుడికిల్ల, నార్లాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ప్రారంభించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను మంత్రి జూపల్లి ఆదేశించారు. నిబంధనల ప్రకారం తేమ శాతం ఉంటే నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వెంటనే కొనుగోళ్లు చేయాలని చెప్పారు. సంబంధిత అధికారులు ప్రతీ రోజు సెంటర్లను పరిశీలిస్తూ.. ఎక్కడ జాప్యం చేయకుండా కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతుల అకౌంట్లోకి డబ్బులు జమ అయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని విక్రయించిన వెంటనే రైతులకు రసీదు ఇవ్వాలని, ధాన్యం కొనుగోలు తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఎలాంటి సమస్యలున్నా నిర్వాహకులు, అధికారులు చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. రైతులందరూ తమ ధాన్యాన్ని దళారులకు కాకుండా, కొనుగోలు కేంద్రాల్లోనే క్రయవిక్రయాలు జరపాలన్నారు.

# నిబంధనలు పాటించే రైస్‌మిల్లర్లకే ధాన్యం





**ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 20 (నినాదం):** నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగు తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మంది రంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆశించి న స్థాయిలో సజావుగా జరగడం లేదని తెలిపారు. జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమే బ్యాంకు గ్యారంటీ లు సమర్పించారని, మిగి లిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితుల లో ధాన్యం కేటాయింపులు జరగ వని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.8 మిల్లులు గతంలో పెండిం గ్ ఉన్న రైస్ డెలివరీ పూర్తి చేసి, బ్యాంక్ గ్యారంటీలు సమర్పిస్తే ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు పై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 10 శాతం బ్యాంకు గ్యారంటీ, పెండింగ్ యాసంగి రైస్ డెలివరీ పూర్తి చేయని పక్షంలో రైస్ మిల్లులకు గోడౌన్ ట్యాగ్ చేయడం జరగదని అన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం తీసుకున్న ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా యాసంగి కేటాయింపు తీసుకోవా ల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సీజన్ లో 2 నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లర్లకు కేటాయిం చాల్సి ఉంటుందని, దీనికి అనుగుణంగా మిల్లర్లు కొల్లేటరల్ బ్యాంకు గ్యారంటీ సిద్దం చేసుకోవాలని అన్నారు.రైస్ డెలివరీకి సంబంధిం చి గోదాముల సమస్య పరిష్కారం కోసం నూతన గోదాముల నిర్మా ణం చేపట్టామని అన్నారు. రైస్ మిల్లులకు ఉన్న వివిధ సమస్యల సంబంధించి దరఖాస్తులు అందిస్తే ప్రభుత్వానికి నివేదించడం జరుగు తుందని అన్నారు.సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్య క్షులు బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి సీజన్ 1,70,000 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుందని, ఇక్కడ గోదాముల ప్లేస్ సరిపోయేంత లేదని అన్నారు. గోడౌన్ సమ స్య వల్ల దూర ప్రాంతాలకు బియ్యం డెలివరి సమయంలో రవాణా ఖర్చులు అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సర ఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, మిల్లర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత రాయల్ ఎన్ ఫీల్డ్ సైలెన్సర్లను అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**రాయల్ ఎన్ ఫీల్డ్ సైలెన్సర్లు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 20 (నినాదం):** నిజామాబాద్ జిల్లాలో నిషేధిత రాయల్ ఎన్ ఫీల్డ్ సైలెన్సర్లను విక్రయిస్తున్న ఆటో మోబైల్ యజమాని అరెస్టు చేసి సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. గురువారం పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నిషేధిత రాయల్ ఎన్ఫీల్డ్ సైలెన్సర్లు అమ్ముతున్నారు.. వాటిని బిగిస్తున్నారు.. అనే నమ్మదగిన సమాచారం మేరకు నాలుగు చోట్ల సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా లోహియా ఆటోమొబైల్స్, విజయలక్ష్మి ఆటోమొబైల్ సర్వీస్ సెంటర్, శివ శంకర్ ఆటోమొబైల్స్, శ్రీ లక్ష్మీనరసింహ ఆటోమొబైల్స్ అండ్ కన్సల్టెంట్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పోలీస్ శాఖ సిటీ యాక్ట్ నిషేధ ఆజ్ఞలను ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా హానికర అధిక శబ్దాలు వచ్చే రాయల్ ఎన్ఫీల్డ్ సైలెన్సర్లను అమ్ముతున్న శ్రీ లక్ష్మీనరసింహ ఆటోమొబైల్ అండ్ కన్సల్టెంట్లలో మొత్తం 08 కొత్త సైలెన్సర్లు అందులో అవి 01) షాట్ పంజా-1 02) ఇండోర్ సైలెన్సర్-7 జప్తు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సెకండ్ హ్యాండ్ సైలెన్సర్లు అమ్ముతున్నటువంటి విజయలక్ష్మి ఆటోమొబైల్స్ అండ్ సర్వీస్ సెంటర్ లలో మొత్తం 10 నిషేధిత రాయల్ ఎన్ఫీల్డ్ సైలెన్సర్లు అదేవిధంగా శివశంకర్ ఆటోమొబైల్స్ లో (11) సెకండ్ హ్యాండ్ నిషేధిత సైలెన్సర్లు జప్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు. నిషేధిత సైలెన్సర్లను అమ్మిన.. బిగించిన.. వినియోగించిన కేసుల నమోదు..నిషేధిత సైలెన్సర్లు అయినటువంటి నిషేదిత పంజాబ్ టైపు సైలెన్సర్లు, షార్ట్ పంజా, ఇండోర్ సైలెన్సర్లను అమ్మిన ఆటో మొబైల్ యజమానులకు, బిగించిన మెకానిక్ లకు, నడిపిన వాహనదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హెచ్చరించారు. నిషేధిత సైలెన్సర్లను పట్టుకున్న నిజామాబాద్ నాల్గవ టౌన్ ఎస్ హెచ్ఓ సతీష్, ఎస్ఐ శ్రీకాంత్ లను సిపి అభినందించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఏసిపి రాజా వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# 23 ఏండ్లుగా రైతన్న సేవలోనే..

**కొత్తగూడెం పీఏసీఎస్ సొసైటీ చైర్మన్‌గా మండె విశిష్ట సేవలు**

**నిత్యం లాభాల బాట... అనునిత్యం రైతన్నల సంక్షేమ పూతోట..**

**మండె వీరహనుమంతరావు సేవలకు దక్కిన గౌరవం..**

**సహకార యూనియన్ ఆధ్వర్యంలో సన్మానం.. ప్రశంసాపత్రం అందజేత**




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్20(నినాదం):** తెలంగాణ సహకార సంఘం యూనియన్ హైదరాబాద్ వారి అధ్వర్యంలో నవంబర్ 14 నుండి నవంబర్ 20వ తారీకు వరకు నిర్వహిస్తున్న అఖిలభారత 72వ సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా 2005 సంవత్సరం నుండి నేటివరకు అనగా గత 23 సంవత్స రముల నుండి సెవలు అందింస్తూన్నందుకు గాను, మండె వీరహను మంతరావును ఘనంగా సత్కరించింది, ప్రశంసా పత్రం అందజేశా రు. కొత్తగూడెం సంఘాన్ని సుమారు రూ.2 కోట్ల లాభాలతో నడిపించడమే కాకుండా, కొత్తగూడెం సంఘంనకు సుజాతనగర్ నందు 300 టన్నుల సామర్ధ్యంగా గోదాం నిర్మించటం, రామవరం నందు సుమారు 20 కుంటల సొంత స్థలం ఏర్పాటు చేసుకొవటం, కొత్తగూడెం సంఘం ద్వారా మండె వీరహనుమంతరావు అధ్యక్షతన సుమారు రూ.2 కోట్ల విలువైన ఎరువులను ప్రతి సంవత్సరం రైతులకు అందించడంతో పాటు సబ్సిడి పై విత్తనాలు అందిస్తున్నారు. రైతు పండించిన వరి, మొక్కజొన్న, కందులు మొదలగు పంటలను కూడా ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ నిరంతరం రైతులకు సేవ చేస్తున్ సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు సేవలను గుర్తిస్తూ సహకార యూనియాన్ వారు ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం అందజేసారు.ఈ కార్యక్రమానికి మేనేజింగ్ డైరెక్టర్ అన్నపూర్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా నల్గొండ డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస రెడ్డి, ఎన్.ఏ.ఎఫ్.సి.బి వైస్ చైర్మెన్, కరీంనగర్ డిసిసిబి చైర్మెన్ కొండూరు రవీందర్ రావు, పలు సంఘాల చైర్మెన్ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన ఐఎంఏ నూతన కార్యవర్గం



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 20 (నినాదం):** నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని ఐఎంఏ నూతన కార్యవర్గం గురువారం మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించారు. ఈ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదాని, రోగులను కాపాడే సందర్భంలో డాక్టర్లు ఎంతో కృషి చేస్తారన్నారు. దేవుడు తర్వాత డాక్టర్లను దేవుడుగా కొలుస్తారని, అంత పవిత్రమైన వైద్యవృత్తి అని ఎమ్మెల్యే అన్నారు. సన్మాన కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ విశాల్, డాక్టర్ రాజేంద్రప్రసాద్,డాక్టర్ రవీందర్ రెడ్డి డాక్టర్ జీవన్ రావు, డాక్టర్ రమేశ్వర్ ఉన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

**3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణ**






**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 20 (నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి అధి కారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసి సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సన్న ద్ధత, ఓటర్ జాబితా తయారీపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధి కారులతో ఆమె సమీక్ష నిర్వహిం చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోనుంచి పోలీస్ కమిష నర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలో పంచా యతీ ఎన్నికలను నిర్వహించేం దుకు నిర్ణయం తీసు కున్నందున, జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తే, ప్రతి విడతలో ఏ మండలాల్లో పోలింగ్ జరగాల నేది జిల్లా వారీగా ప్రణాళికలు అం దించాలని సూచించారు. పంచాయతీల తుది ఓటర్ జాబితాలకు సంబంధించి వచ్చిన అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించాలని. ప్రతి గ్రామానికి సంబంధించిన పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా లను సమయానికి ప్రచురించేలా అధికారులు చర్యలు తీసుకోవా లని ఆమె ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సీసీ)ను కచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ సిద్ధంగా ఉండాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచా యతీలు, వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను ఖరారు చేసి చెక్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతీ వర్గ%శీ%ల్లో మహిళ లకు 50 శాతం రిజర్వేషన్ తప్ప నిసరిగా అమలు కావాల్సి ఉంటుం దని సూచించారుఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతి అధికారి ఆశాలత, జెడ్పీ డిప్యూటీ సీఈఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికా రులు విజయలక్ష్మి, రాంబాబు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెటింగ్ పేరిట మోసం చేసిన నిందితుల అరెస్ట్

**మోసపూరిత ప్రకటనలకు ప్రజలు ఆకర్షితులు కాకూడదు**

**పోలీస్ కమిషనర్ సాయిచైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 20 (నినాదం):** మల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్ సిస్టం ఐన బియంబి కంపెనీ పేరుతో 22 మందిని మోసం చేసిన నిందితులను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. తోకల బక్కన్న అనే వ్యక్తి స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన దరఖాస్తు ప్రకారం.. అక్టోబర్ 13న నగరంలోని కోటగల్లీలోని కెనరా బ్యాంకు పక్కకు ఉన్నటువంటి బిఎంబి కంపెనీ చూసి అక్కడికి వెళ్ళగా నిందితుడైన చంద్రశేఖర ప్రసాద్ పిలువగా అతనిని కలిసి అతని ద్వారా మల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్ సిస్టం అయినటువంటి బియంబి కంపెనీ గురించి తెలుసుకొవడం జరిగింది.అది ఇంగ్లాండు దేశంకు చెందినదని దాంట్లో పెట్టుబడి పెట్టి కంపెనీ యాడ్స్ కి రేటింగ్ ఇవ్వడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చని అలాగే వివిధ రకాలైన గృహ ఉపకరణాలు, సెల్ ఫోన్లు కూడా పొందవచ్చునని నమ్మించాడు. మోసపూరిత మాటల ద్వారా నమ్మించగా నిందితుడైన చంద్రశేఖర ప్రసాద్ యొక్క మాటలు నమ్మి నిందితుడు పంపిన లింకు ద్వారా తన ఫోన్లో బియంబి కంపెనీకి సంబంధించిన ఆప్ ను ఇన్స్టాల్ చేసుకుని అందులో జాయిన్ అయ్యాడు. సుమారు రూ 84,398 రూపాయలను వేరువేరు లెవెల్స్ లలో విడుదల వారీగా నిందితుడు ఫోన్లో పంపినటువంటి లింకుల ద్వారా కంపెనీ యాప్ నందు ఫోన్పే ద్వారా నిందితుడు పంపినటువంటి లింకులలో పెట్టుబడి పెట్టాడు. అధిక రాబడి, కమీషన్ కు ఆశపడి మాయ మాటలకు ఆకర్షితుడై తన రక్తసంబంధీకుల తరపున ,తనకు తెలిసిన వారి తరపున కూడా కొంత మొత్తంలో నగదును కంపెనీ ఆప్ యందు పెట్టుబడి పెట్టించాడు.అతని కంపెనీ వాలెట్ అకౌంట్ యందు జమ అయినటువంటి ఫేక్ ఎమౌంటును విత్ డ్రా చేయడానికి ప్రయత్నించగా అమౌంట్ విత్ డ్రా కాలేదని తాను మోసపోయానని తెలుసుకొని?పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయలేదని అన్నారు. నిందితుడు ఈ విధంగా సుమారు 22 మందిని మోసం చేసినట్లు తెలిసింది. ఇట్టి బిఎంబి కంపెనీ పెట్టుబడులు పెట్టి సుమారు 750 మంది వరకు మోసపోయినట్లుగా తెలిసినది. బాధితులు ఇట్టి బిఎంబి కంపెనీ యందు పెట్టుబడి పెట్టినటువంటి డబ్బుల విలువ సుమారు కోటి నుండి కోటిన్నర వరకు కలదు. ప్రస్తుతం ఇట్టి బియంబీ కంపెనీకి చెందినటువంటి యాప్ పనిచేయటం లేదు. కంపెనీ పంపిన లింకులన్నీ కూడా చైనా బేస్డ్ లింకులని ఆ లింకుల ద్వారా పంపినటువంటి కోటి నుండి కోటినర రూపాయలు చైనా బేస్డ్ లింకులకు డైవర్ట్ అయినట్లు సమాచారం కలదు తెలిపారు.కావున ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా ఎవ్వరు కూడా ఇలాంటి మోసపూరితమైనటువంటి మల్టీ లెవెలింగ్ మార్కెటింగ్ చైన్ సిస్టం యందు తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో లాభాలను పొందాలని ఉద్దేశంతో పెట్టుబడులు పెట్టకూడదు మోసపోకూడదన్నారు. ఇలాంటివి ఎరవేసి మభ్యపెట్టి మోసపూరిత మాటలు చెప్పి ఆకర్షణ చేసేటువంటి వ్యక్తుల గురించి తమ ఏరియాలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు.

## కోటగల్లి పాఠశాలలో బాలల ఉత్సవాలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 20 (నినాదం):** అంతర్జాతీయ బాలోత్సవాల సందర్భంగా సాధన సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్ బాలికల హైస్కూల్ కోటగల్లి అక్సెస్ టు జస్టిస్ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాధన సంస్థ నగర కోఆర్డినేటర్ మధుసూదన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల కార్మికులు లేని, బాల్యవివాహాలు లేని, బాలల అక్రమ రవాణా లేని నిజామాబాద్ జిల్లాగా రాష్ట్రంగా దేశంగా రూపుదిద్దుదామన్నారు. అనంతరం . ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సాధన సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నను రాజకీయంగా ఎదుర్కోలేకనే..
# కక్ష సాధింపు చర్యలు

- **కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్**



**కొత్తగూడెం, నవంబర్20(నినాదం):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేకనే కేసుల పేరుతో కక్ష సాధింపు చర్యలకు పాల్లడుతున్నారని కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా దామోదర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎలాంటి అవినీతి జరగని ఫార్ములా ఈ కార్ రేస్ లో విచారణకు ఏసీబీ అనుమతి ఇస్తూ గవర్నర్ అనుమతి తెలపడంతో కాంగ్రెస్, బిజేపీలు బీఆర్ఎస్ పార్టీ పై కలిసి కుట్రలు చేస్తున్నాయనేది తేటతెల్లమవుతోందన్నారు. బీఆర్ఎస్ ను కట్టడి చేయడానికి కేటీఆర్ ని ఎదుర్కోవడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని, ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్లో ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేఖత వచ్చినపుడు, ఎలక్షన్ లు వచ్చినపుడు ఇలాంటి కేసుల అంశాన్ని తెరపైకి తెచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని అన్నారు. రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్ పై విచారణ పేరుతొ కొండను తవ్వి ఎలుకను పట్టలేకపోయారని, ఇప్పుడు మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు కక్ష పూరిత రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపిందని విమర్శించారు. అందులో భాగంగానే విచారణ పేరిట కేటీఆర్ ను ఇబ్బంది పెట్టాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు, ఫార్ములా ఈ కార్ రేస్ తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి పెంచారని, రాజకీయంగా ఎదుర్కోలేక ఫాల్తు కేసులతో పబ్బం గడుపుకునే పరిస్థితి కాంగ్రెస్ చేస్తోందని మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్ అన్నారు.

# పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలి







**డీపీఆర్ఓ గౌస్**

**గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డీపీఆర్ఓ**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 20 (నినాదం):** పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొ ల్పాలని డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ అన్నారు జిల్లా కేంద్ర గ్రంథాలయం లో గురువారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్ర మంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల మన వ్యక్తిత్వం పెరుగుతుందని, చిన్నతనం నుంచే పిల్లల్లో పుస్తక పఠనం అలవాటు పెంచాలని అన్నారు. పుస్తకాలు జ్ఞాన ధనాగారాలని, పుస్తకాలు లభించే గ్రంథాలయాలను సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయంలో ఉద్యోగార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు ఏర్పాటు చేశామని, అందుబాటు లో ఉన్న సమయాన్ని సద్విని యోగం చేసుకుంటూ, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని విద్యార్థు లకు సూచించారు. పుస్తకాలు మనసుకు దివిటిలని, భవిష్యత్ తరాలు జ్ఞానం వైపు నడవాలంటే ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలు గా నిలవాలని డిపిఆర్వో తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భం గా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థు లకు ఈ సందర్భంగా బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కటుకోజ్వల రమేష్ రచించిన మరో గ్రంథాలయ ఉద్యమం కవితను డిపిఆర్వో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కరుణ కుమారి, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెవిఎస్ఎల్ఎన్. రాజు, కార్యదర్శి ఎం.డి. ఇమామ్, ఉద్యోగులు జె. భాస్కర్, సిహెచ్. శ్రీనివాస్, వి. అఖిల్, ఎం. రోహిత్, ఎస్. లలిత కుమారి, కె. విజయకుమారి, బి. నాగలక్ష్మి, ఎం. సుమలత, కె. రవిబాబు, బి. బాబు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**తాడేపల్లి మండలంలో ధాన్యం సేకరణపై ఆరా**

**క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో చర్చించిన మంత్రి నాదెండ్ల మనోహర్**





**గుంటూరు, నవంబర్20(నినాదం):** తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. ధాన్యం అమ్మిన కేవలం 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, పాతూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. 17శాతం లోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని... దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతుల వద్ద నుండి ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తామని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.రైతులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రాతూరు గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిర్రావూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల పడ్డ ఇబ్బందులను తెలుసుకొని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల రైతు సహాయ కేంద్రాలు ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాక, రైతుల ఖాతాల్లో మూడు గంటల్లోనే నగదు జమ చేస్తున్నామన్నారు. 4 వేల కోట్లు దాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉందన్నారు. 17 శాతం నుండి 24 శాతం వరకు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వినతి చేస్తామన్నారు. రైతుకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వ సూచనల మేరకు ముందుకు వెళ్తామని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షం ఉంటుందని ఆయన తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, బస్తా 1792 రూపాయలకు కొనుగోలు చేయనున్నామన్నారు. 20369, 20389 రకం దాన్యం రైతుల నుండి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, సివిల్ సప్లై ఎండి తులసి, తాడేపల్లి తహసిల్దార్ డి సీతారామయ్య, జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిలు మావద్ద లేరు

**హైకోర్టుకు తెలిపిన పోలీసులు**

**అమరావతి, నవంబర్20(నినాదం):** మావోయిస్టు నాయకులు దేవజీ, మల్లా రాజిరెడ్డి కోర్టులో హాజరు పర్చాల్సిందిగా కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో పిటిషనర్లు చేసిన అభ్యర్థనపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విచారణలో భాగంగా, దేవజీ, మల్లా రాజిరెడ్డి తమ అదుపులో లేరని పోలీసులు హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నాయి. అలాగే, అరెస్ట్ చేసిన మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ఎదుట నియమిత విధానంలోనే హాజరుపర్చినట్లు కూడా పోలీసులు వివరణ ఇచ్చారు. అయితే, మావోయిస్టు నేతలు తమ అదుపులో ఉన్నారని పోలీసులు ముందుగా ప్రెస్ స్టేట్మెంట్ రిలీజ్ చేశారని పిటిషనర్ వాదించారు. దీనిపై స్పందించిన పిటిషనర్ తరఫు న్యాయవాది, ఆ ప్రెస్ స్టేట్మెంట్‌ను కోర్టు ముందు సమర్పిస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, మావోయిస్టులు పోలీసుల ఆధీనంలోనే ఉన్నారని నిరూపించే ఆధారాలను సమర్పించాలని పిటిషనర్లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణను శుక్రవారం నాటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## ఆపరేషన్ సంభవ్ సక్సెస్

**ఇది ఇకముందూ కొనసాగుతుంది**

**రంపచోడవరంలో ఎన్‌కౌంటర్ ప్రాంతంలో పర్యటన**

**స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన డిజిపి**

**రంపచోడవరం, నవంబర్20(నినాదం):** ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు. కాగా.. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల అనంతరం ఆయా జిల్లాల కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

**48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం**



**అమరావతి, నవంబర్20(నినాదం):** నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రాబోయే 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశాలు ఉండడంతో ఆంధ్రప్రదేశ్‌కు తుపాను ప్రమాదం పొంచి ఉందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడి పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ వాయుగుండంగా బలపడే అవకాశంముందని పేర్కొన్నారు. కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా రాబోయే 24 గంటల్లో ప్రకాశం, బాపట్ల,కృష్ణా, తిరుపతి, చిత్తూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడవచ్చని తెలిపారు. శని, ఆదివారాల్లో ఓ మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించారు. అల్లూరి జిల్లా జి.మాడుగులలో4.6 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. ముంచంగిపట్టులో 5.8, చింతపల్లిలో 6.8, డుంబ్రిగూడలో 7.8 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## సిబిఐ కోర్టుకు.. హాజరైన జగన్

**వ్యక్తిగత హాజరుతో పూర్తయిన లాంఛనం**

**జగన్ రాకతో అభిమానుల హల్‌చల్**



**హైదరాబాద్, నవంబర్20(నినాదం):** అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ కోర్టుకు హాజరుకానున్న నేపథ్యంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద వైకాపా కార్యకర్తలు హల్‌చల్ చేశారు. కొందరు రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు. ఎయిర్ పోర్టు లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారితో వాగ్వాదానికి దిగారు. మరోవైపు సీబీఐ కోర్టు వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు.

## కుప్పం ప్రజలకు అండగా ఉంటా..





**స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ**

**రెండ్రోజుల పర్యటనలో నారా భువనేశ్వరి**

**కుప్పం, నవంబర్20(నినాదం):** కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నారా భువనేశ్వరిని కలిశారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను పంపిణీ చేశారు.అనంతరం డీకే పల్లి వద్ద కృష్ణా జలాలకు ఆమె జలహారతి ఇచ్చారు. అంతకు ముందు గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు చీర సారె అందించడం తన పూర్వజన్మ సుకృతమని ఆమె పేర్కొన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు. కుప్పంలో నారా భువనేశ్వరి నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. అందుకోసం బుధవారం ఆమె కుప్పం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కుప్పం, శాంతిపురం, గుడిపల్లి, రామకుప్పం మండలాల్లో నారా భువనేశ్వరి పర్యటించనున్నారు.

## నకిలీ సంస్థలకు విరాళాలు ఇవ్వొద్దు

**టిటిడి ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు**

**తిరుమల, నవంబర్20(నినాదం):** భక్తులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ విరాళం ఇవ్వవద్దని టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు విజ్ఞప్తి చేశారు. గ్లోబల్ హిందు హెరిటేజ్ ఫౌండేషన్,షేవ్ టెంపుల్స్ డాట్ ఆర్గనైజేషన్ పేర్లతో వ్యవహరిస్తున్న కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ మోసపూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. నవంబర్ 29న తిరుమల, తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆరోపించారు.



అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇవ్వకుండా, వారి వలలో పడకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## తిరుపతి చేరుకున్న రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం





**తిరుచానూరులో పద్మావతి అమ్మవారి దర్శనం**

**నేడు శ్రీవారిని దర్శించుకోనున్న ముర్ము**

**తిరుమల, నవంబర్20(నినాదం):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరు లో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

## కోర్టుకు వెళ్లేందుకు ఇంత హంగామానా?

- **జగన్ తీరుపై మండిపడ్డ టిడిపి నేత బుద్దా వెంకన్న**

**అమరావతి, నవంబర్20(నినాదం):** కోర్టుకు వెళ్తూ పెళ్లి పీటలు ఎక్కే వాడిలా బిల్డప్ ఇస్తూ జగన్ కోర్టు బోనులోకి వెళ్లారంటూ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు సిగ్గు శరం ఉందో లేదో అర్థం కావడం లేదని మండిపడ్డారు. 12 ఏళ్లుగా బెయిల్ మీద ఉండి రాష్ట్రాన్ని రాక్షస పాలనతో విధ్వంసం చేశారని విమర్శించారు. ఈమేరకు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మరోసారి ధ్వజమెత్తారు. బిహార్ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పేదలకు సేవ చేసే నాయకులు వెళ్లారని... జగన్ తప్పులు చేశారు కాబట్టి కోర్టులో ఉన్నారని.. ఇదే దేవుడి స్క్రిప్ట్ అని అన్నారు. 2020లో సీఎంగా నాంపల్లి కోర్టులో హాజరు అయ్యారని.. ఈరోజు పులివెందుల ఎమ్మెల్యేగా హాజరు కావడం నిజమైన స్క్రిప్ట్ అంటూ దుయ్యబట్టారు. ఇప్పటివరకు న్యాయస్థానాలకు



రాకుండా కుంటి సాకులతో వాయిదాలు వేయించారని మండిపడ్డారు. ప్రజల కోసం వచ్చినట్లు రూట్ మ్యాప్‌లు ఇచ్చి కోర్టుకు వెళ్లడం హాస్యాస్పదమన్నారు. కోర్టుకు వచ్చే టైమ్ కూడా జగనే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. న్యాయవ్యవస్థనూ జగన్ అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. జగన్‌లా చంద్రబాబు ఎప్పుడూ అవినీతి కేసులుపై జైలుకు వెళ్లలేదన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే 110 దేశాల్లో ఆయన కోసం ఆందోళనలు చేశారని... అదీ బాబు ట్రాక్ అంటూ చెప్పుకొచ్చారు. జగన్ సీఎంగా ఉన్నా, ప్రతిపక్షంగా ఉన్నా, ఎమ్మెల్యేగా ఉన్నా ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ లాంటి వ్యక్తులు బెయిల్ మీద ఉండటం ప్రమాదకరమని.. తన మాటను సుమోటోగా తీసుకుని జగన్‌కు బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేవుడిపై నమ్మకం ఉంటే జగన్ చేసిన తప్పులు ఒప్పుకుని జైలుకు వెళ్లాలన్నారు. కోర్టుల వద్ద కేరింతల సంస్కృతి ఎక్కడా చూడలేదని తెలిపారు. న్యాయ వ్యవస్థనూ భయభ్రాంతులకు గురిచేసే కుట్ర ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్ కులమతాల మధ్య చిచ్చు పెట్టి విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు మత ఘర్షణలు చేయించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిది... ఇప్పుడు అదే మాదిరిగా జగన్ వ్యవహరిస్తున్నారంటూ బుద్దా వెంకన్న విరుచుకుపడ్డారు.

## జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి సహించలేకపోతున్నారు


**మాజీ మంత్రి అంబటి రాంబాబు**



**తాడేపల్లి, నవంబర్20 (నినాదం):** వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడకు వెళ్లినా జనం తండోపతండాలుగా వచ్చే విషయం మరోసారి నిరూపితమైందన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. దీన్ని చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్ సహించలేకపోతున్నారన్నారు. వైఎస్ జగన్ హైదరాబాద్ పర్యటనతో చంద్రబాబుకు కడుపు మంట ప్రారంభమైందన్నారు అంబటి. చంద్రబాబు, లోకేష్ ఏడుపులే వైఎస్ జగన్‌కు దీవెనలన్నారు. జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి సహించలేకపోతుండటంతో ఎల్లో మీడియా సైతం దుష్ప్రచారం చేపట్టిందని మండిపడ్డారు. తెలంగాణలో తమ పార్టీ లేదని, అయినా సరే జనం పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు. దీని మీద కూడా ఎల్లో మీడియా విష ప్రచారం చేసిందన్నారు. జగన్‌కు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉందని, ఆ సెక్యూరిటీ ఉన్నవారు షెడ్యూల్ ఇవ్వడం అనేది సహజంగా జరుగుతుందని స్పష్టం చేశారు అంబటి.'

## శబరిమలలో ఏపీ యాత్రికుల బస్సు ప్రమాదం..





- **11 మందికి గాయాలు**

**పథనంతిట్ట, నవంబర్20(నినాదం):** ఆంధ్రప్రదేశ్ నుంచి శబరిమలకు వెళ్తున్న యాత్రికుల బస్సు కేరళలోని మావత్తుపుళ సమీపంలోని త్రికలత్తూర్ వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 11 మంది అయ్యప్ప భక్తులు గాయపడినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఏపీ నుంచి శ్రీదుర్గా ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేటు బస్సులో ఇద్దరు చిన్నారులు సహా.. 33 మంది అయ్యప్ప భక్తులు శబరిమలకు బయలుదేరారు. వీరి బస్సు గురువారం తెల్లవారుజామున త్రికలత్తూర్‌లోని ఎంసీ రోడ్డు మీదుగా వెళ్తుండగా.. అటుగా వేగంగా దూసుకువచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో పాలక్కాడ్‌కు చెందిన లారీ డ్రైవర్ రెమీ, బస్సు డ్రైవర్ గౌతమ్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బస్సు ముందు వైపు సీట్లలో కూర్చున్న అయ్యప్ప భక్తులు బాలాజీ, వెంకటేశ్, మోహన్ బాబు, గోవింద్, చంద్రారెడ్డి, శ్రీనివాసులు, ఉమాపతి, ఉదయ్‌కుమార్, దీపికలకు స్వల్ప గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను అలువాలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు వివరించారు. యాత్రికులంతా ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారని వెల్లడించారు.

**తప్పిన పెను ప్రమాదం**

లారీ బస్సును వేగంగా ఢీకొనడంతో.. బస్సు డ్రైవర్ నియంత్రణను కోల్పోయి, పక్కనే ఉన్న హైటెన్షన్ విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టారు. దాంతో విద్యుత్తు స్తంభం సగానికి విరిగిపోయింది. ఆ సమయంలో అటుగా వెళ్లిన స్థానికులు వెంటనే పోలీసులు, విద్యుత్తు శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో.. అధికారులు వెంటనే విద్యుత్తు సరఫరాను నిలిపివేశారు. ఈ ఘటనతో ఉదయం వరకు ఆ మార్గంలో తీవ్ర ట్రాఫిక్ జామ్ నెలకొంది. పోలీసులు గురువారం ఉదయం క్రేన్ సాయంతో లారీని రోడ్డు నుంచి తొలగించి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## లొంగిపోతే ప్రభుత్వ పక్షాన సాయం

**నక్సల్స్ జనజీవన స్రవంతిలోకి రావాలి**

**డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**




**రంపచోడవరం, నవంబర్20 (నినాదం):** లొంగిపోయిన నక్సల్స్‌కు అన్ని విధాలా ప్రభుత్వ సహకారం ఉంటుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. చాలామంది ఇప్పటికే లొంగిపోయారని, మిగతావారు సైతం లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టులు లేని రాష్ట్రంగా చేయడమే పోలీసుల లక్ష్యమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన స్థలాన్ని ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా మావోయిస్టుల ఏరివేత కొనసాగుతుందని, ఆరు నెలలుగా రాష్ట్రంలో మావోయిస్టుల కోసం సంభవ్ ఆపరేషన్ పేరిట గాలింపు చర్యలు ముమ్మరం చేశామని, అందులో భాగంగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, టెక్ శంకర్‌తో పాటు దళాలకు చెందిన 13 మంది హతమయ్యారని, 50 మందిని అరెస్టు చేశామని వివరించారు. ఇప్పటికైన మావోయిస్టుల్లో మిగిలిన వారు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలువాలని సూచించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతూనే ఉంటుందని వెల్లడించారు. మావోయిస్టు రహిత రాష్ట్రంగా చేయాలనే లక్ష్యంతో, శాంతి భద్రతలు కాపాడేందుకు ఏపీ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

# రాజకీయమంటే హంగామా చేయడమా !

సంపాదకీయం

రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయి. నేరచరిత్ర ఉన్నవారు కూడా హంగామా చేస్తున్నారు. కోర్టులో కేసుకు హాజరు కావడం కోసం హంగామా చేయడం దారుణం కాక మరోటి కాదు. దానికోసం పోలీసులు హైరానా పడడం, భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. వీరికోసం ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ సిబ్బంది సమయాన్ని, శక్తిని వృధా చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన జగన్ యధావిధిగా తన మార్క్ హంగామాతో వచ్చారు. పదినిముషాల పాటు కోర్టులో హాజరు కావడానికి మందీబార్బలంతో రావడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం, ఆయన గారి కోసం పోలీసులు నానా హడావిడి చేయడం, రక్షణ కోసం అంటూ జనాన్ని రోడ్డుమీది నుంచి తరిమెయ్యడం లాంటివి చూశాం. గరువారం హైదరాబాద్‌లో జగన్ చేసిన హంగామా చూశాక ఇలాంటి నేతలను ఎన్నకుందుకు ప్రజలు సిగ్గుపడాలి. మన ఓట్లతో వీరు ఊరేగడమేంటని ఆలోచన చేయాలి. జగన్ ఎన్నికయ్యాక ఇప్పటి వరకు అసెంబ్లీకి రావడం లేదు. అలాగే ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే వస్తానని మొండి కేశారు. ఇక విశాఖ వచ్చినా, గుంటూరుకు వెళ్లినా ఇదే రకంగా హంగామా చేశారు. ఆయన ర్యాలీగా వచ్చే తోవలో ప్రాణాలు పోగ్గొట్టుకుంటే మాకేంది అన్న రీతిలో జగన్ అహంకారంగా సాగుతున్నారు. ఇకపోతే గతంలో కెటిఆర్ కూడా ఒకటి రెండు సందర్భాల్లో ఇలాగే చేశారు. ఇ`కార్ రేసులో విచారణకు వచ్చిన ప్పుడు, మరో సందర్భంలో ఇలా చేశారు. భారీ కాన్వాయ్‌లతో రావడం, హంగామా చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. కోర్టులు ఆంక్షలు విధిస్తే తప్ప వీరు ర్యాలీలు ఆపేలా లేరు. కనీసం కోర్టుకు విచారణకోసం వచ్చే సందర్భంలో అయినా కోర్టులే ఆంక్షలు విధిస్తే మంచిందని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారంలో ఉండగా అడ్డదిడ్డంగా సంపాదించడం, ప్రజలను పురుగుల్లా చూడడం, ఓట్ల కోసం దండాలు పెట్టడం, పీఠమెక్కగానే హంగామాలు చేయడం భారత రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ప్రజలే దీనిగురించి ఆలోచించాలి. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరం పెట్టాలి. అధికారంలో ఉంటే తమంత గొప్పవారు లేరని భావించడం,అధికారం పోయాక, అధికారంలో ఉన్నవారిని విమర్శించడం ఇప్పుడు కొత్త తరం రాజకీయాలు చూస్తున్నాం. ప్రత్యర్థులను వేధించడమే అధికారం పరమావధి అన్నట్టుగా తెలుగునాట రాజకీయాలను మార్చిన ఘనత కేసీఆర్, జగన్‌రెడ్డిలకు దక్కింది. ఓటుకునోటు కేసులో పట్టుకుని జైలులో వేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడాన్ని కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్,హరీష్ రావులు ఒంటికాలి మీద లేస్తున్నారు. అసభ్యంగా వాడు, వీడు అని సంబోధిస్తున్నారు. జగన్ కూడా అప్పుడే ఎపిలో అంతా అయిపోయిందన్న భావనలో మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం దారుణంగా ఉందని రంకెలు వేస్తున్నారు. ఇలాంటి జగన్,కేసీఆర్‌లనే ప్రజలు మట్టికరిపించారని మరచి మాట్లాడుతున్నారు. ఇకపోతే ఏం జరుగుతుందో తెలుసుకోకుండా అటు జగన్, ఇటు కెటిఆర్ అర్జంటుగా గద్దెమీద ఊర్చోవాలన్న తొందరలో ఏదిపడితే అది మాట్లాడేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరు పడితే వాళ్లు, ఏదిపడితే అది వాగుతున్నారు. తమచేతిలో సోషల్ మీడియా ఉందన్న గర్వంతో ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వీరిద్దరూ సోషల్ మీడియాపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. బలమైన సోషల్ మీడియా సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటే ఎన్నికల్లో గెలిచిపోవచ్చునని, అలా లేనందునే గత ఎన్నికల్లో ఓడిపోయా మని కేటీఆర్ గతంలో ఓ సందర్భంలో అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన సోషల్ మీడియా సైన్యం ఉండి కూడా గత ఎన్నికల్లో ఓటమిని తప్పించుకోలేదు. తాను చేసిందంతా ప్రజల మంచికోసమే అన్న భ్రమలో బటన్ నొక్కుతూ పోయారు. ఇప్పుడేమో ర్యాలీలు, హంగామాలతో మళ్లీ తన ప్రతాపం చాటుతున్నారు. ప్రజల్ని తక్కువ అంచనా వేయడం వల్లే తాము ఓడిపోయామని ఈ రెండు పార్టీల వాళ్లు ఇంకా గుర్తిచడం లేదు. తాము అధికారంలో ఉంటే అంతా సవ్యంగా ఉందని, ఇతరులు అధికారంలో ఉంటే సర్వనాశనం అయిపోతోందని ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్ భావిస్తున్నారు. కెసిఆర్ ఉన్నప్పుడే తెలంగాణ బాగుండేదని, ఇప్పుడు ప్రమాదంలో పడిరదని కెటిఆర్ నిరంతరంగా ప్రచారం చేయించు కుంటున్నారు. జగన్ అనుయాయులు కూడా ఇదే తరహాలో మీడియా సమావేశాలు పెట్టివాపోతున్నారు. మధ్యలో తెలంగాణ సెంటిమెంట్‌తో బిఆర్‌ఎస్ నేతలు మళ్లీ తమ రాజకీయ పాచికలు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత కూడా కొంత కాలంపాటు ఇదే సెంటిమెంట్‌ను రగిలించి బీఆర్‌ఎస్ రాజకీయంగా లాభపడిరది. అధికారం పోవడంతో ఈ ఇద్దరు నేతలు సొంత మీడియాలో అసత్య కథనాలు, అబద్దాలను ప్రచారం చేసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎవరేమిటో తెలుసు. అందుకే జూబ్లీహిల్స్‌లో బిఆర్‌ఎస్ బోల్తాపడిరది. బిజెపి కూడా అతిగా ఊహించుకుని బొక్కబోర్లా పడిరది. ఇవన్నీ ఒక ఎత్తయితే హంగామా రాజకీయాలను రాజకీయ పార్టీల నేతలు మానుకోవాలి. ప్రజలను పరామర్శించ డానికి హంగామా అవసరం లేదు. కోర్టుకు హాజరయినప్పుడు కూడా మందీమార్బలంతో ర్యాలీలు అవసరం లేదు. ఈ విషయాలు అన్ని పార్టీలకు అవసరం. అధికారంలో ఉన్నా, లేకపోయిన పార్టీలు ఈ సూత్రాన్ని పాటించాలి. తమ బలప్రదర్శన కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దు. తమను ఆదరించి అక్కున చేర్చుకున్న వాళ్లే ఎన్నికల్లో ఎందుకు తిరస్కరించారో ఓడిన ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. గుణపాఠం నేర్చుకోవాలి. ఓడిపోతే ఎదుటి పార్టీ వారిపై నెపం నెట్టి తప్పించుకోవడం రాజకీయ లక్షణం కాదని గుర్తించాలి. తెలంగాణలో తమకు తిరుగులేదని భావించిన బీఆర్‌ఎస్‌కు ఈ దుస్థితి ఎందుకు ఏర్పడిరదో, ఎపిలో బటన్లు నొక్కినా ఎందుకు ప్రజలు తిరస్కరించారో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకొంటేనే ఈ రెండు పార్టీలకు మనుగడ ఉంటుంది.అహంకారపూరిత పోకడలను సమాజం హర్షించదని ప్రతి రాజకీయ నేతా గుర్తించాలి.

# తెలంగాణలో గిరిజనులు_ వారి జీవన విధానాలు

**:ఏదేశ అభివృద్ధి అయినా ముందుగా ప్రభావం చూపేది ఆ ప్రాంతపు జనాభా మీదనే. ప్రభుత్వం అమలు చేసే అన్ని పథకాలు లేదా కార్యక్రమాలు అన్ని జనాభా ప్రాతిపదిక మీదనే ఆధారపడి ఉంటాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా మూడు కోట్ల 50 లక్షల 36వేల 74 గా ఉంది. ఇది దేశ జనాభాలో 12వ స్థానంలో ఉంది. ఇందులో పురుష జనాభా 50.30 శాతం. స్త్రీ జనాభా 49.70% గా ఉంది.**

2001 జనాభా గణన ప్రకారం గిరిజనుల జనాభా 8.87 నమోదు కాగా అవి 2011 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్ తెగల జనాభా 2011లో 9.08% పెరిగింది. 2011లో జనాభా లెక్కల ప్రకారం 25.18%తో ఖమ్మం జిల్లాలో అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో ఒకటి పాయింట్ రెండు నాలుగు శాతంతో అతి తక్కువగా నమోదయింది. 1991లో షెడ్యూలు తెగల జనాభా ఖమ్మం జిల్లాలో 7.1% లో ఉంటే వరంగల్ నల్గొండ అదిలాబాద్ తర్వాత స్థానంలో నిలిచాయి. 2001లో తెలంగాణలో షెడ్యూల్ తెగలు జనాభా మొత్తం 8.87 గా ఉంది. ఖమ్మం ఆదిలాబాద్ వరంగల్ నల్గొండ జిల్లాలో ఎక్కువగా నమోదయింది. ఎస్టీ జనాభా కనీస నిష్పత్తి హైదరాబాదులో 0.9 కనబడుతుంది. తర్వాత స్థానంలో కరీంనగర్లో నమోదు కాగా మహబూబ్నగర్ నిజామాబాద్ మెదక్ రంగారెడ్డి జిల్లాలో సగటు జనాభా నమోదయింది. 2011లో తెలంగాణ మొత్తం షెడ్యూలు తెగల జనాభా 32 లక్షల. రాష్ట్ర జనాభాలో ఇది 9.34%. ఖమ్మం జిల్లాలో షెడ్యూల్ తెగల జనాభా అత్యధిక సంఖ్యలో ఉంది. అది జిల్లా జనాభా మొత్తంలో 27.37%. తర్వాత స్థానంలో అదిలాబాద్ వరంగల్ నల్గొండ మహబూబ్నగర్ నిజామాబాద్ ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలో తక్కువ నమోదు కాక కరీంనగర్ రంగారెడ్డి మెదక్ జిల్లాలో తర్వాత స్థానంలో ఉన్నాయి.

గిరిజన జనాభా: 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో గిరిజన జనాభా 32 86,928 ఇది రాష్ట్ర జనాభాలో 9.33 శాతంగా ఉంది. జిల్లాల వారీగా 2011 జనాభా లెక్కల ప్రకారం ఖమ్మం జిల్లాలో 23.4% ఎక్కువ జనాభా గలదు. తర్వాత స్థానంలో అదిలాబాద్ 15.8%తో వరంగల్ 16.14% నల్గొండ 11.99 శాతంతో జనాభా విస్తరించి ఉంది. మొత్తం 35 గిరిజన తెగలు పరంగా చూసినట్లయితే లంబాడీలు రెండు లక్షల 46వేల 117 జనాభాతో రాష్ట్రంలో 65.45% ప్రథమ స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత స్థానంలో కోయవారు నాలుగు లక్షల 86 వేల 391 జనాభాతో కలదు. గోండులు నాయక్ పోడ్లు 9.51% కాగా ఎరకల తెగవారు 4.61 శాతం పొలం జాతి వారు నాలుగు మూడు శాతం గలరు. సుగాలి బంజారా లంబాడీలు అత్యధికంగా వరంగల్ జిల్లాలో ఉన్నారు. తర్వాత స్థానంలో నల్గొండ మహబూబ్నగర్లో కలరు. జనాభాలో అగ్రస్థానంలో 3.85 లక్షల జనాభాతో జిల్లా ఉండగా రెండవ స్థానంలో వరంగల్ జిల్లా ఉంది. అదిలాబాద్ 23,325 జనాభాతో మూడో స్థానంలో ఉంది గోల్డ్ నాయక్ కోడ్లు జనాభాలో అదిలాబాద్ 230000 జనాభాతో ప్రథమ స్థానంలో ఉండగా ఖమ్మం 26,200 జనాభాతో రెండవ స్థానంలో ఉంది. నిజామాబాద్ మనోస్థానంలో ఉంది. కోలములు



అత్యధికంగా అదిలాబాద్ జిల్లాలో ఉన్నారు. ఎరుకల జనాభాపరంగా అత్యధికంగా వీరు మహబూబ్నగర్ జిల్లాలో ఉన్నారు. ఆ తర్వాత స్థానంలో వరంగల్ నల్గొండ జిల్లాలు కలవు. సుగాలీలు లంబాడి తెగవారు అన్ని షెడ్యూలు తెగల వారిలో చాలా డామినేటింగ్ కమ్యూనిటీగా కొనసాగుతున్నారు.

గిరిజనులు వారి జీవన విధానం: తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో గిరిజన తెగలైన కొండారెడ్డి, లంబాడి, ఎరుకల, కోయ జనాభా అధికంగా నివసిస్తున్నారు. వీరి జనాభా 7, 65 565 మంది జనాభా ఉన్నారు. వీరి ప్రధాన వృత్తి పండ్ల పెంపకం వ్యవసాయము మరియు చేపల వేట.2. గిరిజనులు ఎక్కువగా ఉన్న జిల్లా వరంగల్. ఈ వరంగల్ జిల్లాలో ప్రధానంగా కోయలు లంబాడీలు ఎరకలు నివసిస్తున్నారు. వీరి జనాభా ఎక్కువగా ఉంది. వీరి ప్రధాన వృత్తి వ్యవసాయము మరియు కూలి పనులు.3. అదిలాబాద్ జిల్లాలో గోల్డ్ కోలం తోటి సుగాలి ప్రధాని బెల్ తదితర గిరిజన జాతులు ఉన్నాయి. వీరి జనాభా 4 లక్షల 66,168 జనాభాతో ఉండగా వీరి ప్రధాన వృత్తి వ్యవసాయం బుట్టలు అల్లడం కూలి పనులు మరియు అడవి ఉత్పత్తులను సేకరించడం.4. తర్వాత స్థానంలో మహబూబ్నగర్ జిల్లా ఈ జిల్లాలో ఎక్కువగా చెంచులు లంబాడీలు నివసిస్తున్నారు. వీరి జనాభా 3 లక్షల 46వేల 67 వీరి ప్రధాన వృత్తి ఆహార సేకరణ వేటాడడం అడవి ఉత్పత్తులను సేకరించి మరియు కూలీ పనులకు పోవడం. అదేవిధంగా మైదాన ప్రాంతంలో కూడా ఎక్కువ గిరిజనులు నివసిస్తున్నారు. మైదాన ప్రాంతాలలో నివసించే వీరు ఎక్కువగా సుగాలీలు లంబాడీలు యానాదులు ఎరుకలు మరియు చెంచు తెగ.

ప్రాచీన తెగలు: కొన్ని తెగలను లేబర్ కమిషన్ గిరిజనులలో అత్యంత వెనుకబడిన వారినిగా గుర్తించింది వీరిని ప్రత్యేకంగా అత్యంత పేదవారుగా గుర్తించారు. వీరు ఎక్కువగా సమూహంగా గాని విడివిడిగాగానే ఉంటారు. వీరి జనాభా తగ్గుతూ వస్తున్నది .వీరిలో అత్యధికంగా నిరక్షరాస్యులు వ్యవసాయతల కార్యకలాపాలపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరిలో ప్రధానంగా కులంలు, చెంచులు ,తోటి కొండారెడ్డి జాతులు ముఖ్యమైనవి.

ప్రభుత్వ చర్యలు: తెలంగాణలో గిరిజనులు వారి జీవన విధానంతో మిళితమై అభివృద్ధిలో ఇప్పుడిప్పుడే ప్రభుత్వాలు వీరి కొరకు ప్రత్యేక పథకాలు తీసుకురావడంతో అభివృద్ధిలో ముందు అడుగు వేస్తున్నారు. వీరి అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు మొదలు పెడుతున్నాయి. తెలంగాణలో గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం అనేకమైనటువంటి గిరిజన అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతుంది. వారి జీవన విధానాన్ని మెరుగుపరచడం కోసం ట్రైబల్ డెవలప్మెంట్ కమిటీలను ఏర్పాటు చేసింది వారికోసం ప్రత్యేకమైన పాఠశాలలను తెరిచి వారి అభివృద్ధి కొరకు ట్రైబల్ సొసైటీలను ఏర్పరిచింది. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా గిరిజనుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను రూపొందించి అమలుపరుస్తూ ఉంది. ఈ విధంగా తెలంగాణ ప్రభుత్వము అనేక పథకాలతో గిరిజనుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ ఉంది.

**పందిరి: శ్రీనివాసులు.**
**ఎంఏ (జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజే ( జర్నలిజం) పి జి డి సి జె ( జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ**



# స్వతంత్ర భారత తొలి సందేశం

## మూడు అణాల బిళ్ళలో ముద్రిత గౌరవం




భారత సార్వభౌమత్వపు మొదటి ముద్ర... చారిత్రక తపాలా బిళ్ళ

1947 నవంబర్ 21... స్వతంత్ర భారత దేశపు మొట్ట మొదటి తపాలా బిళ్ళ విడుదలయిన దినం 1947లో భారతదేశం బ్రిటీష్ పాలన సంకెళ్లను తెంచుకొని స్వతంత్ర దేశంగా అవతరించిన క్షణం దేశ చరిత్రలో ఒక మహత్తర మైలురాయి. ఈ స్వాతంత్ర్య భావాన్ని ప్రపంచానికి తెలిపే తొలి అధికారిక చిహ్నం 1947 నవంబర్ 21న విడుదలైన స్వతంత్ర భారత దేశపు మొదటి తపాలా బిళ్ళ. కేవలం మూడున్నర అణాల విలువ మాత్రమే ఉన్న ఈ చిన్న కాగితపు బిళ్ళ, స్వతంత్ర భారత్ తొలి శ్వాసను ముద్రించిన చారిత్రక నిధిగా నిలిచింది. స్వాతంత్ర్య ఉద్యమంలో లక్షలాది మంది ప్రాణ త్యాగాలు, పోరాటాలు, దేశభక్తి జ్వాలలు భారత దేశాన్ని కొలమానం లేని మార్పులకు నడిపించాయి. అటువంటి సమయంలో కొత్త దేశం స్వయం గౌరవాన్ని ప్రతిబింబించే అధికారిక చిహ్నాలను రూపొందించడం, వాటిని ప్రపంచానికి తెలియ జేయడం అత్యంత ప్రధానమైన పని. అందుచేత స్వతంత్ర భారతం మొదటగా ప్రకటించిన చిహ్నాలలో తపాలా బిళ్ళ ముఖ్యమైనది కావడం యాదృచ్ఛికం కాదు; అది సార్వభౌమ దేశం తన కొత్త యుగాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మొదటి సాక్ష్యం. బ్రిటీష్ పాలనలో దేశంలో వినియోగంలో ఉన్న బిళ్ళలన్నీ బ్రిటీష్ చక్రవర్తుల చిత్రాలు, రాజ చిహ్నాలు, సామ్రాజ్య ప్రతీకలతో నిండిపోయి భారత దేశపు స్వరూపాన్ని మరుగున పడేలా చేశాయి. అటువంటి కాలం ముగిసిన వెంటనే స్వదేశీ చిహ్నాలతో కూడిన బిళ్ళను విడుదల చేయాలనే నిర్ణయం భారతదేశం యొక్క ఆత్మాభిమానాన్ని, స్వాతంత్ర్యానంతర దిశను స్పష్టంగా ప్రపంచానికి చూపించింది. అశోక స్తంభంపై నిలిచిన నాలుగు సింహాలలో మూడు మాత్రమే ముందుకు కనిపించే ప్రతిరూపం, క్రింద ధర్మచక్రం, 'INDIA' అనే పదనామం——ఈ మూడు అంశాలు ఈ తపాలా బిళ్ళను భారతీయ నాగరికత, ధర్మపరమైన విలువలు, శక్తి, నీతి, ప్రజాస్వామ్య ఆశయాలు, సార్వభౌమ అధికారం అన్నింటినీ ప్రతిబింబించే ప్రతీకగా నిలబెట్టాయి. స్వాతంత్ర్యం అనంతరం కొత్త ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే ఈ డిజైన్‌ను తుది రూపమిచ్చి, సాంకేతిక పరిశీలనలు పూర్తిచేసి, న్యూఢిల్లీ నేషనల్ ప్రెస్‌లో ముద్రణ నిర్వహించడం దేశ పరిపాలనా సామర్థ్యానికి తొలి పరీక్షగా నిలిచింది. ఈ చిన్న బిళ్ళ తయారీ వెనుక ఉన్న క్రమశిక్షణ, సమయ పాలన, ఆత్మ గౌరవం, దేశీయత——ఇవి అన్నీ భారత పరిపాలన యొక్క కొత్త దిశను సూచించాయి. బిళ్ళ విడుదలైన రోజే దేశవ్యాప్తంగా ఉన్న తపాలా కేంద్రాల వద్ద ప్రజలు పెద్ద క్యూలు కట్టి వాటిని కొనుగోలు చేయడం స్వతంత్రతపై ఉన్న ప్రజాభిమానాన్ని సూచించింది. ఇది కేవలం బిళ్ళ కాదని, కొత్త దేశం తొలి ఊపిరి, తొలి అధికారిక గుర్తు అని భావించి వేలాది మంది ప్రజలు వినియోగించకుండా జ్ఞాపకంగా భద్రపరిచారు. తద్వారా ఆ రోజున విడుదలైన ఫస్ట్ డే కవర్లు నేడు భారత ఫిలాటెలిక్ చరిత్రలో అత్యంత విలువైన సంపదగా నిలిచాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫిలాటెలిక్ పరిశోధకులు ఈ బిళ్ళను కేవలం పోస్టల్ అంశంగా కాకుండా, స్వతంత్ర భారతం ఆవిర్భావాన్ని ముద్రించిన సాక్ష్య పత్రంగా పరిగణిస్తున్నారు. ఈ బిళ్ళలో ప్రతిఫలించిన అశోక చక్రం తరువాత భారత జాతీయ పతాకంలో, అధికారిక ప్రభుత్వ చిహ్నాల్లో, పార్లమెంట్ పత్రికలలో, న్యాయ వ్యవస్థ ముద్రల్లో కీలక చిహ్నంగా స్థిరపడటం ఈ బిళ్ళ చరిత్రాత్మకతకు మరింత బలం చేకూర్చింది. నేడు అసలు 1947 తపాలా బిళ్ళను కనుగొనడం చాలా కష్టసాధ్యం. దొరికినా ఫిలాటెలిక్ వేలాలలో లక్షల్లో అమ్ముడవుతుంది. అయితే దాని విలువ దాని ఆర్థిక ధరలో లేదు; స్వతంత్ర భారత తొలి క్షణాన్ని, కొత్త యుగాన్ని, సార్వభౌమ దేశ భావజాలాన్ని ప్రతిబింబించే చిహ్నంగా నిలిచిన చారిత్రక మహత్తులో ఉంది. 1947 నవంబర్ 21న విడుదలైన మూడున్నర అణాల ఈ బిళ్ళ భారత స్వాతంత్ర్యానికి ముద్ర, కొత్త దేశ ఆవిర్భావానికి తొలి గుర్తు, ప్రపంచానికి భారత ప్రకటించిన తొలి అధికారిక పరిచయం. ఈ బిళ్ళలో భారత ఆత్మగౌరవం చిరస్థాయిగా ముద్రించబడి ఉంది.

# అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ శిల

## - అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా గుర్తింపు
## - రోవర్ పంపిన చిత్రాలపై మరిన్ని పరిశోధనలు

**న్యూయార్క్, నినాదం:**

అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ రాయిని గుర్తించింది. ఈ రాయి మార్స్ సహజ, భౌగోళిక నిర్మాణంతో పూర్తిగా భిన్నంగా కనిపిస్తున్నది. శాస్త్రవేత్తలు 80 సెంటీమీటర్ల పొడవున్న ఈ రాయికి 'ఫిప్సాక్స్‌లా' అని నామకరణం చేశారు. ప్రస్తుతానికి ఈ రాయిని ఎలియన్ రాక్‌గా పేర్కొంటున్నారు. ఈ రాయిని సెప్టెంబర్ 19న గుర్తించారు. నాసా పెర్సెవరెన్స్ రోవర్ పంపిన ఈ రాయిని చూసి నాసా శాస్త్రవేత్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రోవర్ జెజెరో క్రేటర్ సమీపంలోని వెర్నోడెన్ ప్రాంతంలోని రాళ్లపై అధ్యయనం జరుపుతున్నది. రోవర్ మాస్ట్‌క్యామ్`జెడ్ కెమెరా ఈ రాయిని గుర్తించి ఫొటో తీసింది. ఈ ఫొటోను నాసా బ్లాగ్ పోస్ట్‌లో షేర్ చేసింది. ఫిప్సాక్స్‌లా మరో సౌర వ్యవస్థకు చెందింది కావొచ్చునని తెలిపింది.ఈ రాయి చిన్న డెస్క్‌ను పోలి ఉంటుందని పరిశోధకులు పేర్కొంటున్నారు. మరో సిద్ధాంతం ఏంటంటో ఇది ఉల్కాపాతం ఫలితంగా కూడా వచ్చి ఉండవచ్చని పేర్కొంటున్నారు. క్యూరియాసిటీ రోవర్ 2014లో రెండు మీటర్ల వెడల్పు లెబనాన్ ఉల్కను, 2023లో కాకో ఉల్కను గుర్తించింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు జెజెరో క్రేటర్‌లో ఇలాంటి లోహాలను గుర్తించాలని ఆశించారు. ఈ రాక్‌ను నాసా పరిశోధకుల బృందం గతవారంలో నిశితంగా పరిశీలించింది. రాయి ఆకారం, పరిమాణం, చుట్టుపక్కల ప్రాంతాల్లోని రాళ్లతో పోలిస్తే భిన్నంగా ఉందని పేర్కొంది. పెర్సెవరెన్స్ రోవర్ సూపర్‌క్యామ్ లేజర్, స్పెక్ట్రోమీటర్లతో చేసిన విశ్లేషణలో ఈ రాయిలో ఐరన్, నికెల్ మూలకాలు ఎక్కువ సాంద్రతతో ఉన్నట్లుగా గుర్తించారు. అంగారకుడి ఉపరితలంపై ఇలాంటి మూలకాలు చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహశకలాల కేంద్ర భాగాల్లో ఏర్పడే ఐరన్`నికెల్ ఉల్కలలో అధికంగా ఉంటాయి. ఈ క్రమంలో మరో సౌర వ్యవస్థ నుంచి మార్స్‌పైకి వచ్చి ఉండవచ్చని నాసా అంచనా వేస్తున్నది.



# సోషల్ మీడియా చర్చలో ఎగ్‌ఫ్రీజింగ్


**ముందే దాచుకున్న అండాలతో ఎప్పుడైన గర్భం ఉపాసనా కామినేని పోస్ట్‌తో ఇప్పుడు సర్వత్రా ఆసక్తి**

**హైదరాబాద్, నినాదం:**

టాలీవుడ్ నటుడు రామ్ చరణ్ భార్య ఉపాసన కామినేని కొణిదల. ఇటీవల ఐఐటీ హైదరాబాద్ ఈవెంట్‌లో ఎగ్ ఫ్రీజింగ్‌పై చేసిన వ్యాఖ్యలు వివాదం సృష్టించాయి. అలాగే ఇప్పుడు ఎగ్ ఫ్రీజ్‌పై చర్చలు మొదలయ్యాయి. దీనిపై సర్వత్రా ఆసక్తి కూడా కనిపిస్తోంది. ఇదో రకంగా మంచిదే. కొత్త అంశాలను నవదంపతులు తెలుసుకునే అవకాశం రావడంతో సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఇక వివరాల్లోకి వెళితే...ఈ వివాదం నేపథ్యంలో ఉపాసన మళ్లీ స్పందించారు. ఎక్స్ అకౌంట్‌లో తన వ్యాఖ్యలను సమర్థిస్తూ ఓ పోస్టు చేశారు. కెరీర్‌పై దృష్టి పెట్టే మహిళలు.. తమ ఎగ్స్‌ను ఫ్రీజ్ చేసుకోవాలని, ఆ తర్వాత తమకు నచ్చిన సమయంలో గర్భాన్ని దాల్చాలని ఉపాసన సలహా ఇచ్చారు. ఆ సలహాపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. డాక్టర్లు, ఇన్‌ఫ్లూయన్సెర్లు, సోషల్ మీడియా యూజర్లు ఉపాసన వ్యాఖ్యలను తొలుత తప్పుపట్టారు. ఆ వ్యాఖ్యల పట్ల స్పష్టత కావాలని కొందరు ఆన్‌లైన్‌లో ఆమెను అడిగారు. ఈ నేపథ్యంలో ఉపాసన మళ్లీ ఎగ్ ఫ్రీజింగ్ గురించి స్పందించారు. అండాల సంరక్షణపై ఆరోగ్యకరమైన చర్చ జరుగుతున్నట్లు ఆమె చెప్పారు. తన వ్యాఖ్యలు ప్రజల్లో చర్చకు దారితీయడం సంతోషకరమని అన్నారు. ప్రజల స్పందన గౌరవిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎగ్ ఫ్రీజింగ్ వల్ల కలిగే లాభనష్టాల గురించి ఆమె వెల్లడిరచారు. తన వ్యక్తిగత అనుభవాలను ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. పెళ్లి, ఫలదీకరణ గురించి ఆమె తన పోస్టులో రాశారు. తనకు 27 ఏళ్ల వయసులో పెళ్లి జరిగిందని, తన ఇష్టపూర్వకంగా జరిగిందని, 29 ఏళ్ల వయసులో వ్యక్తిగత, ఆరోగ్య కారణాల దృష్ట్యా తన అండాలను ఫ్రీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని, 36 ఏళ్ల వయసులో తనకు తొలి సంతానం కలిగిందని, 39 ఏళ్ల వయసులో కవల పిల్లలకు జన్మనివ్వనున్నట్లు ఉపాసన తన పోస్టులో తెలిపారు. పెళ్లి, కెరీర్ మధ్య పోటీ సహజమే అని, కానీ నిండు జీవితంలో అవి రెండు ముఖ్యమే అని, అయితే నేను ఆ రెండిరటికి టైం ఫిక్స్ చేసుకున్నానని, తన హక్కును తాను వినియోగించుకున్నట్లు ఉపాసన పేర్కొన్నారు. మర్యాదపూర్వకంగా స్పందిస్తున్న తన ఫాలోవర్లకు ఉపాసన థ్యాంక్స్ చెప్పింది. ఉద్యోగ సంస్థలు మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన కెరీర్ కౌన్సిలింగ్‌లో మాట్లాడుతూ.. మహిళలకు అతిపెద్ద బీమా తమ అండాలను ఫ్రీజ్ చేసుకోవడమే అని ఆమె అన్నారు. ఎందుకంటే ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి, ఎప్పుడు పిల్లలను కనాలన్న అంశాలపై నిర్ణయం తీసుకోవడం సులువు అవుతుందన్నారు. ఆర్థికంగా బలోపేతం అయిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేయవచ్చు అని ఆమె అన్నారు. ఎంత మంది పెళ్లి చేసుకోవాలని విద్యార్థులను ఉపాసన ప్రశ్న అడిగిన సమయంలో.. అమ్మాయిల కన్నా అబ్బాయిలే ఎక్కువ మంది చేతులు లేపారు. దీనిపై ఉపాసన స్పందిస్తూ.. ఇది ప్రగతిశీల భారత్‌కు నిదర్శనమన్నారు. ఉపాసన చేసిన ఆ సూచన వల్ల ఆన్‌లైన్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. తన సలహా జీవసంబంధమైన పరిమితులకు భిన్నంగా ఉన్నట్లు కొందరు విమర్శకులు పేర్కొన్నారు. ఫెర్టిలిటీ చికిత్స సులువైన అంశం కాదన్నారు. ఐవీఎఫ్, ఎగ్ ఫ్రీజింగ్ వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఓ ప్రముఖ గైనకాలజిస్ట్ స్పందిస్తూ .. బ్యాంకుల్లో కోట్లు ఉన్నవాళ్లు ఎగ్ ఫ్రీజింగ్ గురించి



సలహా ఇవ్వడం సులువే అన్నారు. ఐవీఎఫ్ చికిత్సకు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. ఎగ్ ఫ్రీజింగ్ కోసం ప్రతి ఏడాది లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు. ఒక్క సిట్టింగ్ కూడా ఖర్చు చేయలేని మహిళలు ఉన్నట్లు తెలిపారు. ఒకవేళ అండాలను ఫ్రీజ్ చేసినా.. అవి చివరకు విజయవంతంగా గర్భం దాల్చేం అవకాశం ఉంటుందో లేదో చెప్పలేమని మరో గైనిక్ డాక్టర్ అన్నారు.




# ఫ్యాటీ లివర్‌కు పవర్ పంచ్

మనం తినే ఆహారం మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి మనం ఏం తింటున్నామనేదాన్ని బట్టి మన ఆరోగ్యం ఉంటుంది. ఈ మధ్య కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్ల కారణంగా అనేక మంది అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు.వీటిలో ఫ్యాటీ లివర్ కూడా ఒకటి.. ఇటీవల కాలంలో చాలా మంది ఈ సమస్య భారీన పడుతున్నారు. వృద్ధుల నుండి చిన్నవారి వరకు ప్రతి ఒక్కరు ఈ వ్యాధికి ప్రభావితం అవుతున్నారు. అయితే మన రోజువారి ఆహారంలో విటమిన్ ఈ కలిగిన ఆహారం చేర్చుకోవడం ద్వారా ఈ సమస్యకు చెక్‌పెట్టవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

విటమిన్ ఈ ఎందుకు ముఖ్యమైనది?

ఆహారంలో తగినంత విటమిన్ తీసుకునే వారికి కాలేయ వ్యాధి, మరి కొన్ని జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. డాక్టర్ సల్హాబ్ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా కాలేయ సమస్యతో బాధపడేవారిలో చాలా మంది ఈ ఫ్యాటీ లివర్ సమస్యనే ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. ఇదే ప్రతి సంవత్సరం అత్యధిక కాలేయ మార్పిడికి కారణమవుతుందని ఆయన తెలిపారు. అయితే, విటమిన్ %జు% అధికంగా ఉండే ఆహారాన్ని మన రోజువారి ఆహరంలో చేర్చుకోవడం వల్ల ఈ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆయన చెబుతున్నారు.

ఆహారం వర్సెస్ సప్లిమెంట్స్

విటమిన్ ఈను సప్లిమెంట్స్ కంటే.. సహజ వనరుల ద్వారా పొందడమే ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే వైద్యుడిని సంప్రదించకుండా విటమిన్ %జు% సప్లిమెంట్లను తీసుకోవడం వల్ల దుష్ప్రభావాలను ఎదుర్కోవలసి ఉంటుందని.. కాబట్టి ఈ సప్లిమెంట్స్ వాడే ముందు కచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. అందుకే సప్లిమెంట్ కన్నా.. విటమిన్ ఈని ఆహారం ద్వారా పొందడం సురక్షితమైన మార్గమని చెబుతున్నారు.

విటమిన్ ఈ పుష్కలంగా ఉండే ఆహారాలు

గింజలు, విత్తనాలు: బాదం, హాజెల్ నట్స్, వేరుశెనగలు, పొద్దుతిరుగుడు విత్తనాలు, గుమ్మడికాయ గింజలు, పైన్ గింజలు

నూనె: ఆలివ్ నూనె

ఆకు కూరలు: పాలకూర, స్విస్ చార్డ్, కాలే, కొల్లార్డ్ గ్రీన్స్, ఆవాలు గ్రీన్స్

పండ్లు: అవకాడో, కివి, మామిడి, బ్లాక్‌బెర్రీ, బొప్పాయి, ఎర్ర బెల్ పెప్పర్

చేప: సాల్మన్ మరియు ట్రౌట్

డాక్టర్ సల్హాబ్ ప్రతిరోజూ ఆహారం ద్వారా సుమారు 15 మి.గ్రా. విటమిన్ %జు% తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఇది ఆరోగ్యకరమైన కాలేయాన్ని నిర్వహించడమే కాకుండా శరీరం యొక్క సహజ

## ఉదయాన్నే ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..?



ఆధునిక ప్రపంచంలో గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో గుండెను జాగ్రత్తగా కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవడం ముఖ్యం.. మీరు హార్ట్ బ్లాక్ గురించి వినే ఉంటారు. గుండెలో బ్లాక్ ఉన్నప్పుడు, అది గుండెపోటుకు దారితీస్తుంది. హార్ట్ బ్లాక్ సాధారణంగా మూడు దశల్లో సంభవిస్తుంది. మొదటి దశలో, ఇది పెద్దగా సమస్యను కలిగించదు. అయితే, అది మూడవ దశకు చేరుకున్నప్పుడు, గుండె కొట్టుకోవడం ఆగిపోవచ్చు. దీని అర్థం ఏంటంటే.. ఆ వ్యక్తి చనిపోయే అవకాశం వంద రేట్లు పెరుగుతుంది. గుండె కింది గదులకు విద్యుత్ సంకేతాలు సరిగ్గా చేరనప్పుడు హార్ట్ బ్లాక్ ఏర్పడుతుంది. గుండెలో బ్లాక్ ఏర్పడినప్పుడు, మనకు అనేక రకాల సంకేతాలు అందుతాయి. చివరికి, ఇది గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్‌కు దారితీస్తుంది.

**శ్వాస సమస్యలు:** కొంతమందికి తరచుగా శ్వాస సమస్యలు ఎదురవుతాయి. శ్వాస తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. కారణం ఏమిటో ఊహించే బదులు, వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

**మూర్ఛపోవడం:** తరచుగా మూర్ఛపోవడం కూడా గుండెలో అడ్డంకికి సంకేతం కావచ్చు. ఇది కొన్నిసార్లు గుండెపోటు సమయంలో జరుగుతుంది. గుండెపోటు సమయంలో, హృదయ స్పందన రేటు చాలా వేగంగా ఉంటుంది.

**ఛాతీ నొప్పి:** గుండెలో అడ్డంకులు ఉంటే ఛాతీ నొప్పి వస్తుంది. ఛాతీ నొప్పి వచ్చినప్పుడు, మనం సాధారణంగా గ్యాస్, అసిడిటీ వంటి ఇంటి నివారణలతో చికిత్స చేయడానికి ప్రయత్నిస్తాము.

# దాల్చిన చెక్కతో షుగర్ కంట్రోల్..!

శతాబ్దాలుగా భారతీయ వంటకాలు, ఆయుర్వేదం రెండింటిలోనూ ఉపయోగించబడు తున్న దాల్చిన చెక్క ఉపయోగాలు తప్పక తెలుసుకోవాలి. ముఖ్యంగా ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీటిని తీసుకోవడం వల్ల బోలెడన్నీ బెనిఫిట్స్ ఉన్నాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కేవలం 15 రోజులు దాల్చిన చెక్క నీటిని తాగితే చాలు మీ ఆరోగ్యాన్ని లోపలి నుండి మార్చే ఐదు అద్భుతాలను గమనిస్తారు. దీనిని తయారు చేయడం కూడా చాలా సులభం. ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల కలిగే 5 అద్భుతమైన ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం...

**త్వరగా బరువు తగ్గుతారు:**
దాల్చిన చెక్క నీరు సహజమైన కొవ్వును కరిగించేది. ఇది మీ శరీరంలో జీవక్రియను పెంచుతుంది. జీవక్రియ వేగవంతం అయినప్పుడు, నిల్వ ఉన్న కొవ్వు కరగడం ప్రారంభమవుతుంది. ఇది బొడ్డు కొవ్వును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది.



**రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది:**
మీరు ప్రీ-డయాబెటిక్ లేదా చక్కెర సమస్యలు కలిగి ఉంటే ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. దాల్చిన చెక్క ఇన్సులిన్ లాగా పనిచేస్తుంది. మీ రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది:**
దాల్చిన చెక్క శరీరంలో "చెడు" కొలెస్ట్రాల్ , ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉంది . కొలెస్ట్రాల్ మంచి స్థితిలో ఉన్నప్పుడు, గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని దూరం చేస్తుంది.

**జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది:**
మీరు తరచుగా గ్యాస్, మలబద్ధకం లేదా ఆమ్లత్వంతో బాధపడుతుంటే దాల్చిన చెక్క నీరు తాగడం మర్చిపోవద్దు. ఇది కడుపు ఆరోగ్యానికి అద్భుతమైనది. ఇది ప్రేగులను శుభ్రపరుస్తుంది. ఉదయం మీ కడుపు ఖాళీ చేయడాన్ని సులభతరం చేస్తుంది. కడుపు సంబంధిత ఇతర సమస్యలను తగ్గిస్తుంది.

**రోగనిరోధక శక్తి, చర్మానికి ప్రయోజనం:**
దాల్చిన చెక్కలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ శరీరాన్ని లోపలి నుండి బలోపేతం చేస్తాయి. వ్యాధితో పోరాడటానికి మీ రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. మీ శరీరం లోపలి నుండి శుభ్రపరచబడినప్పుడు, దాని ప్రభావాలు మీ చర్మంపై కూడా కనిపిస్తాయి. ఇది సహజమైన మెరుపును ఇస్తుంది.

**దాల్చిన చెక్క నీటిని ఎలా తయారు చేయాలి:**
ఒక గ్లాసు నీళ్ళు తీసుకుని, అందులో అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడి లేదా 1 అంగుళం దాల్చిన చెక్క వేసి, రాత్రంతా నానబెట్టి, ఉదయం ఆ నీటిని కొద్దిగా వేడి చేసి, ఖాళీ కడుపుతో తాగేయాలి.

## ఈ పండ్లతో జ్యూస్ అమృతమే..!



**ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..**

**ఎముకల కోసం:** ఎముకల ఆరోగ్యానికి పియర్ పండ్లు చాలా మంచిది. జ్యూస్ రూపంలో తీసుకోవటం వల్ల దీనిలోని కాల్షియం సమృద్ధిగా లభిస్తుం ది. కాల్షియం ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.తరచూ పియర్ పండ్లు, జ్యూస్ తీసుకోవటం వల్ల ఎముకలు బలంగా మారుతాయి.

**రక్తహీనతకు:** పియర్ పండ్లు ఐరన్‌కు మంచి మూలం. హిమోగ్లోబిన్ లోపం ఉన్నవారు పియర్ పండ్లు, జ్యూస్ రూపంలో తీసుకోవటం వల్ల రక్తహీనతను దూరం చేసుకోవచ్చు. పియర్ ఫ్రూట్ లో పొటాషియం అధికంగా ఉండడం వల్ల రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ పుష్కలంగా ఉండడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

**ఊబకాయం కోసం:** ప్రస్తుత రోజుల్లో ఊబకాయం ఒక తీవ్రమైన సమస్యగా మారింది. మీరు అధిక బరువు గురించి ఆందోళన చెందుతుంటే మీ ఆహారంలో పియర్ పండ్లను చేర్చుకోండి. ఈ పండ్లలోని పోషకాలు బరువు తగ్గడానికి సహాయపడతాయి.

**జీర్ణక్రియకు:** పియర్ పండ్లను ఫైబర్ కు మంచి వనరుగా పరిగణిస్తారు. వీటిని పండుగా లేదంటే జ్యూస్‌గా తీసుకున్నా కూడా జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. జీర్ణ సమస్యలతో బాధపడేవారికి బేరి పండ్లు తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

**డయాబెటిస్ కోసం:** డయాబెటిక్ రోగులకు పియర్ పండ్లు తినడం ప్రయోజనకరం. వీటిలో ఫైబర్, యాంటీ-డయాబెటిక్ లక్షణాలు ఉంటాయి. ఇవి డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే క్యాన్సర్‌ను కూడా దూరంగా ఉంచడంలో ఈ పండులోని పోషకాలు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.




### గుడ్ న్యూస్.. మళ్లీ తగ్గిన

# బంగారం, వెండి ధరలు

### హైదరాబాద్, విజయవాడలో తులం ఎంతుందంటే..



భారీగా పెరిగిన బంగారం ధరలు క్రమంగా దిగివస్తున్నాయి.. ఏకంగా లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెట్టిన ధరలు.. ఆ తర్వాత 10 వేల వరకు తగ్గాయి.. ఈ క్రమంలోనే..మళ్లీ తగ్గినట్లే తగ్గి.. పెరిగాయి.. అయితే.. వారం నుంచి అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గుతుండటంతో.. దేశీయంగా కూడా గోల్డ్ ధరలు తగ్గుతున్నాయి.. గత వారం రోజుల్లోనే.. బంగారం పది గ్రాములపై రూ.5 వేల వరకు ధర తగ్గింది.. బుధవారం పెరిగిన బంగారం, వెండి ధరలు.. గురువారం తగ్గాయి.. బంగారం 10 గ్రాములపై రూ.170 వరకు తగ్గగా.. వెండి కిలోపై రూ.3వేల వరకు ధర తగ్గింది. అయితే.. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు..

పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. గురువారం (నవంబర్ 20 2025) ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి.

24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.170 మేర ధర తగ్గి రూ.1,24,690 గా ఉంది.22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములపై రూ.150 మేర ధర తగ్గి రూ.1,14,300 గా ఉంది.వెండి కిలోపై రూ.5వేల మేర ధర తగ్గి రూ.1,65,000 లుగా ఉంది.

తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,24,690 ఉంటే.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.1,14,300 ఉంది.. కిలో వెండి ధర రూ.1,73,000 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,24,690, 22 క్యారెట్ల ధర రూ.1,14,300 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,73,000 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,24,840 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,14,450 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,65,000 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,24,690 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,14,300 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,65,000 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,460 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,15,000 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,73,000 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

### మీ సిబిల్ స్కోర్ తక్కువుందా..

# ఇలా చేస్తే వెంటనే 750 కావడం పక్కా

ఈ రోజుల్లో బ్యాంకు లోన్ లేదా క్రెడిట్ కార్డ్ కావాలంటే క్రెడిట్ స్కోర్ ఎంత ఉందనేదే కీలకం. సాధారణంగా 750 కంటే ఎక్కువ ఉంటే మంచి స్కోరుగా పరిగణిస్తారు.కానీ చాలామందికి స్కోరు 650-660 మధ్యలో ఆగిపోతుంటుంది. ముఖ్యంగా 650 వంటి స్కోరు ఉంటే అది మోడరేట్ రిస్క్ కేటగిరీలోకి వస్తుంది. దీనివల్ల లోన్లు రావడం కష్టమవ్వడమే కాకుండా వచ్చినా ఎక్కువ వడ్డీ రేట్లు పడే ప్రమాదం ఉంది. అయితే కొన్ని చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఈ స్కోరును సులభంగా 700 దాటించవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

**650 స్కోర్ ఉంటే ఏమవుతుంది?**

650 స్కోరు మరీ ప్రమాదకరం కాకపోయినా గొప్ప స్కోరు మాత్రం కాదు. ఈ స్కోరు ఉన్న వారికి బ్యాంకులు వెంటనే లోన్లు ఇవ్వడానికి వెనుకాడుతాయి.

వ్యక్తిగత, ఆటో లోన్లకు ఎక్కువ వడ్డీ రేట్లు వసూలు చేస్తారు.

మంచి ఆఫర్లు ఉన్న ప్రీమియం క్రెడిట్ కార్డులు లభించడం కష్టం.


లోన్ మంజూరు చేసేటప్పుడు బ్యాంకులు చాలా కఠినంగా వ్యవహరిస్తాయి.

దీనిపై క్రెడ్జెనిక్స్ వ్యవస్థాపకుడు రిషబ్ గోయెల్ మాట్లాడుతూ.. "650 స్కోరు అనేది ఒక మోస్త రు రిస్క్‌ను సూచిస్తుంది. కానీ సరైన ఆర్థిక క్రమ శిక్షణతో దీనిని సరిదిద్దుకోవచ్చు. ముఖ్యంగా లోన్ల తిరిగి చెల్లింపులు సకాలంలో చేయడం, క్రెడిట్ వినియోగాన్ని 30శాతం లోపు ఉంచుకో వడం, కొత్త అప్పుల కోసం ఆత్రుత పడకపో వడం వంటివి చేస్తే స్కోరు వేగంగా మెరుగు పడుతుందని సూచించారు.

**క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి 5 మార్గాలు**

మీ స్కోర్ 650 నుండి 750o కి వెళ్లాలంటే ఈ కింద సూచనలు పాటించండి:

గడువులోపు చెల్లింపులు ముఖ్యం




మీరు తీసుకున్న లోన్ ఈఎంఐలు లేదా క్రెడిట్ కార్డ్ బిల్లులను ఒక్క రోజు ఆలస్యం చేసినా స్కోరు దెబ్బతింటుంది. 30 రోజుల ఆలస్యం కూడా భారీ ప్రభావం చూపుతుంది. కాబట్టి ఆటో పే పెట్టుకోవడం ఉత్తమం.

30శాతం రూల్ పాటించండి

మీ క్రెడిట్ కార్డ్ లిమిట్ లక్ష రూపాయలు ఉంటే అందులో 30 వేల రూపాయలకు మించి వాడకూడదు. ఎక్కువ లిమిట్ వాడేస్తుంటే, మీరు అప్పుల మీద ఎక్కువగా ఆధారపడుతున్నారని బ్యాంకులు భావిస్తాయి. అనవసరమైన విలాసాలకు కార్డును వాడకండి.

అప్పుల కోసం వెంపర్లాడొద్దు

తక్కువ సమయంలోనే ఎక్కువ లోన్ల కోసం లేదా క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేయకండి. ఇలా చేస్తే మీ సిబిల్ రిపోర్ట్‌లో హార్డ్ ఎంక్వైరీస్ పెరుగుతాయి. ఇది మీ స్కోరును తాత్కాలికంగా తగ్గిస్తుంది.

రిపోర్ట్ చెక్ చేసుకోండి

ప్రతి మూడు నెలలకోసారి మీ క్రెడిట్ రిపోర్ట్ చెక్ చేసుకోండి. కొన్నిసార్లు మీరు తీర్చేసిన లోన్లు కూడా పెండింగ్‌లో ఉన్నట్లు తప్పుగా చూపించవచ్చు. అలాంటి తప్పులు ఉంటే వెంటనే సంబంధిత బ్యూరోకి ఫిర్యాదు చేసి సరిచేయించుకోండి.

పాత లోన్లే బలం

మీకు పాత క్రెడిట్ కార్డులు లేదా లోన్లు ఉంటే వాటిని సక్రమంగా మేయింటైన్ చేయండి. దీర్ఘకాలిక క్రెడిట్ హిస్టరీ ఉంటే స్కోరు పెరగడానికి అవకాశం ఎక్కువ. ఆర్థిక క్రమశిక్షణ ఉంటే 657 స్కోరును కొన్ని నెలల్లోనే మంచి స్థాయికి తీసుకురావచ్చు. దీనివల్ల భవిష్యత్తులో తక్కువ వడ్డీకే లోన్లు పొందే అవకాశం ఉంటుంది.

### చిరు వ్యాపారులకు గుడ్‌న్యూస్..

### ఎలాంటి పూచికత్తు లేకుండా రూ.90 వేల రుణం!



మీరు మీ స్వంత చిన్న వ్యాపారాన్ని ప్రారంభించాలనుకుంటున్నారా? కానీ నిధుల కొరత కారణంగా ముందుకు సాగలేకపోతున్నారా? ఈ సమాచారం మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు. ఎందుకంటే ఎటువంటి హామీ లేకుండా 90,000 వరకు వ్యాపార రుణాలను అందించే ప్రభుత్వ పథకం గురించి తెలుసుకుందాం. ప్రత్యేక విషయం ఏమిటంటే ఈ మొత్తాన్ని పొందడానికి మీరు పెద్దగా కాగితపు పనులు చేయనవసరం లేదు. డబ్బు మీ ఖాతాకు ఒకే ఒక పత్రంతో బదిలీ చేయబడుతుంది. PM Swanidhi Scheme గురించి తెలుసుకుందాం.

కరోనా మహమ్మారి సమయంలో చిన్న వ్యాపారాలు కలిగిన వ్యక్తులు ఎక్కువగా నష్టపోయారు. వీధి వ్యాపారులు వ్యాపారాలు మూసివేయడంతో వారు ఎక్కువగా ప్రభావితమయ్యారు. ఈ చిన్న వ్యాపారాలకు సహాయం చేయడానికి, మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి స్వానిధి యోజనను ప్రారంభించింది. ఇది వారి వ్యాపారాలను తిరిగి ప్రారంభించడానికి ఆర్థిక సహాయం అందిస్తుంది. గతంలో ఈ ప్రభుత్వ పథకం 80,000 వరకు రుణాలను అందించింది. దీనిని 2025లో 90,000కు పెంచారు. ప్రధానమంత్రి స్వనిధి యోజన పథకం అతి ముఖ్యమైన లక్షణం ఏమిటంటే ప్రభుత్వం ఎటువంటి హామీ లేకుండా రుణాలను అందిస్తుంది. అలాగే స్థిర మొత్తాన్ని మూడు విడతలుగా పంపిణీ చేస్తారు. ప్రభుత్వం రుణ మొత్తాన్ని పెంచడమే కాకుండా దాని పరిమితిని కూడా పెంచిందని గమనించాలి. గత ఆగస్టులో కేంద్ర మంత్రివర్గం ప్రధానమంత్రి స్వనిధి యోజన పొడిగింపును ఆమోదించింది. ఆర్థిక సేవల శాఖ, హౌం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారంతో మార్చి 31, 2030 వరకు ఈ పథకాన్ని నిర్వహిస్తుంది.

**90,000 రుణం ఎలా పొందాలి?**

దీనిని మూడు దశలుగా విభజించారు. ఈ పథకం కింద దరఖాస్తుదారులకు చిన్న వ్యాపారం ప్రారంభించడానికి మొదటి విడతగా రూ.15,000, రెండవ విడతగా రూ.25,000, మూడవ విడతగా రూ.50,000 అందిస్తారు. ప్రభుత్వం ఈ మొత్తాన్ని వారి క్రెడిట్ అర్హత ఆధారంగా నేరుగా పంపిణీ చేస్తుంది. ఒక పేద వ్యక్తి తన వ్యాపారాన్ని ప్రారంభించడానికి రుణం కోసం దరఖాస్తు చేసుకుంటే ఆమోదం పొందిన తర్వాత అతనికి ఎటువంటి హామీ లేకుండా రూ. 15,000 రుణం లభిస్తుంది. దానిని నిర్ణీత కాలపరిమితిలోపు తిరిగి చెల్లించాలి. నిర్ణీత కాలపరిమితిలోపు ఈ మొత్తాన్ని చెల్లించిన తర్వాత మాత్రమే, అతను తన వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మరో రూ. 25,000 వాయిదాను పొందుతాడు. ఈ మొత్తాన్ని అదే విధంగా తిరిగి చెల్లించాలి. అలాగే అలా చేసిన తర్వాత అతను రూ. 50,000 ఏకమొత్తం రుణం పొందేందుకు అర్హులు అవుతారు.

**ఈ ఒక్క పత్రం మాత్రమే అవసరం:**

90,000 రుణం పొందడానికి మీరు పెద్దగా పత్రాలు దాఖలు చేయాల్సిన అవసరం లేదు. మీరు ఒకే ఒక పత్రాన్ని తీసుకురావాలి. మీ ఆధార్ కార్డు. అంతేకాకుండా ఈ రుణాన్ని పొందడానికి మీరు ఎటువంటి పూచీకత్తును అందించాల్సిన అవసరం లేదు. ఈ పత్రాలతో మీరు నిర్ణీత సమయ వ్యవధిలోపు మొత్తాన్ని తిరిగి చెల్లించాలి. ముఖ్యంగా, ఈ రుణ మొత్తాన్ని చెల్లింపుల ద్వారా కూడా తిరిగి చెల్లించవచ్చు.

ఇది దరఖాస్తు ప్రక్రియ.

మీరు ఏ ప్రభుత్వ బ్యాంకులోనైనా PM స్వానిధి యోజన కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.పీఎం స్వానిధి యోజన ఫారమ్ తీసుకొని అంతా సమాచారాన్ని సరిగ్గా పూరించండి.ఫారమ్ నింపిన తర్వాత దాన్ని తనిఖీ చేసి మీ ఆధార్ కార్డు కాపీని జత చేయండి.బ్యాంక్ మీ దరఖాస్తులో నమోదు చేసిన సమాచారాన్ని ధృవీకరించి, రుణాన్ని ఆమోదిస్తుంది.మీ దరఖాస్తు ఆమోదించబడిన తర్వాత మీరు మూడు వాయిదాలలో రుణ మొత్తాన్ని పొందడం ప్రారంభిస్తారు.ప్రభుత్వ డేటా ప్రకారం.. జూలై 30, 2025 వరకు ప్రధానమంత్రి స్వానిధి యోజన కింద 6.8 మిలియన్లకు పైగా లబ్ధిదారులకు రూ.13,797 కోట్ల విలువైన 9.6 మిలియన్లకు పైగా రుణాలు పంపిణీ జరిగాయి. దాదాపు 4.7 మిలియన్ల మంది లబ్ధిదారులు డిజిటల్‌గా యాక్టివ్‌గా ఉన్నారు.

### హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్న

# భారత్‌లో టాప్ 10 కార్లు

బైక్‌లు, కార్లపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే. దీంతో వీటి విక్రయాలు గతంలో పోలిస్తే గణంగా పెరిగాయి.సెప్టెంబర్ 22 నుంచి కేంద్రం జీఎస్టీ రేట్ల తగ్గింపు అమల్లోకి తెచ్చింది. ఆ తర్వాత దసరా, దీపావళి పండుగల సీజన్ కూడా రావడంతో వాహనాల కొనుగోళ్లు రికార్డు స్థాయిలో పెరిగాయి. ముఖ్యంగా ఎస్‌యూవీ వెహికల్స్ అమ్మకాలు భారీగా ఊపందుకున్నట్లు ఆటోమొబైల్ వర్గాలు చెబుతున్నాయి. అక్టోబర్ నెలలో భారీగా అమ్ముడుపోయిన టాప్ 10 కార్ల వివరాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.




అక్టోబర్‌లో టాటా నెక్సాన్ అత్యధికంగా అమ్ముడుపోయి తొలి స్థానంలో నిలిచింది. గత నెలలో ఏకంగా 22,089 యూనిట్ల టాటా నెక్సాన్ అమ్మకాలు జరిగాయి. ఇక రెండో స్థానంలో 20,791 యూనిట్ల అమ్మకాలతో మారుతీ సుజుకీ డిజైర్ ఉండగా.. మూడో స్థానంలో మారుతీ సుజుకీ ఎర్టిగా(20,087 యూనిట్ల)తో ఉంది. అటు 18,970 యూనిట్ల అమ్మకాలతో వాగనార్ నాలుగో స్థానంలో ఉంది. గత ఏడాదితో పోలిస్తే వాగనార్ అమ్మకాలు ఈ సారి దాదాపు 36 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక అమ్మకాల్లో హ్యుందాయ్ క్రెటా (18,381 యూనిట్ల)తో ఐదో స్థానంలో నిలవగా.. ఆరో స్థానంలో మహీంద్రా స్కార్పియో (17,880) ఉంది.

మారుతీ ఫ్రాంక్స్ 17,003 యూనిట్ల అమ్మకాలతో ఏడో స్థానంలో ఉండగా.. బాలెనో 6,873 యూనిట్లతో ఎనిమిదో స్థానాన్ని దక్కించుకుంది. ఇక టాటా పంచ్ 16,810 యూని ట్లతో 9వ స్థానంలో ఉండగా.. మారుతీ స్విఫ్ట్ 15,542 యూని ట్లతో పదో స్థానంలో ఉంది. ఈ నెలలో కూడా కార్ల అమ్మకాలు భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తు న్నాయి.

## నాసిరకం నిర్మాణాలతోనే రహదారి ప్రమాదాలు

**ఎక్కడి మట్టిదిబ్బలు అక్కడే సీతారాం దులిపాల**



**రాజేంద్రనగర్ నవంబర్ 20 (నినాదం) :** గోల్కొండ నుండి అల్కాపూర్ టౌన్ షిప్ కు వెళ్ళే రహదారి మార్గ మధ్యలో కిజేరా కాలనీ మురుగు నీటి కాలువ మణికొండ మునిసిపాలిటీ స్థానిక మాజీ కోఆప్షన్ మెంబర్ ఆద్వర్యంలో రోడ్డు త్రవ్వకాలు చేపట్టారని మట్టి దిబ్బలు ఎక్కడికక్కడే వదిలేయడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. రహదారి గుండా వెళ్ళే వాహన దారులు, స్థానిక ప్రజలు నానా యాతనలు పడుతున్నారని తెలియడంతో మణికొండ మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ పార్టీ ప్రధాన సలహాదారుడు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ధనం దుర్వినియోగం అవుతుందని మణికొండ మునిసిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి చిత్త శుద్ధితో ప్రజల సౌకర్యార్థం రోడ్లను బాగు చేయాలని అధికారులను కోరారు.

## ఉద్యానవన పటలతో అధిక లాభాలు

**ఉద్యానవన శాస్త్రవేత్తలతో పలుగుట్ట గ్రామంలో రైతులకు అవగాహన**



**చేవెళ్ళ నవంబర్ 20(నినాదం):** ఉద్యానవన పంటల సాగుతొ రైతులు అధిక లాబాన్ని పొందవచ్చు అని,పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ పుష్ప జ్యోతి, శాస్త్రవేత్త గౌతమి, హెచ్‌జిఓ కీర్తి అన్నారు. గురువారం చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని పల్లగుట్టలో డాక్టర్ కొండా లక్ష్మణ్ హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం (యెజర్ల) చివరి సంవత్సరం(ఆర్ హెచ్ డబ్ల్యు సీపీ) విద్యార్థులు రైతు సదస్సును గ్రామ మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఉద్యానవన పంటలతో లాభాలను సాధించవచ్చు అని నీటి లభ్యత తక్కువ ఉన్న ప్రాంతాలలో కూడా ఉద్యానవనం పంటలను పండించవచ్చు అని అన్నారు. తక్కువ భూమిలో అధిక దిగిభడిని పొందవచ్చు అని అన్నారు. సమగ్ర వ్యవసాయం, సేంద్రీయ వ్యవసా యం, అంతర పంటలు, వర్మీకంపోస్ట్, హైడ్రోపోనిక్స్ ఇంటి తోట సాగు పద్ధతులను వివరించారు. హార్టికల్చర్ విద్యార్థులు భావన, శ్రీ హర్షిత, మేఘన, వినుత, కీర్తన, ప్రీతి, మానస, ఉద్యాన పంటల సాగులో మెలకువలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ప్రజాప్రతినిధులు,గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కేంద్రంపై రాష్ట్రం వత్తిడి పెంచాలి

**జేఎంసి బీసీ జేఏసీ కన్వీనర్ సోమాచారి**



**జవహర్ నగర్, నవంబర్ 20 (నినాదం):** బీసీ రిజర్వేషన్ల అంశం గురించి తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిందేనని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ జేఏసీ కన్వీనర్ మారోజు సోమాచారి డిమాండ్ చేశారు. రాష్ట్ర బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు గురువారం కార్పొరేషన్ పరిధిలో బిసి రిజర్వేషన్లపై మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ల కొరకు కేంద్రంతో మాట్లాడి కొట్లాడి ఈ అంశాన్ని 9వ షెడ్యూల్లో పెట్టి రాజ్యాంగ సవరణలు చేసి వెంటనే బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీ యాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను సాధించిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించా లన్నారు. ఒకవేళ సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తే పెత్తందార్ల అహంకారాన్ని అని చేంతవరకు బీసీ సమాజం నిద్రపోదని అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణలోని బీసీలకు రిజర్వేషన్ల ఆవశ్యకతను గుర్తించి బీసీల ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధికి అండగా నిలవాలని తెలిపారు.

## మల్కాజ్గిరి అభివృద్ధి పనుల కోసం సహకరించాలి



**అల్వాల్, నవంబర్ 20 (నినాదం):** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్ మల్కాజ్ గిరి అభివృద్ధి పనుల కోసం వినతి పత్రాలు అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిమల్కాజిగిరి నియోజకవర్గ అభివృ ద్ధిపై ముఖ్యంగా మచ్చ బొల్లారం డివిజన్ లోని ఏడు కాలనీల స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కొరకు. చెరువుల పరిరక్షణ, అభివృద్ధి బ్యూటిఫికేషన్ కొరకు. ఏ ఓసి అదనపు రోడ్లు పనులు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని . సిఆర్ఎంపి రోడ్లను మల్కాజిగి రి నియోజకవర్గం లో చేపట్టాలని . సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్లు, పార్కుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల పెంపుదలపై చర్చించి అందుకు అనుగుణంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతిపాదనలు సమర్పించాను. అందుకు గాను కమిషనర్ సానుకూలంగా స్పందించి, త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డికు ఘన సన్మానం



**మహేశ్వరం నవంబర్ 20 (నినాదం):** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ చంపాపేట్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి కు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి మిఠాయిలు తినిపిస్తూ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరి సహకారంతో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలని అభినందించారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి సహకారం అందించాలని వంగ మధు సూదన్ రెడ్డి కు కోరారు. ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల పుష్ప మ్మ, ట్రెజరర్ రమ విజయ్ సేనా రెడ్డి ముత్యాలు గంట శేఖర్ రెడ్డి గారు మరియు చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి గారు, మరియు బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ గౌడ్ అభిమానులు సీనియర్ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## పోషకాహారం, చికిత్సతో టిబిని అరికట్టవచ్చు : డాక్టర్ బుషరా



**కొడంగల్, నవంబర్, 20(నినాదం ):** సరైన సమయంలో చికిత్స చేయించుకుని, పోషకాహారం తీసుకోవడం తో టిబి రోగాన్ని అరికట్టవచ్చని డాక్టర్ బుషరా అన్నారు.కొడంగల్ మండలం లోని అప్పాయపల్లి గ్రామంలో గురువారం టిబి ముక్తా అభియాన్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,గ్రామీణ ప్రజలు ఇలాంటి కయాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం రావటం, ఆకలి మందదగించడం, రాత్రి పూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే కొడంగల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మంగళవారం నిర్వహించిన క్యాంపులో పాల్గొన్న 123 మందిలో 45 మందిని తెమడ పరీక్ష కోసం శాంపిల్స్ సేకరించినట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ నిఖిత, ఎంఎల్ హెచ్ పి లక్ష్మి, టిబి సూపర్ వైజర్ రహత్ అలీ, హెల్త్ అసిస్టెంట్ మధు, సూపర్ వైజర్ సుశీల, ఏఎన్ఎం మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**మున్సిపల్ సంఘ ప్రధాన కార్యదర్శి వీ.జైపాల్ రెడ్డి**



**రాజేంద్రనగర్ నవంబర్ 20 (నినాదం) :** మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ సంఘ ప్రధాన కార్యదర్శి వి. జైపాల్ రెడ్డి అన్నారు. గురు వారం తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ సంఘం కార్యాలయం నందు మునిసిపల్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి టి ఆనంద్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో పరిధిలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలి పర్మి నెంట్ చేసే వరకు కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలన్నారు. శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఏ) కార్మికులకు కనీస వేతనం 35 వేల రూపాయలు పెట్రోల్, కార్మికులకు ఉదయాన్నే హాజరు తీసుకోవడానికి ట్యాబ్ ఇవ్వాలని అన్నారు. జిహెచ్ఎంసిలో కార్మికులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తు న్నారని సెంటర్ డివైడర్లకు పారిశుద్ధ్య పనులు చేస్తున్న సమయంలో కార్మికులకు రక్షణ సదుపాయాలు కల్పించడంలో జిహెచ్ఎంసి అధికారులు నిర్లక్ష్యం వయిస్తున్నారన్నారు. ఒక ఎస్ ఎఫ్ ఏ చూసే ప్రాంతంలోని చెత్త ఒకే దగ్గర పాయింట్ డంపింగ్ చేయాలని అధికారులు కార్మికులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న క్యాజువల్ లీవులు సంవత్సరానికి 15 లీవులు నేటి వరకు కూడా అమలు చెయ్యకపోవడం దారుణం. కార్మికులు మరణిస్తే దాన సంస్కారాల ఖర్చులు 30000 ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. విధి నిర్వహణలో కార్మికుడు ప్రమాదవశత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ కాకుండా జిహెచ్ఎంసి సంస్థ నుండి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్మికులు 60 సంవత్సరాలు నిండి రిటైర్మెంట్ అవుతున్న కార్మికులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అన్నారు. జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న సామాజిక వర్గాలు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలో పారిశుద్ధ్య అన్ని విభాగాల లోవిధులు చేస్తున్నటువంటి కార్మికులు ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న కార్మికుల వేతనాలు పెంచడంలో పాలకులు నిర్లక్ష్యంగా వివరిస్తున్నారని ఆయన అన్నారు. పస్తులుండి సేవలందిస్తున్న కార్మికులను ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం యూనియన్ మండల అధ్యక్షులు:ఏ.రాజు, సాయిలు, ఆర్.నరసింహ,జి.రమేష్, డి.

**మోడరన్ హైస్కూల్లో ఉచిత**

## మెగా మెడికల్ హెల్త్ క్యాంపు



**కాప్రా, నవంబర్20 (నినాదం) :** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, మీర్పేట్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్, సీయోన్ కాన్సర్ క్లినిక్, ఎమ్ ఎస్ రెడ్డి లయన్ కంటి ఆసుపత్రి సహకారంతో మల్లాపూర్ డివిజన్ పరిధి సూర్య నగర్ కాలనీలోని మోడరన్ హై స్కూల్లో ఉచిత మెగా మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. మెగా హెల్త్ క్యాంప్ లో ఉచిత మందులతో సాధారణ ఆరోగ్య పరీక్షలు దంత పరీక్షలు కార్డియాలజీ, ఈ ఎన్ టి, ల్యాబ్ పరీక్షలు, కంటి పరీక్షలు అన్ని ఉచితంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మోడరన్ స్కూల్ యాజమాన్యం సచిదేవి, ముత్యం రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మీర్పేట్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి సభ్యులు రామచందర్, రమేష్, సత్యరెడ్డి, అంజిరెడ్డి స్థానికులు కోతి యాదగిరి గౌడ్, పద్మా రెడ్డి, అంజయ్య, రవీందర్ రెడ్డి, నర్సింగరావు పాల్గొన్నారు.

## మీరు భాగుండాలి.. ప్రజలకు సేవలంధించాలి



**వికారాబాద్, నవంబర్ 20(నినాదం ):** మీరు భాగుండాలి జిల్లా ప్రజలకు మీ సేవలు అందించాలని చేవెళ్ళ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆరోగ్యం పట్ల స్పందించిన బి జే పి నియోజకవర్గం కోఆర్డినేటర్ వడ్ల నందు, మర్పల్లి, దారూర్ మోమిన్ పేట అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, నాయకులు రాజ్ నాయక్, ఆశిరెడ్డి లు ఆకాక్షించారు. ఇటీవల ఎంపీ కి శస్త్రచికిత్స చేయించున్న తరుణంలో వారు ఆయనను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మనిషిగా నిస్వార్థ సేవలందించే నాయకునిగా పదికాలాల పాటు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, బొక్క నర్సింహారెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులు భుజంగారెడ్డి, యాదవరెడ్డి పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**అర్హులైన వారు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి**

**బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు**





**కుత్బుల్లాపూర్, నవంబర్ 20 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జిహెచ్ఎంసి డివిజన్లు, నిజాంపేట్ కార్పొరేషన్, కొంపల్లి – దుండిగల్ మున్సిపాలిటీలకు చెందిన సుమారు 35 మంది లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక చొరవతో మంజూరైన సుమారు 11.50 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయా డివిజనులకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ అందరి ఆశీస్సులు అందుకుంటున్న నేత బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరీష్, జగన్, మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, నవాబ్ భాయ్, శశిధర్, గుబ్బాల లక్ష్మీనారాయణ, తారా సింగ్, మధుకర్ రెడ్డి, నాగరాజు, బండ మహేందర్, మెట్ల శ్రీను, బజార్ రెడ్డి, చందు సుంకరి, శివ నాయక్, విజయ్, లక్ష్మణ్, శ్రీనివాస్ రాజు, తిరుపతి యాదవ్, నరేష్, మల్లేష్, అప్పారెడ్డి, రాజేష్, హనుమంతు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదు

**విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి**

**రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ప్రజాసంఘాల నాయకులు**



**కొడంగల్, నవంబర్, 20(నినాదం):** ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడంసరికాదనీ,మెడికల్ కాలేజీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాల నిర్మాణాలను శంకుస్థాపన చేసినచోట నుండి హకీంపేట్, పోలేపల్లి కి తరలించడం సరికాదని, యథా స్థానంలో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.కెడిపి జెఏసి ఆధ్వర్యంలో గురువారం ప్రజాసంఘాల నాయకుల చేత వాల్ పోస్టర్, కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా బిసి సేన వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు,పాలమూరు యూనివర్సిటి విద్యార్థి సంఘం నాయకులు పులిందర్ గౌడ్, స్వేరో నాయకులు కుప్పగిరి సాయిలు, డావుల వెంకటేలు మాట్లాడుతూ,నియోజకవర్గ కేంద్రంలో విద్యా,వైద్య, భవనాలతో పాటు ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని, శంకుస్థాపన చేసి పనులు కొనసాగించి, మధ్యలో ఆపేసి మారుమూల ప్రాంతాలకు తరలించడం సరికాదన్నారు.కొడంగల్ మండల ప్రజలు అభివృద్ధి ని ఆకాంక్షిస్తున్నారనీ, విద్య, వైద్య భవనాలు కొడంగల్ లో నిర్మించాలని ఆశిస్తున్నారనీ, ప్రజల అభిప్రాయాన్ని లెక్క చేయకుండా, అధికారం రాష్ట్ర ప్రభుత్వం సొంతనిర్ణయాలు తీసుకోరాదని అసహనం వ్యక్తం చేశారు. అన్ని రకాల రవాణా, వ్యాపార,సదుపాయాలు కలిగిన నియోజక వర్గ కేంద్రంలో మెడికల్ కాలేజీ, గురుకుల భవనాలు, సైనిక్ పాఠశాల వంటివి నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి హకింపేట్, పోలేపల్లి కి తరలించిన మెడికల్ కాలేజీ, గురుకుల భవన నిర్మాణాలను కొడంగల్ పట్టణ కేంద్రంలో నిర్మించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కెడిపి జెఏసి కో-కన్వీనర్లు మాసాని వెంకటయ్య, యు. రమేష్ బాబు, భీమరాజు,ఆనంద్ లాహోటి,లతో పాటు ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి అంబేద్కర్ స్ఫూర్తిగా విద్యను అభ్యసించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్, నవంబర్ 20(నినాదం):** అంతర్జాతీయ బాలల హక్కుల, జాతీయ గ్రంథాలయ దినోత్సవాల సందర్భంగా గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థలో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ మహనీయుల మార్గంలో వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొలంబియా యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రంలో పట్టభద్రులయ్యారని, భారత ప్రజలకు మంచి రాజ్యాంగాన్ని రూపొందించారని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు వివిధ భాషల పట్ల పట్టును సాధించుకోవడం వల్ల కొత్త కొత్త విషయాలు తెలుసుకోవడానికి వీలవుతుందని కలెక్టర్ తెలిపారు. చదువుతోపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరు చిన్నప్పటినుండే ప్రతి ఒక్కరూ కొత్త కొత్త విషయాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తు తీసుకువస్తుందని, మన తల్లిదండ్రులకు కూడా గౌరవాన్ని పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ మెదలుకోవాలని కలెక్టర్ తెలిపారు. చదువే ఒక ఆయుధంగా మలుచుకొని జీవితాన్ని గొప్పగా తీర్చి దిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు. భాష ద్వారానే మన భావాన్ని తెలుపవచ్చని, అందుకే ప్రతి భాష మీద పట్టు సాధించుకోవాలని కలెక్టర్ సూచించారు. మా పెద్దల ద్వారానే నేను కూడా గ్రంథాలయాలకు వెళ్ళే అలవాటును నేర్చుకున్నానని, ప్రతి ఒక్కరు కూడా గ్రంథాలయాలకు వెళ్ళే అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, అదేవిధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా గ్రంథాలయంలో సౌకర్యాలు కల్పించామన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తోడ్పాటు ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా బాలల హక్కులపై ప్రతిజ్ఞను డి డబ్ల్యూ ఓ కృష్ణవేణి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా వ్యాసరచన, రంగోలి, మెహందీ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు, డిపిఆర్ఓ చెన్నమ్మ, గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల పోరాటానికి అండగా ఉంటా

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 20 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పేట్ బషీరా బాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి "విచ్చల విడిగా కార్పొరేట్ సెలూన్ల ఏర్పాటుతో ఉనికిని కోల్పోతున్న నాయి బ్రాహ్మణ కులవృత్తి" ని కాపాడాలంటూ అన్య కులస్తులు సెలూన్ల ఏర్పాటుతో సెలూన్ల నిర్వహణ కష్టంగా మారిన పరిస్తితితో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కు వివరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కులవృత్తుల పరిరక్షణలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, నాయి బ్రాహ్మణ సోదరులు సమస్యల పరిష్కారంలో ఐకమత్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు నాయీ చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్.వెంకట్ నాయీ చైర్మన్ గడ్డం రవీందర్ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయీ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరిత్య నేరం

**రంగారెడ్డి జిల్లా బాలల సంరక్షణ అధికారి భాను ప్రకాష్**



**చేవెళ్ల నవంబర్ 20 (నినాదం):** బాల్యవివాహాలను చేయడం ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, బాల్యవి వాహాలను ఆపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రంగారెడ్డి జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి భాను ప్రసాద్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజ కవర్గం లోని, షాబాద్ మండలం హైతబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో ని జిల్లా ప్రాథమిక పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని (ఐసిడిఎస్) సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాశ్ పాల్గొని, మాట్లడుతూ 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేస్తే అది బాల్య వివాహం, అవుతుందని, బాల్య వివాహాలు జరిపితే 1 లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుంది, బాల్య వివాహానికి సహకరించిన ప్రతి ఒక్కరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామ స్థాయిలోని అధికారులు బాల్య వివాహాలు జరగకుండా చూడాల న్నారు. బాల్య వివాహాలు చేస్తున్నట్టు సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని చెప్పారు. సూపర్వైజర్ శకుంతల మాట్ల డుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహం జరగకుండా చూడా లన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు





**పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ**

**సత్యసాయి సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయం**

**మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్**

**జమ్మికుంట నవంబర్ 20 (నినాదం)**
సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో సత్యసాయి ట్రస్ట్ వారు ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరై మాట్లాడుతూ తల్లిప్రేమ, మాతృభూమి ప్రేమ ఉంటే.. ఆ వ్యక్తి సేవలు విశ్వవ్యాప్తం అవుతాయని అనడానికి సత్యసాయి సేవలే నిదర్శనమని, ఆయన చేసిన సేవలను కమిషనర్ మహమ్మద్ అయాజ్ కొనియాడారు. ట్రస్టు సభ్యులు చేస్తున్న ఎన్నో సేవ కార్యక్రమాలను ఆయన గుర్తుచేశారు. పారిశుధ్య కార్మికుల సేవలను ట్రస్టు సభ్యులు క్షుణ్ణంగా వివరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ట్రస్టు సభ్యులు కమిషనర్ మహమ్మద్ అయాజ్ మున్సిపాలిటీలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు నాణ్యమైన దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యులు చేస్తున్న ఎన్నో సేవ కార్యక్రమాలను గుర్తించి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ట్రస్టు సభ్యులు చంద విశ్వనాథం, డాక్టర్ సత్యం, సావిత్రి, గన్ను ఉపేందర్, గన్ను సతీష్, చంద శివ కుమార్ లతో పాటు మున్సిపల్ జవాన్లు, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

**శతజయంతి వేడుకల్లో భాగంగా దుప్పట్ల పంపిణీ**
సత్య సాయి శతజయంతి వేడుకల్లో భాగంగా మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు సత్య సాయి సేవ సంస్థాన్ కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలిపారు. మున్సిపల్ కార్మికులకు దుప్పట్ల పంపిణి కార్యక్రమానికి సహకరించిన మున్సిపల్ కమిషనర్ అయాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, నవంబర్ 20 (నినాదం):**
బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బాలల దినోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమం మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలల సంరక్షణ చట్టాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. స్నేహితా కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ బాలల హక్కులను వివరిస్తున్నామని అన్నారు. బాల బాలికలు తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా 1098 హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురవుతున్న పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పెట్టెలో ఫిర్యాదు వేయాలని అన్నారు. బాలలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ బాల్యవివాహాలను నివారించాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లుగా సమాచారం ఉంటే అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మత్తు పదార్థాల వినియోగం, అమ్మకం గురించి సమాచారం ఉంటే నిర్భయంగా తెలియజేయాలని అన్నారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్లో పిల్లలకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సైన్ లాంగ్వేజీలో జాతీయ గేయం పాడిన వారిని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించిన ప్రభుత్వ క్రీడా పాఠశాల విద్యార్థులను అభినందించారు. పిల్లల దత్తతకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించి బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గంగాధర్, మండల విద్యాధికారి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అభిలాష అభినవ్‌కు ఘన స్వాగతం



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 20.(నినాదం):**
ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 18వ తేదీన జరిగిన కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక "జల సంచయ్ - జన భాగీదారి" అవార్డును స్వీకరించి గురువారం కలెక్టరేట్ కు వచ్చిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు కార్యాలయం ప్రధాన గేటు వద్ద అధికారులు పూలమాలలు, బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు. పలువురు అధికారులు కలెక్టర్‌కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి జల అవార్డుల్లో భాగంగా దక్షిణాది రాష్ట్రాల విభాగంలో నిర్మల్ జిల్లా రెండవ స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. జిల్లాకు కోటి రూపాయల రివార్డు లభించడం విశేషమని తెలిపారు. అధికారుల సమిష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పని చేసి, జిల్లాకు మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. జిల్లాకు ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు రావడంతో సర్వత్రా హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో పాటు అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# పదవతరగతి పేపర్ లీక్ కేసులో బండి సంజయ్ నిర్దోషి

**కోర్టు తేల్చిన నేపథ్యంలో బిజెపి శ్రేణుల సంబరాలు**

**బిజెపి నేతలు మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్**



**కరీంనగర్, నవంబర్ 20 (నినాదం)**
పదవ తరగతి పేపర్ లీక్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్ నిర్దోషిగా హై కోర్టు తేల్చిన నేపథ్యంలో గురువారం రాత్రి కరీంనగర్ బిజెపి శ్రేణులు స్థానిక తెలంగాణ చౌక్లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ ప్రోగ్రాంలో పాల్గొన్న బిజెపి నేతలు మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు కేసులతో బండి సంజయ్ కుమార్ ను అనేక ఇబ్బందులు పట్టే ప్రయత్నం చేసిందన్నారు. కెసిఆర్ నియంతృత్వ వ్యతిరేక విధానాలను బండి సంజయ్ కుమార్ ప్రజాక్షేత్రంలో ఎండగడితే జీర్ణించుకోలేని స్థితిలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక తప్పుడు కేసులు పెట్టిందని తెలిపారు. అందులో పదోతరగతి పేపర్ లీక్ కేసు కూడా ఒకటని , 2023 పదవ తరగతి పేపర్ లీక్ చేసినట్టు బండి సంజయ్ కుమార్ ను నాడు కెసిఆర్ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి అరెస్టు చేసి జైలుకు తరలించి శునకానందం పొందిందన్నారు. నాడు అక్రమంగా బండి సంజయ్ మీద పెట్టిన కేసును కొట్టివేస్తూ, తెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వడం హర్షనీయమన్నారు. ప్రజల తరపున పోరాటం చేసినందుకు కక్షపూరితంగా బండి సంజయ్ పై కేసు పెట్టిన నాటి టిఆర్ఎస్ సర్కారుకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చిందన్నారు. ప్రజల కోసం పోరాటం చేసే బండి సంజయ్ లాంటి నాయకులను అణిచివేయాలని ప్రయత్నించిన బిఆర్ఎస్ కు ప్రజలే తగిన గుణపాఠం చెప్పారని ఆ పార్టీ పని అయిపోయిందని , ఆ పార్టీని ఎవరు విశ్వసించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , ఎండి ముజీబ్ , రాపర్తి ప్రసాద్ , కోలగని శ్రీనివాస్ , వంగల పవన్ , బండ రమణా రెడ్డి, లెక్కల వేణుగోపాల్ , కరీంనగర్ జోన్ అధ్యక్షులు బండారు గాయత్రి, అవదుర్తి శ్రీనివాస్, తణుకు సాయి,పార్వజ్, జాడి బాల్ రెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, సురేష్, సంపత్, రాజు , వరాల జ్యోతి, మాసం గణేష్, మాడిశెట్టి సంతోష్, సమీ వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్




**కరీంనగర్, నవంబర్ 20(నినాదం):**
వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొంది అర్హత గల వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో 18 మందికి మొత్తం కలిపి 6 లక్షల 70 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పటి వరకు 846 మందిని నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ఆదుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే మా కోరిక అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.లబ్ధి దారులు జుట్టు లక్ష్మీనారాయణ,దారం స్రవంతి,దర్యాపల్లి వాణి,పురుమల్ల శ్రీలత,ముజీబున్నీసా బేగం, యాసమీన్ ఫాదౌస్,గుర్రం సురేష్, యెన్నం మహిపాల్,సైద్ సుమర్,మహంకాళి ప్రసాద్,అహ్మద్ అలీ,భూలక్ష్మి,రాజేంద్ర ప్రసాద్, మాచర్ల శేఖర్,సుతారి మల్లేశం, సయ్యద్ మస్తాన్,గుంటి మల్లయ్య,కిష్టయ్య లకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్, నవంబర్ 20 (నినాదం):**
అత్యంత ప్రజాదరణ కలిగిన క్రీడలలో ఫుట్బాల్ ఒక క్రీడాని, ప్రపంచ వ్యాప్తంగా ఈ క్రీడకు చాలా మంది ఉత్సాహం చూపుతారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థిని జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి అభినంద సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలని వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి వివిధ పోటీలలో సైతం పాల్గొన్నందుకు ప్రోత్సాహం అందించడంతోపాటు తగినటువంటి సహకారాన్ని అందించాలని చెప్పారు.ఈ విధంగా విద్యార్థులు వారికి ఇష్టమైన రంగాల్లో ఎంపిక చేసుకొని విజయం తప్పనిసరిగా సాధిస్తారని అభిప్రాయపడ్డారు పాఠశాలలో విద్యార్థులకు ప్రాథమిక పోటీ నిర్వహించి చక్కటి ప్రతిభ కనబరిచిన వారిని వివిధ పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహింప బడినటువంటి ఎస్జీఎఫ్ అండర్ 17 రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి ఎ.సహస్ర, 9వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా త్వరలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు సైతం అర్హత సాధించినదని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట వేడుకలు



**కరీంనగర్, నవంబర్ 20(నినాదం):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లో (ఎల్ ఎం డి) నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట వేడుకలు శుక్రవారం నుండి ప్రారంభమ వుతాయని దేవాలయ కమిటీ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలి యజేశారు. నవంబర్ 21, నుండి 23 వరకు దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు , పూజ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్త్రా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్ర మాలు ఘనంగా నిర్వహించ దానికి తగిన ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహా కుంభాభిషేక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరయ్యే సమస్త భక్తులు, అయ్యప్ప స్వాములకు ఏలాంటి అసౌకర్యం , ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు చేపట్టినట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు అన్నప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు.

# నేరాల నియంత్రణలో బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ భేష్

**పోలీసులపై పెరిగిన భరోసా డయల్ 100' అద్భుత విజయం**

**ఆపదలో మేమున్నామంటూ ఒక్క కాల్‌తో ముందుకొస్తున్న కరీంనగర్ పోలీసులు**

**మహిళల్లో పెరిగిన చైతన్యం**

**ధైర్యంగా ఫిర్యాదులు**

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్, నవంబర్ 20 (నినాదం):**
ఆపదొస్తే 100కి కాల్ చేయండి.. పోలీసులు క్షణాల్లో మీ ముందుంటారు. అనే నినాదం కరీంనగర్ కమీషనరేటులో వందశాతం అమలవుతోంది. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం రెట్టింపయ్యింది. ఏ చిన్న సమస్య వచ్చి నా, అర్ధరాత్రి ఆపద వచ్చినా 'డయల్ 100' ఆపద్బాంధవుడిలా మారుతోంది. జిల్లా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ, బ్లూ కోల్ట్స్ సిబ్బంది అంకితభావం వెరసి.. గడిచిన 10 నెలల్లో (జనవరి 1, 2025 నుండి అక్టోబర్ 31, 2025 వరకు) ఏకంగా 43,105 మంది బాధితులకు పోలీసులు అండగా నిలిచారు. ఇది కేవలం సంఖ్య మాత్రమే కాదు.. 43 వేల సార్లు పోలీసులు ప్రజల చెంతకు చేరి వారికి భరోసా కల్పించిన వైనం.

**సమస్య చిన్నదైనా.. స్పందన వేగవంతం:**
గతంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితుల నుండి, నేడు ఫోన్ చేస్తే చాలు పోలీసులు ఇంటి ముందే వాలుతున్నారంటే 'డయల్ 100' ఎంత విజయవంతమైందో అర్థం చేసుకోవచ్చు. మొత్తం కాల్స్‌లో అత్యధికంగా 22, 830 కాల్స్ చిన్న చిన్న తగాదాలు, న్యూసెన్స్ వంటి వాటికి సంబంధించినవే ఉన్నాయి. దీన్ని బట్టి గొడవ పెద్దది కాకముందే పోలీసులు జోక్యం చేసుకుని, కౌన్సిలింగ్ ఇచ్చి శాంతిభద్రతలను కాపాడుతున్నారని స్పష్టమవుతోంది.

**మహిళల్లో వెల్లువెత్తిన ధైర్యం:**
మహిళా భద్రత విషయంలో జిల్లా పోలీసులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఒకప్పుడు వేధింపులను మౌనంగా భరించే మహిళలు, ఇప్పుడు ధైర్యంగా డయల్ 100ని ఆశ్రయిస్తున్నారు. గత పది నెలల్లో 5,641 మంది మహిళలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తెచ్చారు. దీనివల్ల ఎంతోమంది మహిళలకు తక్షణ రక్షణ లభించడమే కాకుండా, నేరస్థులకు పోలీసులు గట్టి హెచ్చరికలు జారీ చేయగలిగారు. ఈ చైతన్యం మహిళా సాధికారతకు నిదర్శనం అన్నారు. న్యూసెన్స్ కాల్స్ ఎక్కువగా రావడం ఆందోళనకరం, డయల్ 100 సేవలు ప్రజల అత్యవసర సమస్యలను పరిష్కరించేందుకు అత్యంత కీలకమైనది. అయితే, మొత్తం 43, 105 కాల్స్‌లో, 22,830 కాల్స్ న్యూసెన్స్, పునరావృత కాల్స్‌గా నమోదవడం పోలీసు విభాగానికి భారంగా మారుతోంది. ఈ కాల్స్ వల్ల నిజమైన అత్యవసర ఫిర్యాదులపై స్పందనలో ఆలస్యం ఏర్పడే అవకాశం ఉన్నదాని సీపీ తెలిపారు. డయల్-100 సేవలను అవసరం ఉన్నప్పుడు మాత్రమే వినియోగించండి. అవాస్తవ లేదా అప్రయోజక కాల్స్ చేయవద్దు" అని సీపీ గౌష్ ఆలం ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# చిన్న ఆస్పత్రులపై నియంత్రణల దెబ్బ

**అనుమతుల భారంతో మూతపడే దశలో ఆస్పత్రులు**

**'సింగిల్ విండో' విధానాన్ని అమలు చేయాలి**

**హెచ్ఆర్‌డీఏ సభ్యులు డాక్టర్ బండారి రాజ్‌కుమార్**



**కరీంనగర్, నవంబర్ 20(నినాదం)**
ప్రభుత్వ నిబంధనలు, అనుమతుల పేరిట అధికారుల వేధింపులతో చిన్న, మధ్య తరహా ఆసుపత్రులు మూసివేత దిశగా వెళ్తున్నాయని హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్ఆర్‌డీఏ) సభ్యుడు డాక్టర్ బండారి రాజ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 30 పడకల లోపు ఆసుపత్రుల పరిస్థితిపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసుపత్రుల నిర్వహణకు సుమారు రెండు డజన్ల పైగా విభాగాల నుంచి అనుమతులు తీసుకోవాల్సి వస్తోందన్నారు. భూగర్భ జలాలు, మున్సిపల్, ఫైర్, పొల్యూషన్ బోర్డు, లేబర్, విద్యుత్, వాణిజ్య తదితర శాఖల అనుమతుల కోసం అధికారుల చుట్టూ తిరగలేక, పరిపాలనా భారం పెరిగి ఆర్థికంగా చితికిపోతున్నారని పేర్కొన్నారు.

**అధికారుల వేధింపులు...**
అధికారులు ఉద్దేశపూర్వకంగా దరఖాస్తులను పెండింగ్‌లో పెడుతూ, అనవసర తనిఖీలతో వేధిస్తున్నారని రాజ్‌కుమార్ ఆరోపించారు. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో అతి తక్కువ లాభాలతో సేవలు అందిస్తున్న వైద్యులకు ఇది పెనుభారంగా మారిందన్నారు. అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం తక్షణమే 'సింగిల్ విండో' విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చిన్న ఆసుపత్రుల యజమానులు, వైద్యులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఐఎంఏ ,తాన ,మద్దతు తెలిపారు.

## కళాశాలల్లో ముఖ సంబంధ బయోమెట్రిక్

**ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్**



**కరీంనగర్, నవంబర్ 20(నినాదం)**
విశ్వవిద్యాలయ పరిధి లోని అన్ని డిగ్రీ, పీజీ ప్రభుత్వ, ప్రైవేటు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్,సెక్రటరీస్, కరస్పాండెంట్లతో, ఇన్చార్జిలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ నిబంధనల మేరకు, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాలకు మేరకు అన్ని కళాశాలల్లో బయోమెట్రిక్ విద్యార్థులకు తప్పనిసరి చేయాలని దాని అమలు కొరకు సంబంధిత అధికారులు ప్రయత్నాలు చేయాలని, విశ్వవిద్యాలయ ఆవరణలోని అన్ని కళాశాలలో విద్యార్థులకు, అధ్యాపకులకు, బోధ నేతల సిబ్బందికి కూడా ముఖ సంబంధ బయోమెట్రిక్ అమలు చేస్తున్నామని ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ముఖసంబంధ బయోమెట్రిక్ వలన క్రమశిక్షణ అలవడి కళాశాలకు క్రమం తప్పకుండా వస్తారని తరగతులు వల్ల జ్ఞాన సముపార్జన జరిగి తద్వారా మంచి ఉపాధి అవకాశాలు కూడా సంపాదిస్తారని అన్ని కళాశాలల్లో తప్పనిసరిగా బయోమెట్రిక్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ ఓఎస్డి టు విసి డాక్టర్ బి హరి కాంత్, విశ్వ విద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సరసిజ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సిఎస్ఆర్, ఎన్ఎండిసి బృందం



**జమ్మికుంట, నవంబర్ 20 (నినాదం) :**
జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు సందర్శించారు. గతంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సుమారు 6 కోట్ల రూపాయల నిధులతో వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు కావలసిన సామాగ్రిని అందించారు. అందులో భాగంగా జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి ఒక కోటి 50 లక్షల రూపాయల విలువచేసే 15 రకాల సామాగ్రిని ప్రభుత్వ ఆసుపత్రికి అందించిన విషయం విధితమే. కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషితో సిఎస్ఆర్, ఎన్ఎండిసి ఆధ్వర్యంలో ఈ సామాగ్రిని అందించారు. గురువారం సి ఎస్ ఆర్ ఎన్ఎండిసి అధికారులు రమేష్, విజయ్ చందర్, శ్యామ్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తో కలిసి ఆసుపత్రికి అందించిన సామాగ్రి వాటి ఉపయోగాలను ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో అందిస్తున్న సేవలకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు బి రమేష్ జడల శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెండ్

**జమ్మికుంట, నవంబర్ 20 (నినాదం):**
హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల తోపాటు మండలంలోని చెల్పూరు పాఠశాలలో పనిచేసే ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ. హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసే ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్, ఇదే పాఠశాలలో ఫిజికల్ సైన్స్ బోధించే సమ్మయ్యతో పాటు, హుజురాబాద్ మండలం చెల్పూర్ పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్ గా పనిచేసే ఐలయ్యలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు. వీరిలో ప్రవీణ్ కుమార్, సమ్మయ్య మద్యం సేవించి పాఠశాలకు హాజరైనట్లు ఆరోపణలు ఐలయ్య అనే టీచర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకపోవడం, పాఠశాల కార్యక్రమాలలో సహకరించకపోవడం, విద్యార్థులను డిస్కరేజ్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్న జిల్లా విద్యాధికారి.ఈ ముగ్గురు ఉపాధ్యాయులు తమ ప్రవర్తన మార్చుకోకుండా పదే పదే ఇవే చర్యలకు పాల్పడటంతో కలెక్టర్ ఆదేశాలతో సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.


## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**కేయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు జవ్వాజికుమార్**



**జమ్మికుంట నవంబర్ 20 (నినాదం):**
ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెం టనే అమలు చేయాలని హైదరాబా దులో నిర్వహించిన సమావేశంలో ఓయూ జేఏసీ కేయూజేఏసీ నాయకులు ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. గురువారం హైద రాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహిం చిన ఓయూజేఏసీ కేయూ జేఏసీ ఉద్యమ కారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమా వేశంలో నాయకులు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మినిస్ట్రీలో తెలం గాణ ఉద్యమకారులను గౌరవించుకుంటామని వారికి 20050 గజాల ఇంటి స్థలాన్ని అందిస్తామని ఉద్యమకారులు ఎవరు అడగకున్న హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని ఇప్పటివరకు ప్రభుత్వం నెరవేర్చలేదని వారు అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఇచ్చిన హామీని నెరవేర్చక పోవడం దౌర్భాగ్యమని 60 ఏళ్ల తెలం గాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం కో సం విలువైన జీవితాన్ని త్యాగం చేసి కేసు లకు బెదర కుండా తుపాకి తూటాలను ఎదురొడ్డి నిలిచిన ఉద్యమకారులను గౌర వించక పోవడం బాధాకరమని వారు తెలి పారు. తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగాలు బలిదానాలు చేసిన విద్యార్థి నా యకులు ఇప్పటికి ఆర్థికంగా మానసి కంగా దెబ్బ తిని ఉన్నారని కానీ రాజకీయ నాయకు లు మాత్రం ఎమ్మెల్యేలు ఎంపీలుగా పదవులు పొంది పబ్బం గడుపుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

# ఈ నిర్లక్ష్యానికి కారకులెవరు?





ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరు..?

**ఈవార్తకు స్పందించిన పంచాయతీ అధికారులు సిబ్బంది**

**గోవర్ధనగిరి గ్రామంలో చెత్తాచెదారంను శుభ్రం చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది**

**హుస్నాబాద్ నినాదం నవంబర్ 20:**
హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో వీధులలో పేరుకుపోయిన చెత్తచేదారం గ్రామపంచాయతీ సిబ్బంది తీయకపోవడంతో దుర్వాసన వెదజల్లి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని. నినాదం వార్తకు స్పందన పత్రికలో గురువారం ఈ నిర్లక్ష్యానికి కారకులెవరు అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది ఈ వార్తకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలో ప్రధాన విదులలో ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి రోడ్ల కిరువైపున వాహనదారులకు చెట్ల కొమ్మలు తాకడంతో ప్రమాదాలు గురవుతున్నాయని గ్రామస్తులు ఆరోపించడంతో ఆ చెట్ల కొమ్మలను తొలగించడం జరిగింది. ఈ పరిస్థితి ఒక గ్రామంలోనే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక గ్రామాలలో ఇలాంటి పరిస్తితి నెలకొని ఉంది దీనిపై ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి గ్రామాలలో ఉన్నటువంటి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిశుభ్రత పచ్చదనాన్ని పాటించవలసిన అవసరం ఉందని ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాన్ని చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని కోరుతున్నారు.

## విజన్ ఆర్గనైజేషన్ ద్వారా బాల్య వివాహాలపై అవగాహన

**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) నవంబర్ 20. (నినాదం):** భైంసా మండల పరిషత్ కార్యాలయంలో విజన్ సంస్థ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం బాల్య వివాహాల పైన అవగాహన సదస్సు ప్రదీప్ కుమార్ విజన్ సంస్థ ఆర్గనైజషన్ అనురాధ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఎంపీడీవో ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని గ్రామాలుగా తీర్చి దిద్దవలసిన బాధ్యత అందరిపైన ఉంది కావున గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు బాల్య వివాహాలు జరగకుండా ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని సుచించారు. అదేవిదంగా విజన్ సంస్థ సిబ్బంది అనురాధ మాట్లాడుతు బాల్య వివాహం నిషేధ చట్టం ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండి ఉండాలి.అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండి ఉండాలి ఆలోపు పిల్లలకు వివాహం జరిపిస్తే చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా తో పాటు 2సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుంది. బాల్య వివాహాలు మీ గ్రామంలో గాని చుట్టూ ప్రక్కల గాని లేదా మీ పరిసర ప్రాంతంలో కాని జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా అంగన్వాడీ టీచర్, విజన్ సంస్థ వారికి తెలియ జేయండి అని సూచించారు.

# కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

## రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్

**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 20 (నినాదం):** కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు అని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ అన్నారు. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో ముగింపులో భాగంగా,గురువారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు లక్ష్యంగా పెట్టుకొని చదువుకుంటే జీవితంలో ఏది చదివిన వృథా కాదని, ఉన్నత స్థానంలో ఉంచుతుందని చదువు



అలవాటుగా చేసుకుంటే ఆలోచన శక్తి, సృజనాత్మక పెరుగుతుందని, విద్యార్థులు కొంత సమయాన్ని పుస్తక పఠనం చేయడం వల్ల శాంతి, సహనం, చిత్తశుద్ధి అలవడుతుందన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఇండస్ట్రీకి కావాల్సిన వస్తువులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, మన దేశ పౌరులు బాగా చదువుకొని మన ఇండస్ట్రీలకు సంబంధించిన వస్తువులను మనమే తయారు చేసుకునే విధంగా తయారవ్వాలి అన్నారు.గ్రంథాలయంలో పుస్తక పఠనం వలన జ్ఞానం పెరుగుతుందని, తాను ఇదే గ్రంథాలయంలో మూడు సంవత్సరాలు పుస్తక పఠనం చేశానని తెలిపారు. రాతియుగం, చుక్కలు, చంద్రుడు, కథల పుస్తకాలు ,నవలలు చదివానని, విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తకాలు చదివి ప్రయోజకులు కావాలని తెలిపారు . అనంతరం ఆయన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ఖాన్, కార్యదర్శి బాలమ్మ, డి.ఎస్.పి స్పెషల్ బ్రాంచ్ టి. మల్లారెడ్డి, ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ యూసుఫ్ ఖాన్,ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీల పరమైన రిజర్వేషన్ల వల్ల బీసీలకు నష్టం



**మిర్యాలగూడ, నవంబర్ 20 (నినాదం):** రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42% చట్టబద్ధంగ సాధించాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుంది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. గురువారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థలలో 34 శాతం కేటాయించి బీసీలకు చట్ట సభల్లో అవకాశం కల్పించారన్నారు బడుగు బలహీన వర్గాల రాజకీయ, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడిన తెలుగుదేశం పార్టీ మళ్లీ తెలంగాణలో అధికారంలోకి వచ్చి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఆశాభావం వ్యక్తం చేశారు బీసీలను అవసరాలకు ఓటు బ్యాంకుగా చూస్తున్న కొన్ని రాజకీయ పార్టీలు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించకుండా పార్టీ పరంగా ఇస్తామని చెప్పడం సమంజసం కాదని అన్నారు బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలన్నారు . ఒకవైపు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా రిజర్వేషన్లు పెంచుతామని చెపుతుంటే రాష్ట్ర%శీ% లో మాత్రం కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాజకీయాలు చేయడం బీసీ ప్రధాని అని చెప్పుకొని రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న బిజెపి ద్వంద వైఖరి అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని బీసీలు ప్రతిపక్షం లోకి రాగానే బీసీ బిల్లు కోసం పోరాడుతున్న టిఆర్ఎస్ పార్టీలో తీరును హేయమైన చర్యగా భావిస్తున్నాం, ఇదేవిదంగా వ్యవహరిస్తే కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు బీసీలు తగిన గుణపాఠం చెప్పి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీని తిరిగి ఆదరించే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. దానికి అనుగుణంగా స్థానిక సంస్థల్లో ఫలితాలు ఉండబోతున్న అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల తనిఖీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, నవంబర్ 20(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ప్రభుత్వ పాఠశాలల్లో శుభ్రత, సురక్షితంపై 5.0స్పెషల్ క్యాంపియన్ పనులను రాష్ట్ర పరిశీలకులు ఎండి అబ్దుల్ హై పరిశీలించారు. గురువారం మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల, మహదేవ్ పూర్ మండలం బాలుర, బాలికల పాఠశాల, భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారం పాఠశాలను ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టిన వివిధ కార్యక్రమాల అమలు తీరు శుభ్రత కార్యక్రమాలు మౌలిక వసతులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు రికార్డ్స్ సక్రమంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు బడి వాతావరం ఆహ్లాదంగా ఉండాలని అన్నారు. తరగతి గదులు ల్యాబ్‌లు రికార్డు నిర్వహణ మధ్యాహ్న భోజనం సామాగ్రి పరిసరాలను పరిశీలించారు ఈ సందర్భంగా అబ్దుల్ హై మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ అంకిత భావంతో పనిచేయాలని విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. పదవ తరగతి పిల్లల మీద ప్రత్యేక దృష్టి సారించారని విద్యార్థులకు పోటీ పరీక్షలో రాణించే విధంగా తీర్చిదిద్దాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా సీఎంఓ సామల రమేష్, ములుగుపల్లి పాఠశాల హెచ్ఎం సాంబశివరావు గొల్లబుద్ధారం ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం రవీందర్ రెడ్డి, మహదేవ్ పూర్ గర్ల్స్ పాఠశాల హెచ్ఎం గంగుల శ్రీనివాస్ రెడ్డి బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం అనిల్ కుమార్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్‌లో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మహాదేవపూర్, నవంబర్ 20.(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్సి బాలుర వసతి గృహాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో చదువుతున్న పిల్లలకు అందిస్తున్న పోషక ఆహారం నాణ్యతను పరిశీలించారు. హాస్టల్ పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని వార్డెన్ కు సూచించారు. నాణ్యమైన గుడ్డును ఉడుకపెట్టి పిల్లలకు అందించాలని వసతి గృహం ఎప్పటికప్పుడు పరిశుభ్రత ఉండాలని వార్డెన్ కు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆమె వెంట మహాదేవపూర్ ఎంపీడీఓ ఏ రవీంద్రనాథ్. సిబ్బంది వున్నారు.

# పేద ప్రజల పక్షాన ప్రజా ఉద్యమాలు నడిపిస్తాం

### మావోయిస్టులను చంపుతూ నరహంతకులుగా మారుతున్న బిజెపి
### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 20 (నినాదం) :** సామ్రాజ్యవాదానికి, పెట్టిబడిదారులకు, భూ సామ్య పెత్తందారులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేసి ప్రజాద్యమాలు నడిపింది భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమేనని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణానికి చేరుకుంది ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటగా గర్జించిన పార్టీ సీపీఐ అన్నారు.బీజేపీ ఏ రోజు కూడా దేశం కోసం పోరాడలేదు అని,ఏ ఒక్క నాయకుడు కూడా ఒక్క రోజు జైలు కు వెళ్లలేదు కానీ,దేశభక్తి పేరుతో ఓట్లు అడుగుతారని విమర్శించారు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేమీ అమలు చేయలేదని దేశంలో ప్రజల మధ్య మత విద్వేశాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటుందని అన్నారు. దేశ సంపదను దాని అంబానీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతూ సంపన్నులు పెట్టేందుకే .దేశంలో నక్సలిజని అంతం చేయాలని దురాలోచనతో మావోయిస్టులను బూటక ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపుతూ నరహంతకులుగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. బూటకపు ఎన్ కౌంటర్ లతో మనుషులను చంపుకునే వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడా లేదని, మావోయిస్టులు ఏదైనా నేరాలు చేసివుంటే వారిని అరెస్ట్ చేసి చట్టబద్ధంగా విచారణ జరిపించాలని ఇలాంటి ఫేక్




ఎన్ కౌంటర్లు చేయడం విచారణకరమని బుట్టకపు ఎన్‌కౌంటర్‌లపై సమగ్ర విచారణ చేయాలని డిమాడ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. బాల నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి లోడంగి శ్రవణ్ కుమార్, ,కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,పబ్బు వీరస్వామి,కె ఎస్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి జగన్, గణేష్ నాయక్, జిల్లా యాదయ్య,గజాల లక్ష్మి నర్సింహా రెడ్డి,ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎం డి సయీద్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కంకయ్య, గిరిజన సమాఖ్య కార్యదర్శి దిరావత్ లింగనాయక్ మండల కార్యదర్శులు అంజనపల్లి రామలింగం,సహాయ కార్యదర్శి ధనవత్ శాంత, జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్ కుమార్, పుల్లంల అబ్రహం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లపట్ల వెంకన్న, మహిళా సమాఖ్య నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు, ఎర్రబోతు పద్మ, దాసర్ల దుర్గమ్మ,షమీమ్లు తదితరులు పాల్గొన్నారు.

## దసలి పట్టు పురుగుల పెంపకందారులను ఆదుకోవాలి

### బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి



**మహాదేవపూర్. నవంబర్ 20.(నినాదం):** ఇటీవల కురుసిన వర్షాలకు నష్టపోయిన దసలి పట్టు పురుగుల పెంపకం రైతులను ఆదుకోవాలని భాజపా రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి అన్నారు. గురువారం భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో చల్ల నారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన సుమారు 100 కుటుంబలకు చెందిన పేదవారు దసలి పట్టు పురుగుల పెంపకం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని గత నెలలో కురిసిన వర్షలకు,వాతావరణ మార్పుల కారణంగా దసలి గుడ్లకు వైరస్ వ్యాప్తి చెంది,కాయ పోసే దశలో చనిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు,దసలి పంటపై ఆధారపడి జీవించే వీరికి ఆర్థికంగా కుటుంబానికి 1లక్ష నుండి 2 లక్షల వరకు నష్ట పోయారని,ప్రభుత్వం వెంటనే వారి కుటుంబానికి 50,000 చొప్పున నష్ట పరిహారం అందిచలని అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలని దసలి గుడ్లు ఉచితంగా అందించాలని కోరారు.పట్టు పరిశ్రమ శాఖ లో ఉన్న500 పైగా ఉద్యోగాలను పట్టు పురుగుల పెంపకం దారుల కుటుంబాల పిల్లలకు అవకాశం కల్పించాలని నారాయణ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్,మండల ప్రధాన కార్యదర్శులు, బల్ల శ్రావణ్ కుమార్, లింగంపల్లి వంశీ,కోశాధికారి ఉదారి పూర్ణచందర్ బీజేపీ మండల నాయకులు,కన్నెబోయిన ఐలయ్య, చాగర్ల రవీందర్,దాడిగేలా వెంకటేష్, కొక్కు రాకేష్,పోషయ్య, రాకేష్, దసలిపట్టు రైతులు పాల్గొన్నారు.

# పొగమంచు తీవ్రత, ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం

### ఎస్సై గోవర్ధన్ హెచ్చరిక





**నల్లబెల్లి, నవంబర్ 20 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో వరుసగా పెరుగుతున్న పొగమంచు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నల్లబెల్లి ఎస్సై వి. గోవర్ధన్ సూచించారు. ఉదయం పూట పలుచటి మంచు కాదు, ఘనంగా పడుతున్న పొగమంచు కారణంగా రోడ్లమీద స్పష్టత గణనీయంగాతగ్గిపోతున్నదని, ఇది రహదారి ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించారు.గత కొన్ని రోజులుగా ఉదయం వేళల్లో విజిబిలిటీ 20 నుంచి 50 మీటర్ల వరకు మాత్రమే కనిపించే పరిస్థితి నెలకొంటోందని, ఇంత తక్కువ దూరంలో వాహనాలు, పాదచారులు గమనించడానికి డ్రైవర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితులు తప్పితే ఉదయం 8 గంటల వరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ప్రజల భద్రతకు ఎంతో మంచిదని సూచించారు.పొగమంచు సమయాల్లో వాహనదారులు తప్పనిసరిగా హెడ్‌లైట్స్ ఆన్‌లో ఉంచాలి, అత్యంత నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణించాలి, ముందున్న వాహనంతో భద్రతా దూరం పాటించాలి అని ఎస్సై గోవర్ధన్ సూచించారు. టూ-వీలర్ డ్రైవర్లు హెల్మెట్‌తో పాటు రిఫ్లెక్టర్ జాకెట్లు ధరించడం, ఫాగ్ లైట్లు ఉంటే వినియోగించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా అనుసరించాలని కోరారు. జాతీయ రహదారి మీద ప్రయాణించే సమయంలో పొగమంచు ప్రభావం మరింత ప్రమాదకరం. ఈ సమయంలో అనవసర ఒవర్‌టేకింగ్ చేయొద్దు. వాహన నియంత్రణ పూర్తిగా డ్రైవర్ చేతిలో ఉంటుంది కాబట్టి ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చు అని ఎస్సై గోవర్ధన్ పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసమే పోలీసులు అదనపు పర్యవేక్షణ చేపట్టినట్లు, అవసరమైన స్థానాల్లో స్టాఫ్‌ను మోహరించి రాత్రి-ఉదయం వేళల్లో రౌండ్లు పెంచుతున్నామని తెలిపారు. ప్రజలు స్వయంగా జాగ్రత్తలు తీసుకుంటేనే ప్రమాదాలను నివారించగలమని అన్నారు.

## వ్యాసరచన పోటీలలో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థి ప్రతిభ



**కోదాడ(నినాదం):** భగవాన్ సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ విద్యార్థి కె.గౌరీశ్రీ మంచి ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో మూడవ బహుమతి సాధించినట్లు కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరెస్పాండెంట్ వేణుగోపాల్ రావు లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరీశ్రీ ను చైర్మన్ రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరెస్పాండెంట్ వేణుగోపాల్ రావు, ప్రిన్సిపాల్ జీ వీ, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ పీ ఎన్ ఆర్ , క్యాంపస్ ఇంచార్జ్ మౌనిక లతో పాటు పలువురు లెక్చరర్లు అభినందించారు.

# నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి
### జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, నవంబర్ 20(నినాదం):** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సూచించారు.గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మండలంలోని మొగుళ్లపల్లి, అందుకు తండాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీపీసీ ఇన్‌చార్జ్‌లు తప్పనిసరిగా రైతులు తీసుకువచ్చే వరి కుప్పల తేమశాతాన్ని ప్రతిరోజూ ఖచ్చితంగా పరిశీలించాలని ఆదేశించారు. 17 తేమ శాతం వచ్చిన ప్రతి రైతుకు వెంటనే గన్నిబస్తాలు కేటాయించి, ఎలాంటి ఆలస్యం లేకుండా తూకం వేసి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, ఏ విధమైన జాప్యం, నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి, అందులో క్రింది వివరాలను రోజువారీగా స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. అదేవిధంగా రోజువారీ తేమశాతం నమోదు రిజిస్టర్ క్రమ పద్ధతిగా నిర్వహించాలని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మార్గదర్శకాల ప్రకారం సూచించిన ప్రొఫార్మాలకు అనుగుణంగా రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. రైతులకు జారీ చేసిన సీరియల్ నంబర్ల ప్రకారం ధాన్యం కొనుగోలు జరగాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు వెంటనే



తరలించాలని ఆయన సూచించారు. తదుపరి కోత జరుగుతున్న పొలాలలో హార్వెస్టింగ్ జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. కోత సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, యంత్రాల వినియోగంపై సమీక్ష నిర్వహించారు. మండల జిల్లా స్థాయి సమావేశాల్లో జారీ చేసిన మార్గదర్శకాలు, సూచనలను హార్వెస్టర్ యజమానులు ఆపరేటర్లు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తహసీల్దార్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, అలాగే డిసిఓ సిబ్బంది ప్రతిరోజూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి శ కిరణ్ కుమార్, డిఎం రాములు, చిట్యాల, మొగుళ్లపల్లి తహసీల్దార్లు ఇమామ్ బాషా, సునీత, సివిల్ సప్లైస్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# దారులపై ధాన్యం... ప్రమాదాలకు ఆస్కారం..

### ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్న వైనం
### రహదారులపై, గ్రామాలలో ప్రధాన రోడ్లపై యదేచ్చగా ధాన్యం ఆరబోత
### నిత్యం ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు

**కోదాడ/అనంతగిరి (నినాదం):** ప్రమాదాలు ఎక్కడి నుండి వస్తాయో ఎవరికి ఏమి జరుగుతుందో ఎవరు ఊహించరు. కాని రోడ్డు ప్రమాదాలు మాత్రం మన అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్ల సంభవిస్తాయన్న విషయం మాత్రం జగమెరిగిన సత్యం. రోడ్డు ప్రమాదలకు శతకోటి కారణాలుండగా ఇటీవల సంభవిస్తున్న ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్లపై ధాన్యం కుప్పలుగా పోసి ఎండబెట్టడమే వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం. అనంతగిరి మండలం కేంద్రం నుండి అమీనాబాద్, త్రిపురవరం మీదుగా వల్లాపురం వెళ్లే ప్రధాన రహదారి, చనుపల్లి నుండి అనంతగిరి మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారి అడుగడుగునా ధాన్యం కుప్పలు ఆరబోశారు.రైతులు కష్టపడి తమ పంట పొలాలలో పండించిన దాన్యాన్ని రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ అరబోస్తు రాత్రి వేళ కుప్పగా



చేస్తుండడంతో అవి గమనించని వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని పలువురు భాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేసారు. మూడు రోజుల క్రితమే పాలవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రోడ్డుపై పోసిన ధాన్యం రాసి కనిపించక ట్రాక్టర్ రాసి పైకి ఎక్కించడంతో మృత్యువాత పడ్డ సంగతి తెలిసిందే. దీనికి తోడు ధాన్యం కుప్పలపై కప్పే నల్లటి పట్టా కప్పి ఉంచుతున్నారు. రాత్రి వేళల్లో కన్పించక వాహనదారులు ప్రమాదాలకు గరయ్యే ఆస్కారం ఉంది. ముఖ్యంగా హనదారులు అధికంగా ప్రమాదాల భారిన పడుచున్నారని పలువురు తెలిపారు.ఇంత జరుగుచున్న పంట నూర్పిడి కోసం రోడ్డు ఆక్రమణలపై సంభందిత అధికారులు గాని లేదా ప్రభుత్వంగాని ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వరి ధాన్యం ఆరబోయకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు తమ ఆక్రందనను వ్యక్తం చేస్తున్నారు.

**రైతులు సహకరించాలి రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టవద్దు...**
**- అనంతగిరి ఎస్సై నవీన్‌కుమార్**



రోడ్ల పైన ధాన్యాన్ని ఆరబెట్టడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంటుంది ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రాత్రి పగలు ప్రయాణాలు జరుగుతూ వుంటాయి అనంతగిరి మండలం రైతులు ఎవరూ కూడా రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టవద్దు. ధాన్యాన్ని తమ పొలాలలో ఆరబెట్టుకోవాలి అని లేదా ధాన్యం కేంద్రాల వద్దకు తరలించాలని సూచించారు. రహదారిపై ప్రయాణించే వాహనదారులను ఇబ్బందులకు గురి చేయవద్దు. రోడ్లపై ధాన్యాన్ని ఉంచిన రైతులు త్వరగా ఖాళీ చేయాలని హెచ్చరించారు.రైతులు అందరూ సహకరించాలని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు

## ఘనంగా ఎర్నేని జన్మదిన వేడుకలు



**కోదాడ (నినాదం):** కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు జన్మ దిన వేడుకలు గురువారం కోదాడ పట్టణం లోని ఆయన నివాసం లో ఎర్నేని యువ సేన, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమాను లు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువసేన ఆధ్వర్యంలో దేవాలయం లో పూజలు నిర్వహించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కటింగ్ వేడుకల్లో భారీగా పాల్గొని పూల మాలలు బొకే లతో ఎర్నేని కి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు నలజాల శ్రీనివాసరావు,నంబూరి సూర్యం, మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, తీపిరిశెట్టి రాజు, కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్,ఖాజా,కర్రి శివ సుబ్బారావు, నేమ్మాది దేవమణి ప్రకాష్, కారింగుల అంజన్ గౌడ్, పిల్లుట్ల శ్రీనివాస్,గంధం పాండు, మేకపోతుల సత్యనారాయణ గౌడ్, మల్లెల బ్రహ్మయ్య, మందలపు శేషు, అల్తాఫ్ హుస్సేన్, బాయ్ జాన్, రావేళ్ళ కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్, లైటింగ్ ప్రసాద్, వేమూరి విద్యాసాగర్ తదితరులు ,మహిళ అభిమానులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంటుకు
## గొండ్రియల విద్యార్థి ఎంపిక



**కోదాడ/అనంతగిరి (నినాదం):** పెద్దపల్లి జిల్లాలో ఈనెల 26 నుండి 28 వరకు జరుగునున్న రాష్ట్రస్థాయి జూనియర్ వాలీబాల్ టోర్నమెంట్ కు అనంతగిరి మండలం గొండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని జి నిహారిక ఎంపిక కావడం అభినందనీయమని మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం నిహారికను పాఠశాల బృందం, గ్రామ ప్రజలు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో బొమ్మలరామారంలో నిర్వహించిన అండర్ 14 వాలీబాల్ బాలికల విభాగంలో సైతం నిహారిక ప్రథమ స్థానం సాధించినట్లుగా గుర్తు చేశారు.

# పంకెనలో పోలీసుల కార్డెన్ సెర్చ్

### పది లీటర్ల గుడుంబా స్వాధీనం
### నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్
### సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



**మహాదేవపూర్, నవంబర్ 20,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలోని పంకెన పంకెనగ్రామంలో పోలీసులు కార్డెన్ చర్చ నిర్వహించారు. కాటారం డి.ఎస్.పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు పలిమేల ఎస్సై జె రమేష్ పంకెన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పి సూర్యానారాయణ గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలోని సీసీ కెమెరాల పనితీరును ఆయన పరిశీలించారు. పనిచేయని సీసీ కెమెరాలను గ్రామస్తులు రిపేరు చేయించుకోవాలని అలాగే కొత్త సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిషేధిత పదార్థాలైన గుడుంబా గంజాయి గుట్కాలను ప్రోత్సహించవద్దని ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. యువత ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గ్రామస్తులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు గ్రామంలోకి కొత్తవారు ఎవరైనా వచ్చినా తమకు సమాచారం అందించాలని ఊరు నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన ఆ సమాచారం పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఊరిలో ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్డెన్ చర్చిలో 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు అలాగే నెంబర్ ప్లేట్ లేని పది వాహనాలను సీజ్ చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు,పంకెన ఎస్ఐ రమేష్, మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, రెండవ ఎస్ ఐ శశాంక్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, స్పెషల్ పార్టీ పోలీసులు సివిల్ పోలీసులు పాల్గొన్నారు

## స్మశాన వాటికలో వసతుల కోసం బిజెపి నిరసన



**గోదావరిఖని నవంబరు 20 (నినాదం):** గోదావరిఖని స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు ఏమి లేవని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ మండల బీజేపీ అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో గురువారం స్మశాన వాటిక వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అంత్యక్రియలకు వచ్చే ప్రజలకు తాగునీరు, విద్యుత్, స్నానాల గదులు, రహదారి వంటి వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పార్టీ నేతలు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ స్మశానంలో తక్షణం నీటి సదుపాయం, లైటింగ్, మంచినీటి ట్యాంకులు, , రహదారి వంటి వసతులు ఏర్పాటు చేయాలని కార్పొరేషన్‌ను డిమాండ్ చేశారు. ఒక రూపాయికే నిర్వహించిన దహన సేవలను రద్దు చేయడం ప్రజలపై భారం మోపిందని ఆమె విమర్శించారు. కూల్చివేతలకు ప్రాధాన్యం ఇస్తున్న స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్యులు భాస్కర్ రెడ్డి, మిట్టపల్లి సతీష్, బీరగోండ అబ్బ, బోడకుంటి సుభాష్, పిడుగు కృష్ణ, గోగుల రవీందర్ రెడ్డి, సిలువేరి అంజి, కోడూరి రమేష్, మచ్చ విశ్వాస్, కోశాల నరసింహారెడ్డి, ఇరుగురాల శివకుమార్, ఈదునూరి చిరంజీవి, మామిడి వీరేశం, గంగరాజు, దండు పవన్ సాయి, జక్కుల పద్మ, జక్కుల ప్రవీణ్, ఏరుకొండ తిరుపతి, బియ్యాల మహేందర్, బంగారి సుశీల్, మేడ ప్రభాకర్ రెడ్డి, ఇప్ప నరసింహులు, బుంగ మహేష్, రాజకుమార్ చారి, రఘు, సురేష్, రమాకాంత్, పల్లికొండ సాగర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగర పాలక సంస్థ హెచ్చరిక

**-ఆస్తి పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ**



**గోదావరిఖని నవంబరు 20 (నినాదం):** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలు ఉన్న గృహ యజమానులు తక్షణమే పన్ను చెల్లించాలని కమిషనర్ సూచించారు. నగర అభివృద్ధి పనులు సజావుగా కొనసాగేందుకు పన్నులు సకాలంలో చెల్లించడం అందరి బాధ్యత అని అధికారులు తెలిపారు. పన్ను బకాయిదారులకు ఇప్పటికే రెడ్ నోటీసులను జారీ చేసినట్లు మున్సిపల్ అధికారులు వెల్లడించారు. ఈ నోటీసులను గంభీరంగా పరిగణించి వెంటనే స్పందించాలని హెచ్చరించారు. పన్ను చెల్లించని పక్షంలో సంబంధిత గృహాలకు మున్సిపల్ సేవలు నిలిపివేయడంతో పాటు చట్టపరమైన చర్యల అనంతరం ఆస్తులు జప్తు చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. పన్ను చెల్లించడానికి నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కౌంటర్లు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. కార్యాలయానికి రాలేని పౌరులు మీసేవా కేంద్రాలు, వార్డు అధికారుల వద్ద ఉన్న హ్యాండ్‌హెల్డ్ యంత్రాలు లేదా https://emunicipal.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రెండో అర్ధ సంవత్సరపు పన్ను పెనాల్టీ లేకుండా చెల్లించేందుకు ఈ నెలాఖరువరకు మాత్రమే అవకాశం ఉన్నందున, జరిమానాలు మరియు జప్తుల నుంచి తప్పించుకోవాలంటే వెంటనే పన్నులను చెల్లించాలని నగర పాలక సంస్థ విజ్ఞప్తి చేసింది.

## సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలి

**-నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**

**-మంథని ఎస్ఐ రమేష్**

**మంథని టౌన్ నవంబర్ 20 (నినాదం):** మంథని పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రజలు ,యువత సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ రమేష్ తెలిపారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా పోస్టులు, కామెంట్లు పెడుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు.ఇటువంటి చర్యల వల్ల ప్రజల ప్రశాంత జీవనానికి, శాంతి, భద్రతలకు ప్రమాదకరమని శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసే సమాచారం నిజమా కాదా అని ధృవీకరించుకోకుండా ఇతరులతో పంచుకోవడం వలన ఘర్షణలకు దారితీస్తుందన్నారు. ఇతరులను ప్రేరేపించే వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు కారణమయ్యే వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అందరూ సోషల్ మీడియాను బాధ్యతగా ఉపయోగించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో ఏవైనా ప్రేరేపించే పోస్టులు ఉన్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.సమాజంలో శాంతి, సహనం పాటిస్తూ ఒకరికొకరు గౌరవ విస్తూ ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అయన స్పష్టం చేశారు.

# రామగుండంలో బుల్డోజర్ పాలన నడుస్తుంది

**25న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం**

**దారి మైసమ్మ దేవాలయాలను కూల్చిన వారిపై కేసులు నమోదు చేయాలి...**

**సింగరేణి నిర్మాణం చేస్తున్న వ్యాపార సముదాయాలు చిరువ్యాపారులకు ఉచితంగా ఇవ్వాలి**

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని నవంబరు 20 ( నినాదం):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల సముదాయాలు కుల్చి వారి జీవితాలను రోడ్డున పడేసారని దారి మైసమ్మ దేవాలయాలను కుల్చి ప్రజల మనోభావాలను దెబ్బతీసారు,గత రెండేళ్లుగా రామగుండం లో బుల్డోజర్ పాలన సాగుతుందని గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి నిర్మాణం చేస్తున్న నూతన వ్యాపార సముదాయాలు కుల్చివేత గురైన చిరువ్యాపారులకు ఉచితంగా అందించాలని, అదే విధంగా దారి మైసమ్మ గుడులను కుల్చిన వారిపై కేసులు నమ్మోదు చేయాలని దినికి పూర్తి బాధ్యలైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఈ నెల 25 వ తేదినా బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తామని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హెచ్చరించారు. గత రెండు సంవత్సరాలుగా పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల కుల్చివేతల పర్వం సాగుతుందన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 46 మైసమ్మ గుడ్లను ఎవరు కూల్చారు... ఖచ్చితమైన ప్రకటన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపై ఉందని అన్నారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసేలా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక చౌరస్తా, గాంధీ నగర్ ఎన్టీసీసీ ఏరియాలో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణం చేస్తున్న దుకాణాలు చిరు వ్యాపారులకు ఉచితంగా అప్పగించాలని డిమాండ్ చేశారు. మైసమ్మ గుడుల నిర్మాణం చేపడుతున్న వారు గుడులను ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ అధికారులతో లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని అన్నారు. హిందుత్వ భావజాలంతో ముడిపడి ఉన్న మైసమ్మ దేవాలయాలు ఇబ్బందులు కలిగితే అల్లర్లు గొడువలు జరిగే అవకాశం ఉందన్నారు. చిరు వ్యాపారులకు సింగరేణి దుకణాల సముదాయంలో ఉచితంగా దుకణాలు అందించాలని, దారి మైసమ్మ గుడులను కుల్చివేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేపడుతున్నట్లు చెప్పారు.

ఈ విలేఖరుల సమావేశంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్ బోడ్డు రవీందర్ కల్వచర్ల కృషవేణీ, గాధం విజయ, బాదె అంజలి, జనగామ కవిత, సరోజిని, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, అచ్చే వేణు, జక్కుల తిరుపతి, పిల్లి రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, బుర్రి వెంకటేష్ ,దొమ్మేటి వాసు, ఆర్యనపల్లి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, యాసర్ల తిమ్మెతి, కిరన్ జీ,చింటూ, బచ్చాల రాములు, ఆవునూరి వెంకటేష్ , ముద్దసాని సంధ్యా రెడ్డి, గుర్రం పద్మ, శాంత,లక్ష్మి కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**జీవనోపాధి కోల్పోయిన అస్లాంకు**

## వి.హెచ్.ఆర్.ఫౌండేషన్ చేయూత

**10,000 ఆర్థిక సాయం చేసిన హరీష్ రెడ్డి**



**గోదావరిఖని నవంబరు 20 (నినాదం):** గోదావరి ఖని సీతానగర్‌లో ఆటో దగ్ధమై జీవనోపాధి కోల్పోయిన డ్రైవర్ అస్లాం కుటుంబానికి వి.హెచ్. ఆర్. ఫౌండేషన్ 10,000 ఆర్థిక సహాయం అందించింది. వి. హెచ్.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రెడ్డి స్వయంగా అస్లాం ఇంటికి వెళ్లి ఈ సాయాన్ని అందజేశారు.ఆటో డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారని హరీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన నెలకు రూ.12,000 డ్రైవర్లకు అందక రెండు సంవత్సరాలు గడిచినా అమలు కావడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపద వచ్చినా ఫౌండేషన్ తరఫున తోచిన సాయం అందిస్తామని అన్నారు.ఇప్పటివరకు ప్రమాదాలు, అకాల మరణాలు జరిగిన పది కుటుంబాలకు ఫౌండేషన్ ద్వారా రూ.10,000 చొప్పున సహాయం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, మెరుగు చంద్రమౌళి, కృష్ణస్వామి, వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, బోట్ల పోషం, కడారి శ్రీహరి, అనూ భాయ్, ఎలకపల్లి అంజయ్య, మధు, బండి రాజు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

**మెగా ఆయిల్ చేంజ్ ఆఫర్‌ను**

## సద్వినియోగం చేసుకోండి

**1 లీటర్ ఆయిల్ కి 1 లీటర్/డీజిల్ ఫ్రీ**

**చిన్నకల్వల పిఎసిఎస్ చైర్మన్ మోహన్ రావు**



**సుల్తానాబాద్, నవంబర్ 20 (నినాదం):** మెగా చేంజ్ ఆఫర్‌ను రైతులందరూ సద్వినియో గం చేసుకోవాలని చిన్నకల్వల పిఎ సిఎస్ చైర్మన్ మోహన్ రావు రైతులకు పిలుపునిచ్చారు. మెగా ఆయిల్ చేంజ్ ఆఫర్ లో పాల్గొని 1 లీటర్ ఆయిల్ కి 1 లీటర్ పెట్రోల్/ డీజిల్ ఫ్రీగా పొందండి అని అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలం దేవు నిపల్లి గ్రామంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ పి ఎస్ ఎస్ చిన్నకల్వల ఐఓ సీఎల్ బం క్ వారి ఆధ్వర్యంలో మెగా ఆయిల్ చేంజ్ ఆఫర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పిఎసిఎస్ చైర్మన్ మోహన్ రా వు, సీఈవో వల్ల కొండ రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, సర్వో ఆయిల్, ఇండియన్ ఐఓసీఎల్ చేపట్టిన ఆయిల్ అమ్మకంలో భాగంగా1 లీటర్ ఆయిల్ కొనుగోలుపై 1లీటర్ పెట్రోల్ ఫ్రీ, డీజిల్ వాహనాల ఆయిల్ కొనుగోలు పై డీజిల్ ఫ్రీ కార్య క్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ అవకాశం శుక్రవా రం వరకు కొనసాగుతుందని రైతులందరూ విని యోగించుకొని లబ్ధిపొందాలని అన్నారు. ఈ కా ర్యక్రమంలో కంపెనీ సేల్స్ మెన్ రాజేశ్వరరావుతో పాటు సిబ్బంది, రైతులు వినియోగదారులు పాల్గొ న్నారు.

## నారా ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన జీవన్ రెడ్డి



**ధర్మారం నవంబర్ 20 ( నినాదం):** మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ వైస్ ఎంపీపీ నారా ప్రభాకర్ సీనియర్ నాయకులు అనారోగ్యంతో మృతి చెందారని తెలుసుకొని ఈ రోజు మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ టి జీవన్ సీనియర్ నాయకులు తమతో ఉన్న అనుబంధాన్ని పంచుకుంటూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు వారి తో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డితో పాల్గొన్నారు.

## అరుదైన గౌరవం దక్కింది

**ఫ్యాక్స్ చైర్మన్ శ్రీ గిరి శ్రీనివాస్**

**ఉత్తమ చైర్మన్ అవార్డును అందుకున్న శ్రీగిరి**



**సుల్తానాబాద్, నవంబర్ 20(నినాదం):** ఉత్తమ చైర్మన్ అవార్డు దక్కడంతో సంఘానికి అ రుదైన గౌరవం దక్కిందని సింగిల్ విండో చైర్మన్ శ్రీ గిరి శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాదులో 72వ సహకార వారోత్సవాలను పురస్కరిం చుకొని సుల్తానాబాద్ పిఎసిఎస్ ను దశల వారీగా అభివృద్ధి చేసిన చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ కు ఉత్తమ చైర్మన్ అవార్డునుప్రధానం చేశారు.అనంతరం సం తోషంగా ఆయన మాట్లాడుతూ, సహకార సంఘ సభ్యులు 2103 నుండి 3530 మందికి పెరిగాయ ని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు3 నుండి10 కేంద్రాలుగా విస్తరించబడ్డాయని అన్నారు. రైతుల కు రుణాలు 4 కోట్ల 11 లక్షల నుండి 13 కోట్ల వర కు పెరిగాయని , దీర్ఘకాలిక రుణాలు 3 కోట్ల 65 లక్షల నుండి 28 కోట్ల రుణాలు ఇచ్చామని అన్నా రు. 4 గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ 13 గదులు నిర్మించమన్నారు. అలాగే పెట్రోల్ బంక్ నిర్మాణం, సూ పర్ మార్కెట్, వాటర్ ప్లాంట్ ప్రారంభించి ప దిమందికి ఉపాధి కల్పించామని అన్నారు. గత 5 సంవత్సరాలుగా ఆరు శాతం డివిడెంట్ రూపంలో సంఘ సభ్యులకు బ్యాంకు ఖాతాలో జామ చేశా మని అన్నారు. సంఘ సభ్యులు సహకారంతో సంఘానికి అరుదైన గౌరవం దక్కిందని అన్నారు. సంఘ అభివృద్ధికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయరమణారావుకి, కేడీసీసీ బి జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్ తో పాటు అధికారులకు పాలకమండలి సభ్యులకు సిబ్బంది కి రైతులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తె లిపారు.

**సింగరేణి యాజమాన్యం**

## కార్మికుల పట్ల శాపంగా మారింది

**-సి.ఐ.టి.యు.రాష్ట్ర అధ్యక్షుడుతుమ్మల రాజారెడ్డి**



**గోదావరిఖని నవంబరు 20 ( నినాదం):** సింగరేణి యాజమాన్యం జారీ చేస్తున్న కొత్త కొత్త ఆదేశాలతో కార్మికులపై ఒత్తిడి పెంచుతూ, లాభాల్లో నడుస్తున్న సంస్థను వెనక్కు నెడుతోందని సి.ఐ.టి.యు. రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి విమర్శించారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యాజమాన్యం చర్యల వల్ల సంస్థ మళ్లీ ఇరువై ఏళ్ల క్రితం పరిస్థితులకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మెడికల్ బోర్డును ఆరు నెలలుగా నిర్వహించకపోవడంతో డ్యూటీలు చేయలేని కార్మికులు ఒక్కొక్కరూ భారీ నష్టాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే మెడికల్ బోర్డును పునఃప్రారంభించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆరేపల్లి రాజమౌళి, మేదరి సారయ్య, జంగంపల్లి మల్లేష్, శ్రీహరి, చంద్రశేఖర్, పేరుక సదానందం, వెంకటస్వామి పాల్గొన్నారు.

## డిజిపి శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 20(నినాదం):** 2025 సంవత్సరం జనవరి నుండి సెప్టెంబర్ వరకు నెలల క్రైమ్ రివ్యూ మీటింగ్ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడింది.ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా నేర పరిస్థితులు, కేసుల విచారణ పురోగతి, శాంతి భద్రతా చర్యలు, మహిళా–శిశు భద్రత, సైబర్ నేరాల నియంత్రణ వంటి ముఖ్య అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ హాజరై, జిల్లా నేర గణాంకాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తుల పురోగతి మరియు నేర నియంత్రణ కోసం చేపడుతున్న చర్యల వివరాలను సమర్పించారు. డీజీపీ జిల్లాల వారీగా పనితీరును పరిశీలించి, దర్యాప్తుల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు వేగవంతమైన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ.. ముధోల్ బాసర ప్రాంతాల్లో కూడా రాత్రి పెట్రోలింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల భద్రత మా ప్రాధాన్యం అని పేర్కొంటూ, ఎలాంటి నేరాలకు తావులేకుండా నిర్మల్ పోలీస్ శాఖ మరింత కట్టుదిట్టమైన చర్యలను అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.” ఈ ఆన్లైన్ క్రైమ్ రివ్యూ మీటింగులో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ పాల్గొన్నారు.

## పుస్తకాలే ప్రియనేస్తాలు.. విద్య అనేది గొప్ప ఆయుధం

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**





**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 20 (నినాదం):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గ్రంధాలయ నూతన భవన నిర్మాణం కోసం డి.ఎం.ఎఫ్.టి ద్వారా రూ.1 కోటి 50 లక్షల రూపాయల నిధులతో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుని శాలువాతో సన్మానించి, నిప్పుల వాగు గ్రంధాన్ని బహుకరించారు.జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వారం రోజులపాటు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు, ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేసుకుని,జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వం గ్రంథాలయాలను పూర్తిగా విస్మరించిందని,వివిధ ప్రాంతాల ప్రజలు మైగ్రేట్ అయి, ఇక్కడే నివాసం ఏర్పాటు చేసుకోవడం వలన దినదినం పెద్దపల్లి పట్టణ జనాభా పెరిగిపోతుందని తెలిపారు.

30,40 సంవత్సరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి, జిల్లా కేంద్ర గ్రంథాలయానికి 12 గుంటల స్థలాన్ని కేటాయించి,ఒక కోటి 50 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సంవత్సరం లోపు బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఎం.ఈ.ఓ సురేందర్ కుమార్,మాజీ కౌన్సిలర్లు,గ్రంథాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు**

## సహకరించాలని ఎమ్మెల్యేకు బి.జె.పి నేతల వినతి



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 20 (నినాదం):** హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ బీ.జె.పి నేతలు స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావును గురువారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బి.జె.పి నేతలు మాట్లాడుతూ, తన రాజ్య సంరక్షణ, ప్రజల కోసం నిరంతరం తపించిన వీరుడిగా శివాజీ ప్రఖ్యాతి గడించారన్నారు.తాను నమ్మిన హిందూ ధర్మంకోసం ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా,తల్లి జిజియా మాతకు ఇచ్చిన మాటను నిలబెట్టి మొఘలు సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడని గుర్తుచేశారు. అటువంటి ధీశాలీ విగ్రహాన్ని జిలా కేంద్రంలో ఏర్పాటు చేసుకున్నట్లయితే భావిభారత యువతకు స్ఫూర్తిగా ఉంటుందని తెలిపారు. పెద్దపల్లికి వన్నెతెచ్చే విధంగా విగ్రహం ఉండేలా చూడాలని వారు ఎమ్మెల్యేకి సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సైతం వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు,తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపతరావు,వేల్పుల రమేష్, పెంజర్ల రాకేష్,మేకల శ్రీనివాస్,వొల్లే తిరుపతి,కావేటి రాజ గోపాల్, ఈర్ల శంకర్,ఎర్రోళ్ల శ్రీకాంత్, వేల్పుల రాజన్న పటేల్, ఉప్పు కిరణ్,మహంత కృష్ణ, గుడ్ల సతీష్, ముంజ రాజేంద్రప్రసాద్, పడాల శ్రీనివాస్,గాదాసి సతీష్, శిలారపు మహేష్, బండి రాజశేఖర్, కుక్క అంజి,ఆనంద్ రావు, శానగొండ సంపత్ చారి,మొసంపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి పిహెచ్‌సి కేంద్రాన్ని సందర్శించిన జిల్లావైద్యాధికారి వాణిశ్రీ



**సుల్తానాబాద్, నవంబర్ 20(నినాదం):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వాణిశ్రీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ముఖ్యంగా ఏ. ఆర్. వి వ్యాక్సిన్ ప్రతి ఆరోగ్య కేంద్రంలో స్టాక్ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ భవా ని, ఉప మాస్ మీడియా అధికారి ఎస్ వెంకటేశ్వ ర్లు తదితరులు పాల్గొన్నారు.

**దివంగత జర్నలిస్టు కూతురు**

## పెళ్ళికి సహచరుల చేయూత

**రూ.25వేల ఆర్థికసహాయం**



**పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 20 (నినాదం):** దివంగత టివి జర్నలిస్ట్ జనగామ నిరంజన్ కూతురు వివాహానికి సహచర జర్నలిస్టులు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం నిరంజన్ సతీమణి ఉమా రంజన్, కుమారుడు అనుదీప్ ఇతర కుటుంబ సభ్యులను కలిసి సేకరించిన నగదును అప్పగించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ,అనేక సంవత్సరాలు టివి జర్నలిస్టుగా పనిచేసిన నిరంజన్ ప్రజా సమస్యలను,అవినీతిని వెలుగులోకి తీసుకువచ్చాడని గుర్తు చేశారు.20 యేళ్ళకు పైగా జర్నలిస్టుగా కొనసాగినప్పటికీ ఆయన ఆర్థిక పరిస్తితి అంతంత మాత్రమేనన్నారు. ఆయన మరణం తర్వాత కుటుంబ గడవడం కష్టంగా మారిందని,ఈ నేపథ్యంలో కుమార్తె వివాహం జరగనుండగా తామంతా ముందుకు వచ్చినట్లు వివరించారు.తోటి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ క్లబ్ కట్టుబడి ఉంటుందని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా నిరంజన్ కుమార్తె వివాహం ఈనెల 27 న యాదగిరిగుట్ట నరసింహస్వామి దేవస్థానంలో జరగనుంది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్,ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్,తిర్రి తిరుపతి గౌడ్,కోశాధికారి ఆరెల్లి మల్లేష్,సీనియర్ జర్నలిస్టులు బొల్లబత్తుల రాజేందర్,అంకరి ప్రకాష్, కీర్తి రమేష్,లైశెట్టి రాజు,కత్తెర్ల తిరుపతి యాదవ్,అనకట్ల ప్రసాద్,ముద్దసాని సమ్మయ్య,లచ్చన్న,సాబీర్ పాషా, సుధాకర్ గౌడ్,సుంకె రాజు,అవునూరి సంపత్,నాగపురి తిరుపతి, మారుపాకల అంజి,కొయ్యడ తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం... ఆరోగ్యం

**బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్**



**సుల్తానాబాద్, నవంబర్ 20నినాదం):** క్రీడలతో మానసికోల్లాసం, ఉత్సాహాన్ని కలిగిస్తాయని, ఆరోగ్యం పెంపొందుతుందని బిజెపి నాయ కుడు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ది వంగత భారతీయ జనతా పార్టీ నాయకుల స్మా రకర్థం పెద్దపల్లి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ రెండవ లీగ్ మ్యాచ్ ను మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ, క్రీడలతో శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదీ మహేందర్ యా దవ్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ ,చిట్ట వేణి సాదయ్య, వలస సాయి కిరణ్ నిర్వాహకులు ది లీప్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు మావే

**25 ఏళ్లుగా హుజురాబాద్ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకున్నారు**

**రైతు గోస ను పట్టించుకోని ప్రభుత్వం**

**నియోజకవర్గం అభివృద్ధి ఈటెల చేసిందే**

**జమ్మికుంట మీడియా సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్**



**జమ్మికుంట, నవంబర్ 20 (నినాదం) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ అభివృద్ధి మాత్రం జరగడంలేదని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు బిజెపి నేత ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటెల రాజేందర్ మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి మొదలుకొని అన్ని స్థానాలు మేమే గెలుచు కుంటామని ఏ ఒక్క సీటును కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈటల పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గం లో నిలబడిన ప్రతి అభ్యర్థిని మేమే గెలిపించామని భవిష్యత్తులో కూడా ఇదే పునరావృతం అవుతుం దని ఆయన తెలిపారు. ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎన్నికల్లో నిలబెడతామని నిలబెట్టడమే కాకుండా ఆయన గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తానని రాజేందర్ అన్నారు.

**రైతు గోస పట్టించుకోని ప్రభుత్వం..**

పంటలు చేతికి వచ్చినప్పటికీ సరైన సమయంలో కాటాలు జరుగుతలేదని మిల్లులో రోజుల తరబడి దాన్యం దింపుకోకుండా మిల్లర్లు ఇబ్బంది పెడుతున్నారని క్వింటాలకు 8 కేజీల తరపు తీస్తున్నారని ఆరుగాలం కష్టపడి రైతు పండిస్తే ఈ దోపిడీ ఏంది అని ఆయన ప్రశ్నించారు. సన్నబడ్లకు ఇస్తానన్న 500 రూపాయల బోనస్ ఇంతవరకు ఇవ్వలేదని ఈసారైనా ప్రతి రైతుకు అందించాలని ఆయన కోరారు. రెండు లక్షల రుణమాఫీ ఇంకా పెండింగ్లో ఉందని వర్షాలు పడి వరి మునిగిపోయిందని తుఫాను తో పంట మట్టిపాలు అయిందని నష్టపోయిన రైతులకు మీరు ప్రకటించిన పదివేల రూపాయలను వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి విషయంలో కూడా రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేపట్టాలని ఏడు క్వింటాళ్ల నిబంధన లేకుండా కొనుగోలు చేయాలని ఆయన సీసీఐ ని కోరారు.

**మెజార్టీ సీట్లు సాధిస్తాం..**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యధిక వార్డు మెంబర్లు సర్పంచుల ను ఎంపీటీసీ ఎంపీపీ జడ్పీటిసి లను గెలిపించు కుంటామని ఈటెల ధీమా వ్యక్తం చేశారు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని రెండు మున్సిపాలిటీలలో కూడా బూతు పటిష్ఠం చేసుకుని గెలిపించుకుంటామని 107 గ్రామపంచాయతీలలో మెజార్టీ సీట్లను గెలిచే సత్తా మాకే ఉందని ఈటల పేర్కొన్నారు. త్వరలోనే కార్యకర్తలతో మీటింగ్ ఏర్పాటు చేసుకుంటామని హుజరాబాద్ నియోజకవర్గం ప్రజలు మా అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

**మీడియాలో, సోషల్ మీడియాలో మాకు ప్రచారం అవసరం లేదు...**

ప్రజల సమస్యలు పరిష్కరిస్తే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని చెయ్యని పనులను చెప్పుకోవడం అలవాటు లేదని అనవసరమైన ప్రచారం కోసం సోషల్ మీడియాను మీడియాను వాడుకోమని ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. గత 25 సంవత్స రాల లో హుజురాబాద్ నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందిందో నేను వేసిన రోడ్లను కట్టించిన హాస్పిటల్స్ ను చూస్తే తెలుస్తుందని అప్పటి అభివృద్ధి తప్ప ఇప్ప టివరకు ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేం దర్ రాజు మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ జమ్మికుంట మాజీ బిజెపి పట్ట ణ అధ్య క్షుడు జేడి మల్లేష్ జిల్లా మహిళా నాయకురాలు కంకణాల రమారెడ్డి, నాయ కులు పల్లపు రవి ఇటిక్యాల సరూప నారాయణ షఫీ ఖాన్ మౌటం వెంకటేష్ హుజురా బాద్ మాజీ బిజెపి పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు మోడం రాజు తూడి రవిచం ద్ర రెడ్డి పసునుటి శివ తో పాటు సుమారు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆహార భద్రతలో భాగంగా దేశంలోని 80 కోట్ల మంది పేద ప్రజలకు ప్రయోజనం

**కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి**



నల్లగొండ ప్రతినిధి, నవంబర్20 (నినాదం) : ఆహార భద్రతలో భాగంగా దేశంలోని 80 కోట్ల మంది పేద ప్రజలకు ప్రతినెల 5 కిలోల ఉచిత బియ్యాన్ని ఇస్తున్నట్లు కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. గురువారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ కోవిడ్ మహా విపత్తులో ఏ ఒక్కరూ ఆకలితో చనిపోకూడదన్న ఉద్దేశంతో ఆహార భద్రత కింద పేద. ప్రపంచంలో ఏ దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పేదలకు ప్రతినెల 5 కిలోల బియ్యం ఇవ్వటం లేదని అన్నారు. ఆస్ట్రేలియా,జర్మనీ యూరోపియన్ దేశాలలో సైతం ఇలాంటి పద్ధతి లేదని, భారత ప్రజా పంపిణీ వ్యవస్థను చూసి ఇతర దేశాలు ఆశ్చర్యపోతున్నాయని, ప్రపంచంలోనే భారత ఆహార భద్రత పథకం మోడల్ గా తీసుకురావడం జరిగిందని ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా వ్యాప్తంగా రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తున్నామని, ప్రస్తుతం 915 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం దేశంలో ఉందని, తెలంగాణతో కలిపి 2023- 24 సంవత్సరంలో 2.25 లక్షల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. ప్రతినెల తెలంగాణకు 1.11 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను కేటాయిస్తున్నామని, 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3370 మెట్రిక్ టన్నుల గోధుమలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆహార భద్రత వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు రేషన్ కార్డులన్నిటిని డిజిటలైట్ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు అదనపు రేక్ ల సౌకర్యాన్ని కల్పించాలని, దీనివల్ల రైసు మూమెంట్ కు సులభం అవుతుందని, 2025- 26 కు సంబంధించి ధాన్యం సేకరణ టార్గెట్ ను 80 లక్షల మెట్రిక్ టన్నుల నుండి పెంచాలని, ప్రస్తుత ఎఫ్సిఐ గోదాంలో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం వరకు పెంచాలని కోరారు. దేశంలో తెలంగాణ ఖరీఫ్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించిందని, 80 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తున్నదని, ఇదివరకే 29 వేల కోట్ల రూపాయలను ధాన్యం కొనుగోలుపై ఖర్చు చేయడం జరిగిందని ,రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు రాష్ట్రంలో 8800 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఆహార భద్రత కింద ప్రతి ఒక్కరికి 6 కిలోల నాణ్యమైన సన్నబియ్యాన్ని ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లా బత్తాయి పంటకు ప్రసిద్ధి చెందిందని, అందువల్ల జిల్లాలో 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన బత్తాయి కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని, ధాన్యానికి సంబంధించి ప్రైవేటు ప్రభుత్వ భాగస్వామ్యంలో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదామును మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు .నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, భారత ఆహార సంస్థ జిల్లా మేనేజర్ రాజు, ఎఫ్సిఐ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.

# ప్రభుత్వ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందాలి

**అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలి**

**మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్**






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(ములుగు) (నినాదం):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణతో పాటు లబ్ది దారులకు అందించాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అండ్ దిశా కమిటీ చైర్మన్ పోరిక బలరాం నాయక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా కమిటీ సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, దిశ కమిటి మెంబర్ పూర్ణచందర్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ)తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులు అంచనాలు తయారు చేసి సమర్పించిన పక్షంలో కేంద్రం నుండి నిధులు తేవడానికి సహకరిస్తానని, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజల ప్రయోజనార్థం అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో కోల్డ్ స్టోరేజ్, గోదాం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. చేప పిల్లల పెంపకం పై జిల్లాలోని 67 సంఘాలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో కావాల్సిన చెక్ డ్యాముల ప్రతిపాదనలు పంపించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే 163 జంగాలపల్లి నుండి పసర ఫోర్ లైన్ పనులు ప్రారంభించాలని, జలగలంచ, కృష్ణాపురం, టేకులగూడెం బ్రిడ్జిల నిర్మాణం ప్రపోజల్స్ సమర్పించాలన్నారు. ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల పరిశీలనలో రాష్ట్రంలో జిల్లాను 3 వ స్థానంలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి లో జిల్లాను నాల్గవ స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల కృషిని అభినందించారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారుల సాంకేతిక సమస్యలను అధిగమించి పనులను జాప్యం చేయకుండా పూర్తి చేయాలని అన్నారు. విద్యుత్ అధికారులు తమ సిబ్బంది ని ప్రతి గ్రామంలోని సమస్యపై ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఆర్.అండ్.బి కి సంబంధించి పనులను టెండర్ పూర్తి చేసి పనులు మొదలయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో తండాల కు అవసరమైన చోట ప్రజలకు ఇబ్బందులకు గురి కాకుండా చిన్న చిన్న రిపేర్లు ఉంటే అత్యవసర పనులకు వాటిని సరిచేసి పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, డి ఎస్ పి రవీందర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంవీఐ దాడులు సింగరేణి బస్సుల వరకేనా

**ప్రైవేట్, కాలేజ్ బస్సుల పై ఉండా**

**పరిమితికి మించి విద్యార్థులు తరలిస్తున్నారు**






**ఇల్లందు, నవంబర్ 20 (నినాదం ) :** మోటార్ వెహికల్ తనిఖీలు కేవలం సింగరేణి స్కూల్ బస్సులకే పరిమితం చేస్తారా ఇల్లందు నియోజకవర్గంలోని ఇతర ప్రైవేట్ పాఠ శాలలు కళాశాలలకు సంబంధించిన బస్సులను సైతం తనిఖీ చేస్తారా అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు అంటు న్నారు . విద్యాసంస్థలు పాఠశాల పున ప్రారంభానికి ముం దే విద్యార్థులను తరలించే బస్సులు వినియోగించే పాఠ శాలలు కళాశాలకు సంబంధించిన వాహనాలను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. తనిఖీ సమయంలో సదురు పాఠశాల కళాశాల యజమా నులు వారి వినియోగించే వాహనాలను ఆర్టీవో అధికారు లకు చిక్కకుండా తప్పించుకున్న సందర్భాలు ఉన్నాయి. జూన్ జూలై అనంతరం వాహనాలను రోడ్లపై తీసుకొచ్చి కళాశాల పాఠశాల సమయాల్లో తిప్పుతూ మిగిలిన సమయంలో కనిపించకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈ స్కూల్ బస్సుల్లో పరిమితికి మించిన సంఖ్యలో విద్యార్థులను గొర్లమందలను తరలించిన విధంగా తరలిస్తున్నరు. పూర్తిస్థాయి డ్రైవింగ్ నైపుణ్యం లేని డ్రైవర్లను తక్కువ వేతనాలకు నియమించుకొని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తనిఖీల సమయంలో సీనియర్ డ్రైవర్లకు సంబంధించిన లైసెన్సులను ఎంబీఐ అధికారులు తనిఖీ చేసే సమయంలో చూపించి వారి ఆమోదం పొందిన తర్వాత సదరు డ్రైవర్లను తొలగించి తక్కువ వేతనానికి పనిచేసే వారిని నియమిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. నియోజకవర్గ పరిధిలో దాదాపుగా పదికి పైగా పాఠశాల కళాశాల ప్రైవేటు బస్సులు సదరు నిర్వాహకులు కొనసాగిస్తున్నారు. వీటిని పూర్తిస్థాయి పర్మిట్ ఇన్సూరెన్స్ , లైసెన్స్ కలిగిన డ్రైవర్లు ఉన్నారా లేదా అనేది విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానం మొదలైంది. ఎన్ని సంస్థలు ఆంటీ పేరుపొందిన సంస్థలోనే ఇలాంటి దారుణమైన తప్పిదాలు జరుగుతున్న సందర్భంలో ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో కొనసాగి బస్సుల విషయంలో నియమ నిబంధనలు సక్రమంగా పాటిస్తున్నారో లేదో అని ఆందోళన వ్యక్తం అవుతుంది. వేలకొద్ది ఫీజులు చెల్లించడం తోపాటు పిల్లల ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్న నెల రోజులుగా పలు ప్రాంతాల్లో వివిధ రకాల ఘోర రోడ్డు ప్రమాదాలు చూస్తున్న క్రమంలో తమ పిల్లలు సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తారా లేదా అన్న ఆందోళన రోజు రోజుకి పెరిగిపోతుంది. దీని దృష్ట్యా ఆర్టీవో అధికారులు మరో దఫా ఇల్లందులోని అన్ని పాఠశా లలు కళాశాలలు వినియోగిస్తున్న బస్సులు ఇతర వాహనా ల ను తనిఖీ చేయాలని తల్లిదండ్రులు భావిస్తున్నారు. దీనికి తోడు ఆటోలు ఇతర వాహనాల్లో సైతం పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారని దీని సైతం దృష్టిలో పెట్టుకొని సదరు వాహనదారులకు హెచ్చరికలు జారీ చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

## NINADAM CINEMA

### నేడు థియేటర్లలోకి అల్లరి నరేశ్ 12ఎ రైల్వే కాలనీ




టాలీవుడ్ యాక్టర్ అల్లరి నరేశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న థ్రిల్లర్ ప్రాజెక్ట్ '12ఎ రైల్వే కాలనీ'. నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్గా నటిస్తుంది. ఈ చిత్రం 21న శు క్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అల్లరి నరేశ్ టీం ప్రమోషన్స్లో బిజీగా ఉంది.కాగా ఈ సస్పెన్స్ థ్రిల్లర్ ఇంకా థియేటర్లలోకి రాకముందే ఓటీటీ పార్ట్నర్ను ఫిక్స్ చేసుకుంది. ఈ మూవీ ఓటీటీ రైట్స్ను పాపులర్ ఓటీటీ ప్లాట్ఫాం అమెజాన్ ప్రైం వీడియో భారీ మొత్తానికి దక్కించు కున్నట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. థియాట్రికల్ రన్ తర్వాత మేకర్స్ ఓటీటీ రిలీజ్ డేట్పై క్లారిటీ ఇవ్వనున్నారు. 12ఎ రైల్వే కాలనీలో సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్న ఈ మూవీకి 'పొలిమేర', 'పొలిమేర 2' ఫేం డాక్టర్ అనిల్విశ్వనాథ్ కథ, స్క్రీన్ప్లే, సంభాషణలు సమకూరుస్తున్నారు. క్కువగా కామెడీ సినిమాలెందుకు చేయడం లేదని ప్రమోషన్స్లో అల్లరి నరేశ్ను ప్రశ్నించగా .. దీనికి అల్లరి నరేశ్ స్పందిస్తూ.. కామెడీ సినిమాలు తీయాలంటే ఇప్పుడు చాలా కష్టతరమైన పరిస్థితులు ఉన్నాయి. మేం ఒకవేళ ఇప్పుడు కితకితలు చేస్తే.. బాడీ షేమింగ్తో సినిమాను పక్కన పెట్టేస్తారు. ఇప్పుడు కొన్ని విషయాలు చాలా సున్నితంగా మారాయి. కొంతమంది మనోభావాలు దెబ్బతినే అవకాశముంది. ఈ రోజుల్లో మనం కలర్, బరువుతోపాటు ఇతర సున్నిత అంశాలపై మాట్లాడకూడదన్నాడు. ప్రేక్షకుల అభిరుచి ప్రతీ పది సంవత్సరాల కోసారి మారుతూ వస్తుంది.

# రజనీకి హెచ్టి అత్యున్నత గౌరవం

**50 ఏళ్ల సినీ ప్రస్థానంపై ఫ్రంట్ పేజీలో ఫోటో**



అగ్ర కథానాయకుడు రజనీకాంత్కు అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ ఫ్రంట్ పేజీలో ఆయన ఫొటోను ముద్రించారు. ఈ పత్రిక స్థాపించిన వందేళ్లలో ఇలా ఒక పేజీ మొత్తం హీరో ఫొటోను ముద్రించడం తొలిసారి కావడం విశేషం. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హిందుస్థాన్ టైమ్స్ తలైవాను ఇలా గౌరవించింది. సినీ ఇండస్ట్రీని ఎంతో ప్రభావితం చేసిన వ్యక్తికి ఇలాంటి గౌరవాన్ని కల్పించడం ఆనందంగా ఉందని పత్రిక పేర్కొంది. నవంబర్ 19న పేపర్లో రజనీ ఫొటో చూసి పాఠకులు ఆశ్చర్యపోయారు. ఇది ఆయనకు ఇచ్చిన గొప్ప గౌరవం అంటూ ఆనందం వ్యక్తంచేశారు. దీనిపై రజనీకాంత్ కూడా స్పందించారు. అద్భుతమైన సర్ప్రైజ్కు కృతజ్ఞతలు తెలిపారు. తన హృదయం ఆనందంతో నిండిపోయిందన్నారు. తనపై చూపుతోన్న ప్రేమాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 1975లో 'అపూర్వ రాగంగళ్'తో సినీ రంగప్రవేశం చేసిన రజనీకాంత్ ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తన స్టైల్తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఈ నెలలో గోవా వేదికగా జరగనున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి - 2025) ముగింపు వేడుకల్లో రజనీకాంత్ను సన్మానించనున్నారు.

## కళ్యాణి ప్రియదర్శి కొత్త చిత్రం ప్రారంభం



కళ్యాణీ ప్రియదర్శన్ ఇవాళ మలయాళ చిత్ర సీమలో స్టార్ హీరోయిన్. అగ్ర కథానాయకుల సినిమాలను మించి పోయి... ఆమె నటించిన 'లోకా' పార్ట్ వన్ మూడు వందల కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసింది. దీంతో ఒక్కసారిగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలకు క్రేజ్ పెరిగిపోయింది. ప్రస్తుతం కార్తీ సరసన 'మార్షల్' సినిమాలోనూ, 'జయం' రవి 'జీనీ'లోనూ ఆమె నటిస్తోంది. అలానే 'లోకా' మూవీ సక్సెస్ తర్వాత కళ్యాణీ ప్రియదర్శన్ తో సినిమా తీయడానికి చాలామంది మేకర్స్ తహతహలాడుతున్నారు. ఇదిలా ఉంటే... పొటెన్షియల్ స్టూడియోస్ సంస్థ తన ఏడో సినిమాను కళ్యాణ్ ప్రియదర్శన్ తో మొదలు పెట్టింది. గతంలో 'మాయ, మానగరం, మాన్ స్టర్, తానక్కరన్, ఇరుగపాత్రు, బ్లాక్' వంటి విజయవంతమైన సినిమాలను ఈ నిర్మాణ సంస్థ రూపొందించింది. ఈ సినిమాలో 'నాన్ మహానల్లా' ఫేమ్ దేవదర్శిని, వినోద్ కిషన్ కీలక పాత్రలు పోషించబోతున్నారు. ఈ మూవీతో ధీరవియం ఎస్.ఎన్. దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ప్రవీణ్ భాస్కర్, శ్రీకుమార్ దీనికి దర్శకుడితో కలిసి స్క్రీన్ ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తుండగా, గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు.ఎస్.ఆర్. ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు, పి. గోపీనాథ్, తంగప్రభహరన్ ఆర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చెన్నైలో పూజా కార్యక్రమాలతో బుధవారం ప్రారంభమైంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

# ఎఐ మార్ఫింగ్ ఫోటోలతో నష్టం

**ఆందోళన వ్యక్తం చేసిన నటి కీర్తి సురేష్**



తన పేరుతో ఆన్లైన్లో సర్కులేట్ అవుతున్న ఎఐ మార్ఫింగ్ చిత్రాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. డీప్ఫేక్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడిన ఈ నకిలీ ఫోటోలు తనను మానసికంగా బాధిస్తున్నాయని కీర్తి తెలిపింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. మార్ఫింగ్ చిత్రాలు నా మనసుకి చాలా బాధ కలిగించడమే కాకుండా.. చాలా విసుగు పుట్టిస్తున్నాయి. ఈ కృత్రిమ మేధస్సుతో క్రియేట్ నకిలీ చిత్రాలు ఎంత నమ్మేలా ఉన్నాయంటే వాటిని చూసినప్పుడు నిజంగానే నేను అలా ఫోజు ఇచ్చానా? అని తనకు తాను ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చిందని కీర్తి పేర్కొన్నారు. ఇది ఎఐ సాంకేతికత ఎంత ప్రమాదకరంగా మారిందో తెలియజేస్తుందని కీర్తి తెలిపారు. ఎఐ సాంకేతికత సామర్థ్యాలు నానాటికీ పెరుగుతున్నాయని వీటిని నియంత్రించడం కష్టంగా మారుతోందని కీర్తి సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా తమ ఇమేజ్లను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని. ఈ సమస్య కేవలం సినీ పరిశ్రమకు మాత్రమే పరిమితం కాలేదని సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్ఫామ్లలో ఉండే ఎవరికైనా ఇది ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని కీర్తి హెచ్చరించారు. ఇక కీర్తి సురేష్ ఆవేదనకు మద్దతుగా నటి ఆండ్రియా జెరెమియా కూడా ఎఐ వల్ల కలిగే నష్టాల గురించి మాట్లాడారు. నటులకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఎఐ సమస్యగా మారుతోంది. రష్మిక మందన్న, సమంత వంటి పలువురు నటీమణులు కూడా ఇలాంటి డీప్ఫేక్ లేదా మార్ఫింగ్ చిత్రాల బారిన పడ్డారు.

## చిరాకు పుట్టిస్తున్న ప్రీరిలీజ్ ఈవెంట్లు

**నటుడు, దర్శకుడు రవిబాబు**



తనకు సినిమాలు మార్కెటింగ్ చేసుకోవడం రాదని నటుడు, దర్శకుడు రవిబాబు తెలిపారు. ప్రీరిలీజ్ ఈవెంట్లు చిరాకు తెప్పిస్తాయన్నారు. అలాంటి ఈవెంట్లు పెట్టి నటీనటులను అవసరానికి మించి పొగుడుతూనే ఉంటారని అలా ఎందుకు చేస్తారో ఇప్పటికీ తనకు అర్థం కాదన్నారు. అందుకే తాను ఈవెంట్లకు రానని చెప్పారు.కొన్ని సినిమాల్లో నన్ను విలన్గా చూసినవారు ఇప్పటికీ నేను ఎదురుగా కనిపిస్తే భయంతో వెళ్లిపోతున్నారు. సినిమాలు ప్రేక్షకులపై అంతగా ప్రభావం చూపుతాయి. అందుకే సున్నితమైన అంశాలను తెరకెక్కించేటప్పుడు మరింత జాగ్రత్త వహించాలని రవిబాబు చెప్పారు. తనకు మార్కెటింగ్ చేసుకోవడం తెలియదని దర్శకుడు రవిబాబు అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. హాస్యం కూడా ప్రాంతాన్ని బట్టి మారుతుందన్నారు. అందుకే తాను ఎక్కువగా విజువల్స్కు ప్రాధాన్యం ఉండేలా చూస్తానన్నారు. 'అవును సినిమాలో ఆ హీరోయిన్ పెద్ద ఇబ్బందుల్లో పడుతుంది. దాన్ని విజువల్గా ఎలా చూపించాలి అని ఆలోచించి.. ఏనుగు పెద్ద జంతువు కాబట్టి ఏనుగంత ప్రాబ్లమ్లో హీరోయిన్ ఉంది అని చెప్పడం కోసం పోస్టర్ చేయించా. ఆ పోస్టర్ చూసి ఒక వ్యక్తి నాకు ఫోన్ చేసి తిట్టాడు. ఏనుగు ఉందని పిల్లల్ని తీసుకొని సినిమాకు వెళ్తే సినిమాలో ఏనుగు లేదన్నాడు. ఆయనకు సారీ చెప్పి పెట్టేశాను. ఈ సినిమా చూసి మరో మహిళ ఫోన్ చేశారు. శరీరం లేని వ్యక్తి, కళ్లకు కనిపించని వ్యక్తి హీరోయిన్ను ఎలా కలవాలని అనుకుంటాడు అని నాతో వాదించారు. ఆమెకు నేను ఆ సినిమా కథే అది అని వివరించలేకపోయాను'. 'ప్రేక్షకులు మనం తీసే సినిమాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787